

ఒంగోలు బాలసదన్‌లో ఓ చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకున్న కలెక్టర్ అన్సారియా

నాన్నకు ప్రేమతో

మరో కోణం

- బాధ్యతగా భవిష్యత్ చూపారు.. ఐఏఎస్ లక్ష్యం నిర్ణయించారు
- ఆపై అన్నీ తానై నడిపించారు
- అందిపుచ్చుకుని ముందుకు సాగా..
- మొదట ఇంజనీరింగ్.. అక్కడే ఉద్యోగం
- మళ్లీ సచివాలయంలో గ్రేడ్-3 పోస్టు
- తర్వాత సివిల్స్‌కు సిద్ధమై సాధించా
- ఐఏఎస్ కావడంతో ఆనందానికి అవధుల్లేవ్
- ప్రజలకు సేవచేయడం నాకు ఇష్టం
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

తండ్రి చూపించిన మార్గం ఆమె విజయానికి పూలబాట వేసింది. ఆయన ప్రోత్సాహం తమీమ్ అన్సారియాను కలెక్టర్‌ను చేసింది. పిల్లల లక్ష్యసాధన విషయంలో తండ్రి సరైన పాత్ర పోషిస్తే.. వారు అతని మాటకు, భావాలకు అనుగుణంగా ముందుకుసాగి ఘనమైన విజయంతో తమ జీవితాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటారనేందుకు తమీమ్ ఒక చక్కని ఉదాహరణ. ఆమెను వెన్నంటి ఉండి ముందుకు నడిపించిన తండ్రి అబ్దుల్లా అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తండ్రీ బిడ్డలు కలిసికట్టుగా అనుకుని ముందుకు సాగితే సాధించలేనిదేమీ లేదని నిరూపించారు. కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టి తనకంటూ ప్రత్యేక శైలితో ముందుకెళ్తున్న తమీమ్ అన్సారియా మరోకోణం..

3వ తరగతిలోనే ఐఏఎస్ కల

తమీమ్ అన్సారియాకు 3వతరగతి చదివే రోజుల్లోనే ఐఏఎస్ కావాలన్న బీజం పడింది. అప్పటికి ఆ చిన్నారికి ఐఏఎస్ అంటే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అని కూడా తెలియదు. కానీ చిల్డ్రన్స్‌డే సందర్భంగా మీరు పెద్దయితే ఏమవుతారో తెలుసుకుని రండి అని ముందుగానే స్కూల్ టీచర్ తెలిపారు. మరుసటి రోజు పాఠశాలకు బయల్దేరే సమయంలో అన్సారియా తన తండ్రిని డాడీ ఏం చెప్పాలని అడిగారు. ఆయన సమాధానం విని ఆమె ఎగురుకుంటూ స్కూల్‌కి వెళ్లి తాను ఐఏఎస్ అవుతానని చెప్పారు. ఆ తర్వాత తండ్రీకుమార్తెలకు ఆ హోదాపై మమకారం పెరిగింది. అన్సారియా ఇంజనీరింగ్ పూర్తిచేసే సమయానికి ఆమె తండ్రి ఐఏఎస్ అధికారుల పనితీరు, సమాజంలో ప్రజాసేవలో వారికుండే అవకాశాలు తెలిపి సివిల్స్ పట్ల ఆమెలో ఆసక్తిని పెంచారు. అందుకే 2010లో తాను ఇంజనీరింగ్ చదివిన అన్నా యూనివర్సిటీలో చేస్తున్న ఉద్యోగాన్ని, 2011లో తమిళనాడు సచివాలయంలో చేపట్టిన పోస్టును ఆమె వదిలేశారు. తండ్రి ఆశను నెరవేర్చాలనే ఏకైక లక్ష్యంతో 2013లో సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. 2015లో లక్ష్యాన్ని సాధించారు. దీంతో అబ్దుల్లా ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అన్సారియా తాను ఐఏఎస్ అధికారి అయ్యేందుకు తండ్రి ఇచ్చిన స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని మననం చేసుకున్నారు.

జీవిత భాగస్వామిని వారే ఎంపిక చేశారు

ఉన్నత విద్యాభ్యాసం చేసి ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్నా వ్యక్తిగత జీవిత విషయాల్లో కూడా పెద్దల మాటకే అన్సారియా ప్రాధాన్యం ఇచ్చారు. వివాహమనే కీలక నిర్ణయంలో కూడా తల్లిదండ్రుల ఆలోచనకు అనుగుణంగా నడిచారు. తండ్రి సూచించిన హర్యానాకు చెందిన ఐఏఎస్ అధికారి డాక్టర్ మంజిల్ జిలానీ సామన్‌ను వివాహం చేసుకున్నారు. వైద్య విద్య పూర్తిచేసిన ఆయన తర్వాత ఐఏఎస్ అధికారి అయ్యారు. సామన్ కుటుంబసభ్యులు తమిళనాడులోని వేలూరులో వైద్య వృత్తిలో ఉన్నారు. వారి ద్వారా సామన్‌తో వివాహాన్ని తండ్రి నిశ్చయం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కేడర్ అధికారులుగా ఉన్న ఇద్దరు 2020లో మన రాష్ట్రానికి బదిలీ అయ్యారు. ఆతర్వాత ఇక్కడే అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లాకు తమీమ్ కలెక్టర్‌గా వచ్చారు.

పుట్టింది.. పెరిగింది చెన్నైలోనే..

కలెక్టర్ తమీమ్ అన్సారియా పుట్టింది, పెరిగింది, విద్యాభ్యాసం చేసింది అంతా తమిళనాడు రాజధాని అయిన చెన్నైలోనే. ప్రఖ్యాతిగాంచిన అన్నామలై యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదవి అక్కడే ఉద్యోగం చేశారు. ఆతర్వాత మరింత జీతంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చినా వదులుకున్నారు. 2011లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాసి గ్రేడ్-3 ఉద్యోగం సాధించారు. తమిళనాడు సచివాలయంలో ఉద్యోగంలో చేరారు. సొంతూరులో మంచి ఉద్యోగం వచ్చినా తండ్రి చెప్పిన ఐఏఎస్ కాలేదన్న వెలితి ఆమెను వెంటాడింది. దీంతో 2013లో సివిల్స్ వైపు దృష్టి సారించారు. 2015లో ఐఏఎస్‌కు ఎంపికై ఉత్తరప్రదేశ్‌లో ఉద్యోగం పొందారు. ఆతర్వాత 2013 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సామన్‌తో వివాహమైంది. ఉత్తరప్రదేశ్‌లో పనిచేస్తున్న ఇద్దరూ 2020లో ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు బదిలీ అయ్యారు. విశాఖ అదనపు కమిషనర్‌గా, ఆతర్వాత శ్రీశైలం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన అన్సారియా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. అక్కడే ఆమె భర్త కలెక్టర్‌గా ఉన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్సారియాకు మన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వం ఆమె భర్తను మార్క్‌ఫెడ్ ఎండీ, శాప్ సీఈవోగా నియమించింది.



తండ్రి అబ్దుల్లాతో అన్సారియా



చివరి వరకు ఇలాగే ఉంటా..

నా తండ్రి చిరు వ్యాపారి. కష్టపడి మమ్మల్ని చదివించి ఉన్నంతలో ఎలా సంతృప్తిగా జీవించాలో నేర్పించారు. ఇప్పుడు నేను, నా భర్త కూడా ప్రభుత్వ ఉద్యోగులమే. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉంటే మరింత జీతం రావచ్చు. కానీ ఆనందం ఉండదు. ఐఏఎస్ అధికారిగా సమాజానికి సేవచేస్తూ ఆదాయం కన్నా అధికమైన ఆత్మసంతృప్తి పొందగలుగుతున్నా. నాకు, నా భర్తకు వచ్చే జీతం మాకు సరిపోతుంది. సమాజానికి సేవచేయడం ద్వారా మరింత సంతృప్తి చెందడమే మా లక్ష్యం. అందుకే చివరి వరకూ ఇలాగే కొనసాగుతా.. అంటూ కలెక్టర్ అన్సారియా ఆంధ్రజ్యోతి ప్రతినిధితో తన భావాన్ని వ్యక్తం చేశారు.

పట్టుదలతో తెలుగు భాష నేర్చుకున్నారు

ఏరాష్ట్రంలో పనిచేస్తుంటే అక్కడి ప్రజలు మాట్లాడే భాషను నేర్చుకోవడం అనేది విధివిధానాల్లో ఒక భాగం. దానిని చక్కగా అనుసరించి అనర్గళంగా తెలుగు మాట్లాడటం, చదవడం అన్సారియా వంటబట్టించుకున్నారు. ప్రస్తుతం ఆమె తెలుగు సులువుగా చదవగలుగుతున్నారు. అంతకన్నా సులువుగా మాటను అర్థం చేసుకోవడమే కాక మాట్లాడుతున్నారు. తెలుగును అంత సులువుగా నేర్చుకునేందుకు అన్సారియా పెద్ద ప్రయత్నమే చేశారు. తెలుగు సినిమాలు చూడటం, సంగీతాన్ని వినడం ద్వారా ఆమె భాష విషయంలో విజయం సాధించారు.

నిర్దిష్ట లక్ష్యంతో ముందడుగు

తండ్రి చెప్పినట్లు ఐఏఎస్ సాధించడమే కాక ఒక అధికారిగా ప్రజలకు ఎలాంటి సేవ చేయాలనే విషయంలో నిర్దిష్టమైన విధానాన్ని తమీమ్ అన్సారియా ఎంచుకున్నారు. పదిమందికి సేవ చేసి సంతృప్తి చెందాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన కొద్దిరోజుల్లోనే అనేక విషయాల్లో సంతృప్తికరమైన నిర్ణయాలు తీసుకోగలిగానని ఆనందంగా తెలిపారు. ఒక మహిళ ఇటీవల కలెక్టర్‌ను కలిశారు. భర్త చనిపోయి ప్రభుత్వపరంగా అందాల్సిన సహకారం అందక ఏళ్లతరబడి ఇబ్బందుల్లో ఉన్నట్లు ఆమె చెప్పారు. దీనిపై వెంటనే కలెక్టర్ స్పందించారు. సంబంధిత అధికారులందరినీ అప్రమత్తం చేసి ఆమె సమస్యకు వారంరోజుల్లోనే పరిష్కారం చూపారు. ఒక విద్యా సంస్థ నుంచి మరోచోటకు మారి తన సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బందిపడుతున్న ఒక విద్యార్థి కూడా అన్సారియాను కలిశాడు. అప్పటికప్పుడు ఆ విద్యాసంస్థ యాజమాన్యంతో మాట్లాడి సదరు విద్యార్థి సమస్యను ఆమె పరిష్కరించారు. అందుకే కాబోలు తన వద్దకు వచ్చిన ప్రతి మనిషి సమస్య ప్రభుత్వ పరిధిలో ఉంటే రోజుల్లోనే పరిష్కరించాలని ఆమె నిర్ణయించుకున్నారు.

అక్రమ కట్టడం కూల్చివేత

- వైసీపీ హయాంలో కాంప్లెక్స్ నిర్మించిన ఆ పార్టీ నేత
- నోటీసుకు స్పందించకపోవడంతో రంగంలోకి అధికారులు

మార్కాపురం వన్‌టౌన్, జూలై 27: వైసీపీ హయాంలో ఆపార్టీ నేత అధికారాన్ని అడ్డుపెట్టుకొని నిర్మించిన ఓ అక్రమ కట్టడంపై అధికారులు కొరడా ఝులిపించారు. అతను మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురు అన్నక్యాంటీన్ పక్కన అక్రమంగా నిర్మించిన దుకాణ సముదాయాన్ని శనివారం కూల్చివేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గ వైసీపీ ముఖ్యనేత అనుచరుడైన దేవెళ్ల సుబ్బారావు అనే వ్యక్తి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అన్న క్యాంటీన్ ఎదురు ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టాడు. సర్వే నెంబర్ 494-బీ4లోని ఆ స్థలంలో క్రిస్టియన్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంగ్లేయుల కాలం నుంచి ఒక బావి ఉండేది. అప్పట్లో ఈ బావి ద్వారా నీటిని తోడి ఎదురుగా ఉన్న ఏబీఎం కాంపౌండ్‌లోని దొర నివాసం వెనుక పొలాలకు నీరు పెట్టి పంటలు పండించేవారు. ఆంగ్లేయులు దేశం విడిచి వెళ్లిపోయిన తర్వాత ఈ అతిపెద్ద బావి కాలక్రమేనా వినియోగంలో లేకుండా పోయింది. ఆతర్వాత ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారు. దీంతో ఈవైపు ఉన్న స్థలాలకు విపరీతమైన డిమాండ్ వచ్చింది. ఈ బావిపై కన్నేసిన వైసీపీ ముఖ్యనాయకుడి అనుచరుడు దాన్ని పూడ్చివేశాడు. మున్సిపల్ ఆధీనంలో ఉన్న ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నాడు. తప్పుడు పత్రాలు సృష్టించి నిర్మాణం చేపడుతుండగా అప్పట్లో సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు అడ్డుపడ్డారు. ధర్నాలు చేసి ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు చేసినా అధికారాన్ని అడ్డుపెట్టుకొని యథేచ్ఛగా అక్రమ నిర్మాణాన్ని కొనసాగించాడు. విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన వాణిజ్య సముదాయానికి విద్యుత్ మీటర్లు అమర్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టణంలోని ఆక్రమణలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఆక్రమణదారుడైన వైసీపీ నేతకు మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందించ లేదు. దీంతో అధికారులు కట్టడాలను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ షేక్ సుభాని, ఏఈ ఆదినారాయణ, పట్టణ ప్రణాళిక అధికారి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో అనుమతులు లేని భవనాలను తొలగిస్తామని ఈ సందర్భంగా కమిషనర్ కిరణ్ స్పష్టం చేశారు.



అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తున్న ఎక్స్‌కవేటర్

తక్షణమే బిల్లులు చెల్లించాలి

- గృహనిర్మాణ లబ్ధిదారులకు సిమెంటునూ సరఫరా చేయాలి
- అధికారులకు మంత్రి స్వామి ఆదేశం
- సచివాలయ వ్యవస్థపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి



గృహనిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

తూర్పునాయుడుపాలెం (టంగుటూరు) జూలై 27 : గృహ నిర్మాణాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆశాఖ అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సిమెంటును కూడా తక్షణమే సరఫరా చేయాలన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెంలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో శనివారం గృహనిర్మాణ శాఖ, గ్రామ సచివాలయాల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రూ.50 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని గృహనిర్మాణ శాఖ అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి 2014-2019 కాలంలో నిర్మించుకున్న ఇళ్లకు కూడా వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా నిలిపివేసిందన్నారు. వాటిని త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.

ఒకటో తేదీ ఉదయం 10 గంటలకు పింఛన్‌ల పంపిణీ పూర్తి చేయాలి

గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష సందర్భంగా మంత్రి స్వామి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ.. తమపై అజమాయిషీ చేసేది మాతృశాఖలు కాగా, జీతాలు ఇచ్చేది పంచాయతీ కార్యదర్శులని వివరించారు. తమను పూర్తిస్థాయిలో మాతృశాఖలకు అనుసంధానం చేసి జూనియర్ అసిస్టెంట్ పేస్కేలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్ల వ్యవస్థపై త్వరలో కమిటీ వేసి అధ్యయనం చేస్తామన్నారు. ఆ కమిటీ నివేదిక అనంతరం విధివిధానాలు రూపొందిస్తామన్నారు. వచ్చే నెల పింఛన్ల పంపిణీ ఒకటో తేదీ ఉదయం 6గంటలకే ప్రారంభించి 10గంటలలోపు పూర్తి చేయాలని మంత్రి గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు.

వైసీపీ నేతల మాయ

- రోడ్లు వేయకుండానే నిధులు స్వాహా
- అధికారం మారడంతో ఆగమేఘాలపై నిర్మాణానికి యత్నం

కనిగిరి, జూలై 27: గత ప్రభుత్వంలో వైసీపీ నేతల అక్రమాల పరంపరకు అంతేలేకుండా పోయింది. హనుమంతునిపాడు మండలంలోని వీరరామాపురం, దాసరిపల్లి, హెచ్‌ఎంపాడు, వేములపాడు, లింగంగుంట్ల, వాలిచర్ల, హనుమంతాపురం, గాయంవారిపల్లి, తాటిచెట్లపల్లి గ్రామాల్లో మెటల్, సీసీ రోడ్ల నిర్మాణాల పేరుతో నరేగా, గడపగడపకు, ఎంపీ గ్రాంట్ల కింద మంజూరైన పనులకు సంబంధించిన నిధులను పనులు చేయకుండానే వైసీపీ నేతలు మింగేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గాయంవారిపల్లిలో రెండేళ్ల క్రితం గ్రామ ఆర్బీకే దగ్గర నుంచి పోలేరమ్మ గుడి వద్దకు నరేగా కింద రూ.5 లక్షల గ్రాంటుతో సీసీ రోడ్డు వేసేందుకు నిధులు మంజూరయ్యాయి. వాటిని సర్పంచ్ స్వాహా చేసి రోడ్డు వేయకుండా వదిలేసినట్లు తెలుస్తోంది. పనులు సక్రమంగా జరిగాయా? లేదా? అని చూడాల్సిన పంచాయతీరాజ్, ఉపాధి హామీ అధికారులు కాగితాల్లో చేసినట్లు చూపించి నిధులు ఇచ్చేశారు. అయితే, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అధికారులతో సమీక్ష సందర్భంగా నిధుల వినియోగం, పనుల వివరాలు బయటికి వచ్చాయి. ఈక్రమంలో గాయంవారిపల్లిలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం విషయం వెలుగుచూసింది. రోడ్డే వేయని విషయం తెలుసుకున్న సదరు గ్రామస్థులతోపాటు టీడీపీ నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలు గాయంవారిపల్లిలో సీసీ రోడ్డును ఆగమేఘాలపై నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

గాయంవారిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణం విషయమై పంచాయతీరాజ్ డీఈ ఆదిశేషును వివరణ కోరగా, వేయలేదన్న విషయాన్ని ఒప్పుకున్నారు. సంబంధిత ఏఈ నిర్లక్ష్య వైఖరితో నిధులు డ్రా చేయడం జరిగిందని, కాంట్రాక్టర్ చేత రోడ్డు వేయిస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణం కోసం తోలిన కంకరను గ్రామస్థులు ఎత్తుకెళ్లారని చెప్పారు. పనులు చేసిన విషయాన్ని పరిశీలించకుండానే బిల్లులు మంజూరు చేశారా? అని అడగ్గా.. ఆయన సమాధానాన్ని దాటవేశారు.



సీసీ రోడ్డు లేని గాయంవారిపల్లిలోని పోలేరమ్మ వీధి



ఇప్పుడు రోడ్డు వేసేందుకు సిద్ధం చేసిన ప్రాంతం


పోలీసుల అదుపులో ప్రతాప్‌రెడ్డి..!

ఒంగోలు (క్రైం), జూలై 27: ఒంగోలుకు చెందిన వైసీపీ యువనేత అనుచరుడు ఎట్టకేలకు పోలీసులకు దొరికాడు. ఇటీవల నగరంలోని స్పా సెంటర్లపై పోలీసులు చేసిన దాడిలో మహిళతో మసాజ్ చేయించుకుంటూ వైసీపీ నాయకుడు ఎం.ప్రతాప్‌రెడ్డి పట్టుబడ్డాడు. పోలీసు స్టేషన్‌కు తరలించేలోపే ఓ హెడ్ కానిస్టేబుల్‌పై దౌర్జన్యం చేసి పరారయ్యాడు. అప్పటి నుంచి ప్రత్యేక బృందం ప్రతాప్‌రెడ్డి కోసం గాలిస్తోంది. శనివారం తాలూకా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా ఓ పోలీసు అధికారే అతనిని రైడింగ్ సమయంలో తప్పించినట్లు ప్రచారం నడుస్తోంది.

బాలినేనిని కోర్టుకెక్కిస్తా!

- అతని అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు
- టీడీపీ నేత పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి హెచ్చరిక

ఒంగోలు (కార్పొరేషన్), జూలై 27: వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అవినీతికి పాల్పడటంతోపాటు అక్రమాలు చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై సీబీఐకి ఫిర్యాదు చేయడంతోపాటు, ఆయన్ను కోర్టుకెక్కిస్తానని తెలుగుదేశం పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. జగన్ అరాచక పాలనలో తామేమీ తక్కువ కాదంటూ బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి, ఆయన వియ్యంకుడు కుండా భాస్కర్‌రెడ్డి చేసిన అరాచకాలపై తాను న్యాయపోరాటం చేస్తానన్నారు. వారిని కోర్టు మెట్లు ఎక్కేలా చేస్తానని పేర్కొన్నారు. దీనిపై తాను స్వయంగా సీబీఐకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల ఒంగోలు వచ్చిన మంత్రి బాలినేని.. కనీసం వైసీపీ కార్యకర్తలను కూడా కలవకుండా హడావుడిగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి నోటికొచ్చినట్లు టీడీపీ నేతలపై విమర్శలు చేసి వెళ్లిపోయాడన్నారు. బాలినేని అవినీతికి పాల్పడకపోతే తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. చీమకుర్తి ప్రాంతంలో సర్వే నెం 55/3లో గ్రానైట్ వ్యాపారి శిద్దా హనుమంతరావు నుంచి 12 ఎకరాలు బలవంతంగా లీజుకు రాయించుకుని అక్రమాలకు పాల్పడలేదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా సర్వే నెం. 55/3లో 39 ఎకరాల స్థలాన్ని బాలినేని బినామీలకే ఇప్పించి గత ఐదు సంవత్సరాలలో రూ.15 కోట్లు మింగేశాడని ఆరోపించారు. గ్రానైట్ క్వారీలలో అక్రమంగా మైనింగ్ చేయించి ఈసీ, ఎన్‌వోసీలు కూడా లేకుండా, కనీసం మైనింగ్ పర్మిట్లు కూడా లేకుండా అక్రమంగా రాళ్లను పోర్టుకు చేర్చిన ఘనుడు బాలినేని అని ధ్వజమెత్తారు. ఎంతో సౌమ్యులైన ఆర్యవైశ్యులపై బాలినేని అనుచిత వ్యాఖ్యలు చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బాలినేని దర్జాగా తిరిగే టయోటా వెల్‌ఫేర్ కారు కమలాపురం రఘురెడ్డి ద్వారా ఆంజనేయులు అనే ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ దగ్గర కప్పంగా స్వీకరించలేదా? అంటూ నిలదీశారు. తాను తీసుకోబోయే చట్టపరమైన చర్యలకు బాలినేని సిద్ధంగా ఉండాలని పెద్దిరెడ్డి హెచ్చరించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సూర్యప్రకాష్‌రెడ్డి

తాగునీటి పరీక్షలు నిల్..!

- కుళాయిల్లో కలుషిత నీటి సరఫరా
- ప్రజారోగ్యం పట్ల పురపాలికల నిర్లక్ష్యం
- వ్యాధుల భయం గుప్పిట్లో ప్రజలు

ఒంగోలు(కార్పొరేషన్), జూలై 27: ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం అనేక విధాల చర్యలు తీసుకుంటుంది. సురక్షితమైన నీరు అందించేందుకు అవసరమైన కిట్‌లను అందించి, ఎప్పటికప్పుడు తాగునీటి సరఫరా విధానాన్ని పరీక్షించి, ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని ఆదేశిస్తుంది. అధికారుల వైఫల్యమో, క్షేత్రస్థాయి సిబ్బంది అలసత్వమో కారణం ఏదైనా కోట్లాది రూపాలయ వెచ్చిస్తున్నా కనీసం శుద్ధి చేసిన నీరు సరఫరా పట్టణ ప్రాంతాల్లో సాధ్యపడటం లేదు. ప్రధానంగా ఒంగోలు నగరంతోపాటు జిల్లాలోని ఇతర మునిసిపాలిటీలలో రోజువారీ తాగునీటి పరీక్షలు కనిపించడం లేదు. ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి, అందించిన తాగునీటి పరీక్షా పరికరాలు నిరుపయోగంగా మారగా, ప్రజలు పలు రోగాల పడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.

ఎక్కడిక్కడ లీకేజీలు...

ప్రధాన మంచినీటి ట్యాంకుల నుంచి పైపులైను ద్వారా కుళాయిల్లోకి నీరు సరఫరా చేస్తున్న అధికారులు వేళకు నీరు అందించామా, నిలిపివేశామా..అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కానీ ఎక్కడిక్కడ లీకులు ఏర్పడిన పైపులైను మరమ్మతులు మరిచిపోతున్నారు. పేరుకు లీకుల రిపేరుతో రికార్డుల్లో సంఖ్య నమోదు చేస్తున్న యంత్రాంగం వాస్తవ పరిస్థితిలో అది సాధ్యపడటం లేదు. దీని కారణంగా లీకులను అదుపు చేయకపోవడంతో అసలే అధ్వానంగా ఉన్న డ్రైనేజీ, ఆపై పైపులైనులు లీకులతో తాగునీరు కలుషితమైపోతుంది. దాని నివారణకు ఫిట్టర్లు ప్రతిరోజు నీటి సరఫరా చేసేటపుడు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉండగా పలు డివిజన్‌లలో ఆలాంటివేమీ కనిపించడం లేదు. దీంతో మంచినీటి కొళాయిల్లో మురుగునీరు సరఫరా అవుతుంది.

రోగాల బారిన పడితేనే...

తాగునీటి సరఫరా చేసే ప్రతి సారి నీటి సరఫరా మొదలయ్యే ప్రాంతం నుంచి చివరి వరకు నీటి శాంపిల్స్ సేకరించాలి. క్లోరినేషన్ ఎంత శాతం ఉంది పరిశీలించాలి. దాంతోపాటుగా ప్రతి పదిహేను రోజుల కొకసారి మంచి నీటి ట్యాంకులను శుభ్రపరిచి, తేదీలను బోర్డుపై రాయాలి. అంతేగాకుండా వారానికో, పదిహేనురోజులకొకసారి భూగర్భ జల అధికారులు పరీక్షలు చేయాలి. నీటి రంగు, పీహెచ్ విలువ, ఫ్లోరైడ్, ఆల్కహాలు శాతం పరీక్షించి, నీటి శుద్ధిపై నివేదిక ఇవ్వాలి. కానీ ఆ దిశగా చర్యలు చేపడుతున్న మునిసిపాలిటీలు ఒక్కటీ లేవనే చెప్పాలి. ఎప్పుడైనా ఏదో ఒక ప్రాంతంలోని ప్రజలు రోగాల బారిన పడినపుడు మాత్రమే ఆగమేఘాలపై స్పందిస్తారు. కానీ విడిరోజుల్లో తాగునీటి పరీక్షలపై దృష్టి సారించడం లేదు. పైపులైను లీకులు తరచూ తలెత్తడంతో తద్వారా వచ్చే నీరు కలుషితమైపోతుంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన ఇంజనీర్లు ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరించడం ప్రజలకు శాపంగా మారింది.

వ్యాధుల భయంతో ప్రజల ఆందోళన

తాగునీటి సరఫరాపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా విధానం మెరుగ్గా ఉండాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా గ్రామీణ నీటి సరఫరా విధానం కంటే అధ్వానంగా ఉంది. నీరును కనీస క్లోరినేషన్ చేయకపోవడం, మార్గ మధ్యంలో లీకులు కారణంగా మురుగునీరు చేరడంతో కొళాయిలకు చేరే సరికి దుర్వాసనతో కూడిన, మురుగునీరు విడుదలవుతుంది. దీంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఆరు నెలల కొకసారి ముక్కుపిండీ మరీ పన్ను వసూలు చేస్తున్న అధికారులు మురుగునీటికి పన్నులు వసూలు చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు.

క్లోరినేషన్ చేయాల్సిందే...

ప్రజలకు తాగునీరు సరఫరా చేసే ప్రతి సమయంలో క్లోరినేషన్ చేయాలని ఫిల్టర్ బెడ్ నుంచి వచ్చే నీరు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి వచ్చే నీరు వదిలే ప్రారంభంలో క్లోరినేషన్ 3 పిపిఎం (పార్ట్ ఫర్ మినిట్) ఉండాలి. ఆ లైను ద్వారా చివరి ప్రదేశానికి వచ్చే సరికి 0.5 క్లోరినేషన్ ఉండాలి. నీటి పరిక్షల నిమిత్తం రూ.500 విలువ చేసే కిట్‌లు ఏఈ, ట్యాప్ ఇన్‌స్పెక్టర్, ఫిట్టర్, టర్నకాక్ వద్ద ఒకొక్కటి చొప్పున నిబంధనల ప్రకారం ఉండాలి. వారు నీరు సరఫరా అయ్యే సమయంలో శాంపిల్ నీటిని పరీక్షలు చేసినట్లు ఆయా ప్రాంత ప్రజల వద్ద చూపి సంతకాలు తీసుకుని కార్యాలయంలో పొందుపరచాలి. అయితే ఇలాంటి పరిస్థితులు ఎక్కడా కనిపించవు. అంతే కాదు.. కనీసం వారి వెంట కిట్‌లు కూడా ఉండవు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి పరీక్షలపై దృష్టి సారించి, ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాల్సిన ఆవశక్యత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


ఒంగోలులోని ఫిల్టర్‌బెడ్‌లు

కార్గిల్ యుద్ధవీరులకు కలెక్టర్ సన్మానం


మాజీ సైనికులను సత్కరిస్తున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు(కార్పొరేషన్), జూలై 27: కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న పలువురు వీరులను కలెక్టర్ తమీమ్ అన్సారియా శనివారం సన్మానించారు. 25వ కార్గిల్ వార్షికోత్సవం పురస్కరించుకుని ఒంగోలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యుద్ధంలో మరణించిన అమరజవానులకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే యుద్ధంలో పాల్గొన్న పీహెచ్.కృపావతి, ఎం.జాన్సన్, డీవీ.రామయ్యలను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన మాజీ సైనికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎం.రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి స్వామిని కలిసిన ఎస్పీ

ఒంగోలు(క్రైం), జూలై27: రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని ఎస్పీ దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో గల మంత్రి నివాసంలో ఆయనను కలిసిన ఎస్పీ పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతిభద్రతల సమస్యలను చర్చించారు.

జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జిని కలిసిన కలెక్టర్


జడ్జి శ్రీనివాసరెడ్డికి మొక్కలను అందజేస్తున్న కలెక్టర్ అన్సారియా, జిల్లా జడ్జి భారతి

ఒంగోలు(క్రైం), జూలై27: జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి శ్రీనివాసరెడ్డికి పలువురు అధికారులు శనివారం సాదర స్వాగతం పలికారు. స్థానిక ఎన్ఎస్పీ అతిథిగృహంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా జడ్జి ఎ.భారతి, ఎస్పీ దామోదర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేశారు. అనంతర పలు అంశాలపై వారు చర్చించారు.

మంత్రి మనోహర్‌ను కలిసిన నాయకులు


మంత్రిని సత్కరిస్తున్న నాగేంద్రయాదవ్

ఒంగోలు కలెక్టరేట్, జూలై 27: అన్నపూర్ణగా పిలుచుకునే డొక్కా సీతమ్మ ను ఆదర్శంగా తీసుకుని ఒంగోలులో గత కొంతకాలంగా నిర్వహిస్తున్న అన్నదానం గురించి ఒంగోలుకు చెందిన జనసేన పార్టీ నాయకులు జడా నాగేంద్ర యాదవ్, టీడీపీ నాయకుడు కోలాప్రభాకర్‌లు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వివరించారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ గతంలో ఎన్నో వేదికలపై డొక్కాసీతమ్మ చేసిన అన్నదానం గురించి వివరించారన్నారు. ఒంగోలు పర్యటకు వచ్చినపుడు అన్నదానం కార్యక్రమంలో పాల్గొనాలని వారు ఆహ్వానించారు.

పొదుపు నిధుల స్వాహాపై నిజాలు నిగ్గు తేలుస్తాం : ఏపీఎం


మాట్లాడుతున్న ఏపీఎం హనుమంతరావు

నాగులుప్పలపాడు జూలై 27 : ఒమ్మెవరం గ్రామంలో పొదుపు గ్రూపు మహిళల సొమ్ము స్వాహాపై త్వరలోనే నిజాలు నిగ్గు తేలుస్తామని డీఆర్‌డీఏ ఏపీఎం హనుమంతరావు హామీ ఇచ్చారు. శనివారం ఆయన గ్రామంలోని పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గత వీవోఏ కోట అనిత, ఆమె కుమారులు వంశీకృష్ణ, నితిన్‌ల ఆధ్వర్యంలో రూ.30 లక్షలపైన అవినీతి జరిగిందన్నారు. దీనిపై మరో వారం ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేయించి నిగ్గు తేలుస్తామన్నారు. దీనిపై ఇప్పటికే కేసు నమోదై ఉందని పోలీసుశాఖ సహకారం కూడా తీసుకుంటామని చెప్పారు. అదే విధంగా గ్రామంలోని పొదుపు మహిళలందరూ లోకస్ యాప్‌లో వారి పొదుపు గ్రూపును రిజిస్టర్‌చేసుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన ప్రోత్సాహకాలు అందుతాయని పేర్కొన్నారు. దీనిపై ఎలాంటి అపోహలు వద్దన్నారు. కార్యక్రమంలో సీసీ కవిత, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

31న మహిళా పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

ఈతముక్కల(ఒంగోలునగరం) జూలై 27: మండలంలోని ఈతముక్కల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శనివారం తెలిపారు. కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్(డీసీసీపీ) కోర్సులో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టెన్త్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు 31వ తేదీ ఉదయం 10గంటలకు కళాశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్లను హాజరుకావాలని కోరారు. టెన్తమార్కుల జాబితా, టీసీ, కుల ధృవీకరణ సర్టిఫికెట్, 4 నుంచి 10 తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డుతో స్పాట్ అడ్మిషన్ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ప్రవేశం పొందిన వారు అడ్మిషన్ ఫీజు రూ.4,700, ప్రాసెసింగ్ ఫీజు 1100, హాస్టల్‌లో చేరదలిచిన వారు అదనం ఫీజు చెల్లించాలి. స్పాట్ అడ్మిషన్లలో చేరిన వారికి ఎలాంటి ఉపకార వేతనాలు, ఫీజు రాయితీలు ఉండవు. వివరాలకు సెల్‌నంబర్ 9441885492ను సంప్రదించాలని కోరారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

- ఉద్యోగులకు మంత్రి స్వామి సూచన
- వల్లూరు సచివాలయం ఆకస్మిక తనిఖీ


ఉద్యోగినితో మాట్లాడుతున్న మంత్రి స్వామి

టంగుటూరు, జూలై 27 : రికార్డులను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సచివాలయ ఉద్యోగులకు సూచించారు. మండలంలోని వల్లూరు గ్రామ సచివాలయాన్ని ఆయన శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరుతోపాటు పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయానికి రోజూ వచ్చే ప్రజల సంఖ్య వారికి అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. రికార్డులు, క్యాష్‌బుక్‌లు మండలస్థాయి అధికారులెవ్వరూ తనిఖీ చేయడం లేదని ఆయన గుర్తించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. తాత్కాలిక సదరం సర్టిఫికెట్లతో పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు కాలపరిమితి ముగియగానే పర్మినెంట్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. పర్మినెంట్ సర్టిఫికెట్ సమర్పించని వారికి పింఛన్‌లు నిలిపివేయాలని మంత్రి ఆదేశించారు. నూతనంగా పింఛన్‌లు, ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరించాలని ఉద్యోగులకు సూచించారు.

దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి

- కలెక్టర్ అన్సారియా


చిన్నారిని ఆడిస్తున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు నగరం, జూలై 27: జిల్లాలో దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శనివారం ఆమె ఒంగోలు నగరం రామ్‌నగర్‌లోని శిశుగృహ, బాలసదన్‌ను సందర్శించారు. శిశుగృహంలోని శిశువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరిలో దత్తత ఇచ్చేందుకు అర్హత ఉన్న వారు ఎంత మంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య వివరాలు, వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అర్హత కలిగిన పిల్లలను దత్తత ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె బాలసదన్‌లో సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థినులతో మాట్లాడారు. బాలసదన్‌లో ఉన్న విద్యార్థులు అందరూ తప్పని సరిగా పాఠశాలలకు వెళ్లే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. కాగా బాలసదన్‌లో ఉంటున్న ఒక బాలిక బాగా చదువుకునేందుకు ఆసక్తి చూపగా ఆ బాలికను జరుగుమల్లిలోని కేజీబీవీలో సీటు ఇప్పించారు. బాలసదన్‌లో ఉన్న వారు ఆసక్తి చూపితే రూడ్‌సెట్ వారు ఇచ్చే స్కిల్‌డెవలప్‌మెంటు కార్యక్రమానికి పంపించాలని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ మాధురి, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి దినేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పంటలు ఎండిపోతున్నాయి.. కరెంటు సక్రమంగా ఇవ్వండి !

- విద్యుత్‌శాఖ ఎస్ఈని కోరిన రైతులు


ఎస్ఈ సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న కొత్తపట్నం మండల రైతులు

కొత్తపట్నం(ఒంగోలునగరం) జూలై 27: "పంటలు ఎండి పోతున్నాయి. పైర్లకు నీరు పెట్టాలంటే విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండటం లేదు. వైర్లు తెగిపడుతున్నాయి. ప్రస్తుతం బలంగా వీస్తున్న గాలులకు వైర్లు తెగి పడుతూ ప్రమాదకరంగా మారాయి. తరచూ విద్యుత్ సరఫరాలో ఆటకం కలుగుతోంది. దీంతో వేసిన వేరుశనగ తదితరల పైర్లన్నీ ఎండి పోతున్నాయి, విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టండి." అంటూ కొత్తపట్నం మండల రైతులు కోరారు. శనివారం ఒంగోలులో విద్యుత్‌శాఖ ఎస్ఈ సత్యనారాయణను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ద్వారగాపులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఎస్ఈని కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. మండలంలో ప్రస్తుతం వేలాది ఎకరాల్లో వేరుశనగతో పాటు పలు రకాల పంటలను సాగు చేశామని తెలిపారు. ఇసుక నేలల్లో పంటలకు ఒక్క రోజు నీరు అందించకపోయినా నిలువునా ఎండి పోతున్నాయని చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇస్తున్నారని తెలిపారు. దీని వల్ల రైతులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. మధ్యలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినా ఈ సమయాన్ని పొడిగించకుండా తక్కువ సమయమే సరఫరా చేస్తున్నారని వాపోయారు. వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాల్సి ఉండగా మండలంలో అది అమలు కావటం లేదని తెలిపారు. పగటి సమయంలోనే గాలులు బలంగా వీస్తుండటం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయానికి కారణమవుతోందని తెలిపారు. గతంలో వేకువజామున 4 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఇచ్చే వారని, పాత పద్ధతి ప్రకారమే సరఫరాను ఇవ్వాలని వారు కోరారు. సముద్రపు ఉప్పు గాలులకు తుప్పు పట్టిన పాత వైర్లను మార్చి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతులు మూగ శ్రీనివాసులు, శింగిరి శ్రీనివాసులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సమస్యలను పరిష్కరించాలి

- ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరెడ్డి

మద్దిపూడి, జూలై 27: ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు అందరూ ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీలకతీతంగా పనిచేయాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సూచించారు. శనివారం మద్దిపూడి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడారు. కూచిపూడి పాఠశాల వెనుక ఉన్న పాడుబడిన బావి విద్యార్థులకు ప్రమాదకరంగా మారినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో బావి పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీవో రాంబాబుకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపై అధికారులు శ్రద్ధ వహించాలని చెప్పారు. కలుషిత తాగునీటి సరఫరా అవుతున్నదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన వెంకటరెడ్డి.. రక్షిత నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జయపాల్‌ను ఆదేశించారు. గార్లపేట, వేమవరం గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉన్నదని.. మద్దిపూడి, వేమవరం, జగ్గరాజుపాలెం, నరసరాజుపాలెం తదితర గ్రామాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయని సర్పంచ్‌లు ముప్పరాజు సుబ్బయ్య, యాళ్ల రాణి సభలో తెలిపారు. స్పందించిన ఆర్‌అండ్‌బీ అధికారి లక్ష్మీదీప్తి సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పశువుల షెడ్‌ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పశువైద్యాధికారి శ్రావణి కోరారు. సమావేశంలో ఎంపీడీవో సుదీప, తహ సీల్దార్ భూపతి, అధికారులు పాల్గొన్నారు.

చుక్కనీరు లేక చెరువులు వెలవెల

సాగర్‌జలాలతో నింపాలని ప్రజల విజ్ఞప్తి


పల్లామల్లి చెరువు


నేకునాంబాదు చెరువు

చీమకుర్తి, జూలై 27: చీమకుర్తి మండలంలోని తాగునీటి చెరువులు సింహభాగం చుక్కనీరు లేక వెలవెలపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులు, గత ఆరునెలల నుంచి సాగర్‌జలాలతో చెరువులు నింపకపోవటంతో అవి ఎండిపోయాయి. పల్లామల్లి, నేకునంబాదు, చంద్రపాడు తాగునీటి చెరువులకు సాగర్‌జలాలు అందించాలంటే కరవది మేజర్ ద్వారా సరఫరా చేయాల్సి ఉంది. రామతీర్థం జలాశయం నింపినా అక్కడి నుంచి ఈ చెరువులకు నీటిని సరఫరా చేసే అవకాశం లేదు. జలాశయం ఎగువ భాగం నుంచి 14వ నెంబర్ మైలురాయి వద్ద నుంచి కరవది మేజర్ ద్వారా ఈ చెరువులను నింపాల్సి ఉంది. ఇక మిగతా చెరువులకు జలాశయం నింపి దాని నుంచి సరఫరా చేసే వెసులుబాటు ఉంది. అంటే సాగర్‌జలాలు జలాశయానికి వచ్చే సమయంలో మాత్రమే ఎగువ నుంచి ఈ చెరువులకు నీటిని సరఫరా చేయాలి. గత నాలుగు రోజులుగా జలాశయానికి నిరాకంటంగా సాగర్‌జలాలు వచ్చి చేరుతుండటంతో జలకళ సంతరించుకొంది. ఈ పరిస్థితుల్లో పల్లామల్లి, నేనకుంబాదు, చంద్రపాడు, గాడిపర్తివారిపాలెం చెరువులకు నీటిని సరఫరా చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు. చెరువుల్లో నీరు లేకపోవటంతో చుట్టుపక్కల బోర్లలో సైతం భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. మూగజీవాలు సైతం నీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నాయి. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సాగర్‌జలాలతో చెరువులను నింపాలని ప్రజలు కోరుతున్నారు.

అవీ..ఇవీ..

నేటి నుంచి అండర్-19 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక మ్యాచ్‌లు

ఒంగోలు(కార్పొరేషన్), జూలై 27: జిల్లా క్రికెట్ అసోసియేషన్ (పీడీసీఏ) ఆధ్వర్యంలో అండర్-19 జట్లు ఎంపిక మ్యాచ్‌లు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు రావినూతల ఆర్ఎస్‌సీఏ మైదానంలో జరుగుతాయని కార్యదర్శి కారసాల నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఎంపిక మ్యాచ్‌లలో ప్రతిభ ఆధారంగా క్రీడాకారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికైన జట్టు ఆగస్టు 1 నుంచి 9వ తేదీ వరకు గుంటూరులో జరిగే మల్టీ డే అంతర్ జిల్లా మ్యాచ్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రికెటర్లు వయస్సు ధృవీకరణ పత్రం, తెల్లదుస్తులు, కిట్ బ్యాగ్‌తో ఉదయం 8గంటలకు గ్రౌండ్‌లో రిపోర్టు చేయాలని ఆయన కోరారు.

'సూర్యనారాయణకే ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మద్దతు'

ఒంగోలు (కార్పొరేషన్), జూలై 27 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్.సూర్యనారాయణకే మద్దతు తెలియజేస్తుందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.కిరణ్‌కుమార్‌రెడ్డి, వరకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుంచి బహిష్కరించబడిన జి.అస్కార్రావు, డి.శ్రీకాంత్‌రాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న సూర్యనారాయణను సంఘం నుంచి తొలగించినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత వైసీపీ పాలనలో ఆ పార్టీ కార్యకర్తగా అంటకాగిన వారు తమ సంఘ అధ్యక్షుడుపై అనుచిత వాఖ్యలు చేయడాన్ని ప్రకాశం జిల్లా సంఘం తరుపున ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మి పెన్షనర్ల సమస్యలకై సూర్యనారాయణ పోరాటం చేశారని, తమ సంపూర్ణ మద్దతు ఆయకే ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

రోడ్లపై ఆక్రమణల తొలగింపునకు చర్యలు

- కమిషనర్ జశ్వంతరావు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు(క్రైం), జూలై27: ఒంగోలు నగరంలో రోడ్లపై ఉన్న ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ ఎం.జశ్వంతరావు తెలిపారు. శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన నగరంలో ట్రాఫిక్ కష్టాలు అనే కథనానికి కార్పొరేషన్ అధికారుల్లో కదిలిక వచ్చింది. దీంతో ఈనెల 30 న స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అవుట్, ఇన్ గేట్ల వద్ద ఉన్న ఆక్రమణలను తొలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈమేరకు ఎస్పీకి లేఖ రాశామని చెప్పారు. అదే విధంగా నగరంలో మిగిలిన ప్రాంతాలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో వాహనదారులకు అంతరాయం లేకుండా ఆక్రమణలు తొలగిస్తామని కమిషనర్ వెల్లడించారు.

ఉలిచి చెక్‌డ్యామ్‌లో కలుషిత నీరు నివారించాలి



సమస్యను వివరిస్తున్న సర్పంచ్

ఒంగోలు(కార్పొరేషన్), జూలై 27 : ఉలిచి చెక్ డ్యామ్‌లో కలుషిత నీరు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని పలు గ్రామాల సర్పంచ్‌లు కోరారు. శనివారం ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమాశానికి ఎంపీపీ వల్లపోతు మల్లిఖార్జున్‌రెడ్డి అధ్యక్షత వహించగా, సర్పంచ్‌లు నన్నపనేని వెంకటేశ్వరరావు, మంచు మురళీ మాట్లాడుతూ ఉలిచి పడమరవైపు గల రొయ్యల చెరువుల నుంచి కలుషిత నీరు చెక్‌డ్యామ్‌లోకి వస్తుందన్నారు. చెక్‌డ్యామ్ నుంచి నాగులుప్పలపాడు, ఒంగోలు మండలంలోని పది గ్రామాలకు తాగునీరు సరఫరా జరుగుతుందని చెప్పారు. అయితే కలుషిత నీటి ద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వారు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే తగు చర్యలు తీసుకుని ప్రజారోగ్యం కాపాడాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, ఈవోఆర్డీ ఎం.వెంకటరమణమ్మ, ఎంపీటీసీలు మన్ని శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, అయ్యల వాణి, అధికారులు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణపై అవగాహన


ర్యాలీ నిర్వహిస్తున్న అంగనవాడీలు

తాళ్లపాలెం (టంగు టూరు), జూలై 27 : అంటు వ్యాధుల నివారణపై తాళ్లపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు సీడీపీవో మల్లీశ్వరి శనివారం అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిన్నారుల బరువు, ఎత్తును విధిగా నిర్దేశిత సమయంలో చూసుకోవాలన్నారు. తేడాలున్నట్లు గుర్తిస్తే వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కుసుమకుమారి, జ్యోతి, సెక్టార్ పరిధిలోని 22 అంగనవాడీ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ


నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న అతిథులు

మర్లపాడు (టంగుటూరు), జూలై 27 : బీజేపీ నాయకుడు, ఆంధ్రకేసరి విద్యాసంస్థల మాజీ కరస్పాండెంట్ బత్తిన నరసింహారావు వర్ధంతి సందర్భంగా మండలంలోని మర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. హైస్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 300 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ కె.నరసింగరావు, మౌర్యా హోటల్ అధిపతి బత్తిన మహేష్, పొగాకు బోర్డు సభ్యుడు బి.బ్రహ్మయ్య, బీజేపీ నేత మండవ వాసుదేవ పాల్గొన్నారు.

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.358

సంతనూతలపాడు, జూన్ 27: పేర్నమిట్ట సమీపంలో ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.358 పలికింది. చిలంకూరు క్లస్టర్ నుంచి 856 పొగాకు బేళ్లు రాగా 732 బేళ్లు అమ్ముడయ్యాయి. 126 బేళ్ల తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. కాగా కనిష్ఠ ధర కిలో రూ.205, సరాసరి ధర రూ.309.65 వచ్చినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో పలు కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పుస్తకాల అందజేత


పుస్తకాలను అందజేసిన పూర్వ విద్యార్థులు

నాగులుప్పలపాడు, జూలై 27 : బి.నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 340 మంది విద్యార్థులకు అదే పాఠశాలలో 1985-86 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.50 వేల విలువ గల పాఠ్యపుస్తకాలను శనివారం అందజేశారు. విద్యాభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని హెచ్‌ఎం షేక్ అబ్దుల్‌కరీం పేర్కొన్నారు. కార్యక్రమంలో గుండా వేణుగోపాలరావు, మాలే గంగిరెడ్డి, పాలేటి శేషగిరి, ఊదరగుడి రామస్వామి, నన్నం రామాంజనేయులు, వంగర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎంఈవో


మామిడి మొక్కలను పంపిణీ చేస్తున్న ఎంఈవో వెంకారెడ్డి

సంతనూతలపాడు, జూలై27: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం కర్తవ్యంగా భావించాలని ఎంఈవో వెంకారెడ్డి పేర్కొన్నారు. శనివారం గంగవరం గ్రామంలో హనుమంతరావు హైస్కూల్‌లో శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యతపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం హైస్కూల్ కరస్పాండెంట్ బొడ్డుహనుమంతరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి విద్యార్థికి ఒక మామిడిమొక్కను అందజేసినట్లు తెలిపారు. ఆ మొక్కను తల్లిగా భావించి ఎదుగుదలకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎమ్ నరేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర



తిరుమలకు బయలుదేరిన టీడీపీ శ్రేణులు

పీసీపల్లి, జూలై 27: గుంటూరులో పత్తి వ్యాపారంతో పాటు ముఠా పనులు చేసుకుంటున్న పీసీపల్లి మండలం గుదేవారిపాలెంకు చెందిన పలువురు తిరుమలకు కాలినడకన బయలుదేరారు. కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్రనరసింహారెడ్డి విజయం సాధించడంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాలినడకన తిరుమలకు వస్తామని ఎన్నికలకు ముందు వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నారు. మొక్కు చెల్లించుకునేందుకు గుంటూరు నుంచి కాలినడకన బయలుదేరిన టీడీపీ శ్రేణులు శనివారం శింగరాయకొండకు చేరుకున్నారు. వీరితో పాటు మరోబృందం శనివారం మండలంలోని గుదేవారిపాలెం నుంచి పాలేటిగంగ, అగ్రహారం మీదుగా కాలినడకన శింగరాయకొండకు చేరుకున్నారు. అక్కడ నుంచి అందరూ కలిసి కాలినడకయాత్ర సాగించారు. తిరుమలకు బయలుదేరిన శ్రేణులకు టీడీపీ మండల నాయకులు వీరపనేని పెద్దన్న, పు వ్వాడి నాగరాజు, ములకా నాగేశ్వరరావు, నానిబాబు, గుదేవారిపాలెం సర్పంచ్ శాంసన్‌లు అవసరమైన వస్తువులను అందజేశారు.

నేడు పల్లామల్లిలో కరెంటు సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, జూలై 27 : పల్లామల్లి సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ పనులు నిమిత్తం ఆదివారం విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల పల్లామల్లి, నేకునంబాదు, గాడిపర్తివారిపాలెం గ్రామాలకు ఉదయం 9 నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఆయన పేర్కొన్నారు.

పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు

కనిగిరి, జూలై 27: కనిగిరి పట్టణంలోని వివిధ పురుగుమందుల దుకాణాల్లో వ్యవసాయ శాఖాధికారులు బాలాజీనాయక్, గిద్దలూరు అధికారి మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో పట్టణంలోని రామాలయం వీధిలోని దుకాణంలో విత్తనాల నిల్వలు, వ్యత్యాసాలు, స్టాకు రిజిస్టరులో నిల్వలకు, భౌతిక నిల్వలకు వ్యత్యాసాలు ఉన్నాయి. కొనుగోలు రశీదులను కూడా రైతులకు ఇవ్వకుండా ఉన్నట్లు గుర్తించారు. సజ్జలు, కందులు, మినుములు, వరి విత్తనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఏవో జ్యోష్ణాదేవి పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా ఉద్యోగులకు బెదిరింపులు

మార్టూరు, జూలై 27 : మండలంలోని బొల్లాపల్లి టోల్‌ప్లాజాలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు తమ వేతనాలను పెంచాలని, కంపెనీ పరిధిలోకి తమను తీసుకోవాలని, బోనస్ ఇవ్వాలని, క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై గత ఐదు రోజులుగా నిరసన తెలిపారు. ఆందోళన కార్యక్రమాలు విరమించాలని మేనేజర్ శ్రీమన్నారాయణ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని సీఐటీయూ నాయకులు శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికైనా టోల్‌ప్లాజా మేనేజ్‌మెంట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

మాజీ జవాన్‌ల భూముల పరిశీలన

తోటవారిపాలెం(చీరాలటౌన్), జూలై 27 : చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెంలో మాజీ జవానులకు కేటాయించిన భూములను చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి శనివారం పరిశీలించారు. గ్రామానికి చెందిన మాజీ జవానులు సలగల నారాయణ, దాసరి ఆదాం, జీవరత్నం, మార్పు ఇర్మియా, రమేష్‌బాబు, సలగల శ్రీను, ఆలీసమ్మ, సుబ్బారావు, చిట్టిబాబు, సంగీతరావులకు గతంలోనే ఒక్కొక్కరికీ 50 సెంట్ల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈక్రమంలోనే వారికి తాత్కాలిక పట్టాను కూడా అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి వారికి శాశ్వత పట్టాను అందించేందుకు చేపట్టిన ప్రక్రియలో భాగంగా స్థానికేతర ఇబ్బందులపై ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి స్వయంగా విచారణ చేపట్టారు. భూములను పరిశీలించి కొంతమంది రైతులను విచారణ చేశారు. విచారణ పెండింగ్‌లో ఉన్న రైతులను కార్యాలయానికి పిలిపించి వివరణ తీసుకోవాలని అధికారులకు ఆర్డీవో సూచించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, విలేజ్ సర్వేయర్‌లు. జవానులు, రైతులు ఉన్నారు.

మైలుచర్ల అభివృద్ధికి కృషి: ఆర్డీవో

సీఎస్‌పురం(పామూరు), జూలై 27: సీఎస్‌పురం మండలం మైలుచర్ల గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆర్డీవో పాలపర్తి జాన్‌ఇర్విన్ తెలిపారు. శనివారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పురాతన కాలంలో రాతికట్టడంతో నిర్మించిన బావిని పరిశీలించారు. అద్భుత నైపుణ్యంతో కట్టిన ఈ బావిని పర్యాటకంగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు నివేదిక తయారుచేసి ఉన్నాతాధికారులకు అందజేస్తామని చెప్పారు. గ్రామంలో పాఠశాల కోసం కలెక్టర్‌కు నివేదిక అందజేసి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. స్పెషల్ కేటగిరి కింద రేషన్‌షాపు, త్రిఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగుల్‌మీరా, రాష్ట్ర మానవహక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గౌస్‌బాషా, చాంద్‌బాషా, వీఆర్వోలు పాల్గొన్నారు.

కొమరోలులో చెత్త తొలగింపు అడ్డగింత



కార్మికులతో మాట్లాడుతున్న ఎస్ఐ

కొమరోలు, జూలై 27 : కొమరోలు గ్రామంలో చెత్త తొలగింపును శనివారం కార్మికులు అడ్డుకున్నారు. పంచాయతీ కార్మికులు జీతాల కోసం వారం రోజులుగా నిరసన చేపడుతున్న సంగతి తెలిసిందే. దీంతో వీధులు శుభ్రం చేయకపోవడంతో కొమరోలు ప్రధాన కూడలి లోని వినాయకస్వామి గుడి సమీపంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దీంతో ఎక్స్‌కవేటర్‌తో చెత్తను తొలగించేందుకు ఎంపీడీవో నరసింహారావు, ఈఓపీఆర్‌డీ షరీఫ్‌లు అక్కడకు వచ్చారు. విషయం తెలుసుకున్న కార్మికులు, సీపీఎం నాయకురాలు పోశాని అంజమ్మలు ఎక్సకవేటర్‌ను అడ్డుకున్నారు. తమ జీతాలు ఇచ్చేంత వరకు చెత్తతీయకుడదు అని అడ్డుకున్నారు. దీంతో అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి ఎస్సై, పోలీసులు వచ్చి కార్మికులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మీ సమస్య ఉంటే జిల్లా ఉన్నతాధాకారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వీరు వెళ్లేందుకు అయ్యే ఖర్చులను మేము ఇస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. దీంతో అధికారులు చెత్తను తరలించారు. ఆ తరువాత కార్మికులు కార్యాలయం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరో వైపు అధికారులను జీతాలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించగా, పంచాయతీలో ఉన్న నిధులను ఇటీవలె కొంత ఇచ్చామని, నిధులు వచ్చిన తరువాత మిగిలినది ఇస్తామని చెప్తే వారు వినటం లేదని చెప్పారు. సమస్యను కొద్దిరోజుల్లో పరిష్కరిస్తామని ఎంపీడీవో తెలిపారు.

సర్పంచ్‌పై చర్యలకు డిమాండ్ : గ్రామ సర్పంచ్ దండు శశికళ అందుబాటులో ఉండకపోవటంపై, కార్మికుల సమస్యలు పట్టించుకోక పోవడంపై సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకురాలు పోసాని అంజమ్మ కొమరోలు ఈవోపీఆర్‌డీకి శనివారం ఫిర్యాదు చేశారు. కొన్ని రోజుల నుంచి పారిశుధ్య కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం, ప్రజలకు పారిశుధ్యం, తాగునీటి, వీధిలైట్స్ వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు నిధులు త్వరలోనే ఖర్చుచేయనున్నట్లు ప్రకటించారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ● ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచ్ పార్టీలో చేరిక



గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ ఎంపీటీసీలు

దర్శి, జూలై 27: టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలంలో ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు, ఒక సర్పంచ్ శనివారం టీడీపీలో చేరారు. గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో ముండ్లమూరు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు, ఉమామహేశ్వరపురం అగ్రహారం ఎంపీటీసీ వేముల పద్మ, నూజెండ్లపల్లి ఎంపీటీసీ తేలుకుంట్ల బ్రహ్మం, పసు పుగల్లు ఎంపీటీసీ దాసరి పెద్దఅంజయ్య, పూరిమిట్ల ఎంపీటీసీ చింతలపల్లి వెంకటేశ్వరరావు, పులిపాడు ఎంపీటీసీ డి.తులసీబాయ్, భీమవరం ఎంపీటీసీ కీర్తిపాటి పూర్ణచంద్రరావు, పసుపుగల్లు సర్పంచ్ వరగాని బాలసుందరరావు, పులిపాడు తండా మాజీ సర్పంచ్ రామానాయక్‌లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. డాక్టర్ లక్ష్మి వారికి టీడీపీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 30మంది వైసీసీ కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు టీడీపీలో చేరటం శుభపరిణామమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలను చూసి రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే విశ్వాసంతో టీడీపీలో చేరినట్లు వైసీపీ ఎంపీటీసీలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, కడియాల రమేష్, ముండ్లమూరు మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్ళూరు మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, వరగాని పౌలు, కె.నాగరాజు, బేతపూడి రామారావు, నిడమానూరి శ్రీనివాసరావు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో వైసీపీకి భారీ షాక్

ముండ్లమూరు, జూలై 27: ముండ్లమూరు మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎంపీటీసీలు శనివారం సాయంత్రం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, లలితసాగర్‌ల సమక్షంలో పార్టీలో చేరారు. వీరు కాకుండా పసుపుగల్లు సర్పంచ్ వరగాని బాలసుందరరావు, పులిపాడు మాజీ సర్పంచ్ వడితే రా మానాయక్, రిటైర్డు ఎంఈవో రామ్‌సింగ్, తమ అనుచరులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఆయన అనుచరులు కంగుతిన్నారు. మండలంలో మొత్తం 16 ఎంపీటీసీలు ఉండగా వైసీపీకి 11 స్థానాలు గెలుచుకొని ఎంపీపీ పదవిని కైవసం చేసుకుంది. టీడీపీ నాలుగు స్థానాల్లో, బీజేపీ ఒక స్థానంలో గెలిచింది. దీంతో మండల అధ్యక్ష పదవితో పాటు రెండు ఉపాధ్యక్ష పదవులు వైసీపీ వశమయ్యాయి. టీడీపీలోకి ఎంపీటీసీలు రావటానికి మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువనేత కీలకంగా వ్యవహరించారు.

మండల సమావేశం సజావుగా జరిగేనా..

కాగా మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపీపీ సుంకర సునీత అధ్యక్షతన జరగనుంది. అయితే, వైసీపీకి చెందిన ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు టీడీపీలో చేరారు. దీంతో వైసీపీ బలం ఆరుకు పడిపోగా, టీడీపీ బలం పదికి చేరింది. మండలానికి మంజూరైన నిధుల పంపకాలలో మెజార్టీ సభ్యుల ఆమోదం పొందల్సి ఉంది. దీంతో మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగేనా? అని అటు ఎంపీటీసీ సభ్యులు, ఇటు అధికారుల్లో టెన్షన్ మొదలైంది.

గుండ్లకమ్మ నదిలో ఇసుక మాఫియా

ఇష్టారాజ్యంగా రాత్రి సమయాల్లో తరలింపు ● అక్రమార్కులు మధ్య విభేదాలు..ఘర్షణ ● మంత్రి గొట్టిపాటి ఆగ్రహం





అద్దంకిలోని బ్రిడ్జి సమీపంలో ఇసుక తవ్వకాలతో ఏర్పడిన భారీ గోతులు

అద్దంకి, జూలై 27 : గుండ్లకమ్మ నదిలో ఇసుక అక్రమ తవ్వకం.. తరలింపు యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వం మారినా ఇసుక మాఫియా ఆగడాలు మాత్రం ఆగలేదన్న విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇసుక అక్రమ రవాణా చేసే వ్యక్తులకు తోడు మరి కొంతమంది అదనంగా చేరి దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. అధికారులు సైతం మీనమేషాలు లెక్కిస్తుండడంతో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందన్న విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా అద్దంకిలోని గుండ్లకమ్మ నదిలో బ్రిడ్జికి ఇరువైపులా, మంచినీటి పథకాల ఊటబావుల ప్రాంతాలలో ఇసుక తవ్వకాలు జరగకుండా మున్సిపల్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒకింత ఘాటుగా చెప్పారు. అయితే ఆ స్థాయిలో అధికారులు దృష్టి పెట్టకపోవడంతో ఇసుకాసారులు యథేచ్ఛగా తమ దందా సాగిస్తున్నారు. పగలు అంతా నిశ్శబ్దంగా ఉండి, చీకటి పడితే మాత్రం రెచ్చిపోతున్నారు. రాత్రి సమయాలలో ఎక్కడ పడితే అక్కడ ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. తిమ్మాయపాలెం సమీపంలోని ఇసుక డంప్‌లో నాణ్యమైన ఇసుక లేకపోవడంతో గుండ్లకమ్మ నదిలో ఇసుక పైనే నిర్మాణదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈక్రమంలో ఇసుకాసురులు రాత్రి సమయంలో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక ధర తగ్గినా అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడకపోవడంతో భవిష్యత్‌లో ప్రమాదాలు పొంచి ఉంటాయనే ఆందోళన నెలకొంది. ఇప్పటికే బ్రిడ్జికి ఇరువైపులా పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరిగి పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయి. భారీ వర్షాలు పడి వరద వస్తే కోతకు గురై బ్రిడ్జి ఉనికికే ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉంటుందని పలువురు వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరి ఉన్న బ్రిడ్జికి ముప్పు వాటిల్లితే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న ఆందోళన ప్రజలలో ఉంది. ఇక ఊటబావుల ప్రాంతంలో కూడా ఇసుక తవ్వకాలు జరుగుతుండడంతో ఊట నీరు లభ్యత తగ్గిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

మాఫియా మధ్య ఘర్షణ

ఇసుక తరలింపును గతంలో ఉన్న కొంత మంది రవాణాదారులతో పాటు కొత్తగా కొంత మంది రంగంలోకి వచ్చి రాత్రి సమయాలలో తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇసుక తరలింపుపై తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తిమ్మాయపాలెంకు చెందిన ఇసుక రవాణాదారులు, అద్దంకి పట్టణంలోని కొంత మంది ఇసుక రవాణాదారుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆయుధాలతో దాడి కూడా చేసుకున్నట్లు తెలుస్తుంది. ఆధిపత్య పోరు నేపథ్యంలోనే ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ విషయం మంత్రి రవికుమార్ దృష్టికి కూడా చేరడంతో అధికారులు, నాయకులకు చివాట్లు కూడా పెట్టినట్లు తెలుస్తుంది. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించకుండా బ్రిడ్జి, ఊటబావుల ప్రాంతంలో ఇసుక రవాణా జరగకుండా చేయాలని అధికారులకు తెలిపినట్లు తెలుస్తున్నది. ఆరంభంలోనే అడ్డుకట్ట వేయకపోతే మరిన్ని సమస్యలు తలెత్తె అవకాశం ఉంది.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై అధికారుల పరిశీలన

● రాజుపాలెంచెరువులో సర్వే



చెరువులో సర్వే చేస్తున్న అధికారులు

పొదిలి, జూలై 27: పొదిలి నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలోని చెరువులో గ్రావెల్‌ను అడ్డదిడ్డంగా తవ్వకాలు జరిపారని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం చెరువును ఇరిగేషన్, మైనింగ్ అధికారులు పరిశీలించారు. చెరువులో పరిమితికి మించి గ్రావెల్ తరలించారని, ఇష్టారీతిన గోతులు తవ్వారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు గ్రామానికి చెందిన కోటేశ్వరరావు తెలిపారు. దీంతో మార్కాపురం మైనింగ్ ఏడీ విష్ణువర్ధనరావు, ఇరిగేషన్ డీఈ, ఏఈలు షాదిక్‌భాష, రవికుమార్‌లు చెరువును సందర్శించారు. చెరువు అంతర్భాగంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఎంతలోతు గుంతలు ఉన్నాయనే దానిపై కొలతలు తీశారు. చెరువు లోపల గోతుల కొలతలు తీసి ఎంతవరకు మట్టిని తవ్వారనే నివేదికన ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. అయితే రైల్వే నిర్మాణం కోసం 2019లో దరఖాస్తు చేసుకున్నారని అందుకు అనుమతులు ఇచ్చి ఉన్నారన్నారు. తద్వారా మైనింగ్‌శాఖకు సీనరేజ్ కింద రూ.34కోట్లు వచ్చినట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. గ్రావెల్‌తీసి ఏళ్ల గడుస్తున్నందున ప్రస్తుతం చెరువు పరిస్థితిపై సర్వే చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా పొదిలి చిన్నచెరువులో కూడా ఇష్టారీతిన ఆక్రమణలు, తవ్వకాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఆ చెరువును కూడా మరొకసారి కొలతలు తీసి సర్వేచేసి నివేదిక తయారు చేస్తామన్నారు. అనుమతులు తీసుకున్న దానికంటే రెట్టింపు గ్రావెల్‌ను అడ్డదిడ్డంగా తవ్వకాలు చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా గుంతలు ఏర్పడడంతో ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. పశువులు గుంతలను గుర్తించ లేక ఎన్నోమృతి చెందిన సందర్భాలు ఉన్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈపరిస్థితికి కారణమైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోప్ స్కిప్పింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ సిబ్బంది

పెద్దదోర్నాల, జులై 27: రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వీ.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై నెలలో ఒంగోలులో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-12, 14 విభాగ స్కిప్పింగ్ పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన అఖిల్, వసంత్, చరణ్ కుమార్, కృష్ణవేణి భాయి, జీ రిషి, అంజలి, షేక్ ఆసిఫా, విజయలక్ష్మి పాల్గొని ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ నెల 28న నంద్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అక్కడ కూడా జయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించారు. వారి విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పీ.రామానాయక్, హెచ్. రామానాయక్‌లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కిరణ్‌కుమార్, మహేశ్, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌కవేటర్ ఢీకొని వ్యక్తి మృతి

పుల్లలచెరువు, జూలై 27: రోడ్డు మార్జిన్ నుంచి పక్కకు వెళుతున్న ఎక్స్‌కవేటర్ తొండం తగిలి మోటారుసైకిల్‌పై వెళుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం రెడ్డిపాలేనికి చెందిన చేవూరి అనిల్‌కుమార్, మరో వ్యక్తి మాచర్ల నుంచి ఎర్రగొండపాలెం వస్తున్నారు. పుల్లలచెరువు మండలం కోమరోలు సమీపంలోని బస్‌స్టాండ్ వద్ద రోడ్డు అంచు నుంచి ఎక్స్‌కవేటర్ పక్కకు వెళుతోంది. ఈ సమయంలో అటుగా వేగంగా వస్తున్న మోటారుసైకిల్ ఎక్స్‌కవేటర్ వెనుకవైపు కొండి తగిలింది. దీంతో మోటారుసైకిల్‌పై ప్రయాణం చేస్తున్న అనిల్ అక్కడిక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. ఎస్ఐ ఫతిమాఫీరోజ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సర్వసభ్య సమావేశం నుంచి వాకౌట్

కొనకనమిట్ల, జూలై 27 : కొనకనమిటలో శనివారం ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభంలోనే రసాభసగా మారింది. గొట్లగట్టు ఎంపీటీసీ ఉడు ముల రమ నారాయణరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే పింఛ్లు పంపిణీ సమయంలో గ్రామంలోని సర్పంచులకు, ఎంపీటీసీలకు తెలియజేయకుండా టీడీపీ నాయకులతో పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. సచివాలయ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడంపై ఏమిటని నిలదీశారు. శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకువాలని సభ నుంచి వాకౌట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణమ్మ, జడ్పీ ఏడుకొండలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

చీమకుర్తి, జూలై 27 : చీమకుర్తి పట్టణ పరిధిలో ఎనిమిది వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో పనిచేసే సచివాలయ సిబ్బందికి కమిషనర్ ఈశ్వరరాజు శనివారం షోకాజ్ నోటీసులు జారీచేశారు. సచివాలయానికి నిర్ణీత సమయంలో హాజరై డిజిటల్ హాజరు నమోదు చేయనందుకు ఈ నోటీసులు ఇచ్చారు. ఇటీవల కాలంలో డిజిటల్ హాజరును సిబ్బంది నిబంధనల మేరకు నమోదు చేయకపోతుండటంతో మూకుమ్మడిగా సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయటం చర్చనీయాంశం అయింది. దీనిపై కమిషనర్ స్పందిస్తూ డిజిటర్ హాజరు సకాలంలో నమోదు చేయనందుకు మోమోలు ఇచ్చామన్నారు. అయితే సర్వర్ సరిగ్గా లేకపోవటంతో తాము హాజరు నమోదు చేయలేకపోతున్నామని సిబ్బంది తెలియజేశారని తెలిపారు.

3న రెండో విడత కౌన్సెలింగ్ మెరిట్ లిస్టు

నూజివీడు టౌన్, జూలై 27: ట్రిపుల్ ఐటీల్లో రెండో దశ జనరల్ కౌన్సెలింగ్‌కు ఎంపికైన విద్యార్థుల జాబితాను ఆగస్టు 3న విడుదల చేయనున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్రకుమార్ ఏలూరు జిల్లా నూజివీడులోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శనివారం వెల్లడించారు. ఆర్జీయూకేటీ పరిధిలో మొదటి విడత జనరల్ కౌన్సెలింగ్ శనివారంతో ముగిసింది. ఇందులో భాగంగా ఒక్కొక్క క్యాంపస్‌కు 1,035 మంది విద్యార్థులకు కాల్ లెటర్లు పంపగా నూజివీడు క్యాంపస్‌లో 883 మంది, ఆర్‌కే వ్యాలీలో 858 మంది, ఒంగోలులో 795, శ్రీకాకుళంలో 863 మంది ప్రవేశాలు పొందారన్నారు. మొదటి విడత జనరల్ కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి కాగా మిగిలిన సీట్ల భర్తీకి ఆగస్టు 3న జాబితా విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

క్యాంపస్ మార్పునకు అవకాశం

మొదటి దశలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు తాము కోరుకున్న క్యాంపస్ కాకుండా వేరే క్యాంపస్‌లో సీటు పొందిన సందర్భంలో యూనివర్సిటీ తొలిసారి క్యాంపస్‌ను మార్చుకునే అవకాశం కల్పిస్తోందన్నారు. అనివార్య కారణాల వల్ల కౌన్సెలింగ్‌కు హాజరు కాని వారు ఈ నెల 27 నుంచి 30 తేదీ సాయంత్రం 6 గంటల లోపు దరఖాస్తులు దాఖలు చేయవచ్చని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్రకుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

జగనన్న కాలనీలపై అనాసక్తి


బోడపాడు శివారులో ఇళ్ల నిర్మాణాలు దట్టంగా పెరిగిన చిల్లకంప

- శంకుస్థాపనలకే పరిమితమైన నిర్మాణాలు
- ఖాళీగా ఉండడంతో పెరిగిన చిల్లచెట్లు

మార్కాపురం రూరల్, జూలై 27: రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని పదేపదే బహిరంగ సభలలో గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకున్నారు. ఇల్లులేని వారిని గుర్తించి ప్రభుత్వమే స్థలం కేటాయించి ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇస్తుందని గత ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. కానీ క్షేత్రస్థాయిలో గ్రామాలలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు నిర్మించడంలో విఫలమైంది. గ్రామాలలో ఊరికి దూరంగా జగనన్న కాలనీలను ఏర్పాటు చేయడంతో అక్కడ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. గత ప్రభుత్వంలో పదేపదే వారిపై ఒత్తిడి తెచ్చి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి లేదా పట్టాలను రద్దు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీ చేసినా, లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు ముందుకు రాలేదు. మండలంలోని కొన్ని గ్రామాలలో జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పన కోసం లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ నిధులు వైసీపీ నాయకుల జేబులలోకే వెళ్లా యి. కాలనీలలో మౌలిక వసతులు మాత్రం కల్పించలేదు. దీంతో గ్రామాలకు శివారు ప్రాంతాల్లో ఉండడమే కాకుండా నివాసయోగ్యం కాని ప్రాంతాలలో జగనన్న కాలనీలు గత ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఇళ్ల నిర్మాణాలు చేసుకునేందుకు లబ్ధిదారులు కొందరు అనాసక్తి చూపారు.

మండలంలోని బోడపాడు గ్రామంలో జగనన్న కాలనీ గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉంది. దీంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. కేవలం ఒక్కరు మాత్రమే పూర్తి చేయగా, మరో ఇద్దరు అలానే వదిలేశారు. మరో ఇద్దరు వివిధ దశల్లో నిర్మాణాలు నిలిపివేశారు. దీంతో అక్కడ ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో విద్యుత్ సరఫరా, నీటి సరఫరా చేసేందుకు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులు వెనకడుగు వేస్తున్నారు. ఆ కాలనీ నిర్మాణం కోసం విద్యుత్ స్తంభాలు, నీటివసతి కోసం నూతన బోరు ఏర్పాటు రోడ్ల నిర్మాణాలు తదితర అవసరాల కోసం సుమారు రూ.20లక్షల వరకు ఖర్చు అయినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి అంత మంజూరై పనులు చేసినప్పటికీ కాలనీ ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా తయారైంది. దీనికి కారణం నాయకులు, అధికారుల అనాలోచిత నిర్ణయమేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. అదే గ్రామ సమీపంలో కాలనీలను ఏర్పాటు చేసినట్లయితే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ముందుకు వచ్చేవారని అంటున్నారు.

మార్కాపురం మండలంలోని గ్రామాలలో మొత్తం 14 లే-అవుట్లను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామ శివారులలో లే-అవుట్లు ఏర్పాటు చేయడంతో లబ్ధిదారులు అధిక శాతం ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు వెనుకడుగు వేశారు. దీంతో సుమారు 1000 మంది లబ్ధిదారులను లే అవుట్లలో ఇళ్ల పట్టాలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలుస్తోంది. మండలంలోని బోడపాడు గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులు సుమారు 48 మంది జాబితాలో ఉండగా ఇళ్లు నిర్మించని వారి పట్టాలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. రద్దుచేయగా ప్రస్తుతం ఆ లే అవుట్‌లో నలుగురు లబ్ధిదారులు మాత్రమే ఉన్నట్లు ఆ శాఖ అధికారులు తెలుపుతున్నారు. వారిలో కూడా ప్రస్తుతానికి జగనన్న కాలనీలో ఇద్దరు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లుగా తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన 14 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు 662 మంది లబ్ధిదారులు ఉండగా ప్రస్తుతానికి 209 మంది లబ్ధిదారులు కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లుగా అధికారులు పేర్కొంటున్నారు.

అవీ..ఇవీ..

రోప్ స్కిప్పింగ్‌లో దోర్నాల విద్యార్థుల ప్రతిభ


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ సిబ్బంది

పెద్దదోర్నాల, జులై 27: రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వీ నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై నెలలో ఒంగోలులో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-12, 14 విభాగ స్కిప్పింగ్ పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన అఖిల్, వసంత్, చరణ్‌కుమార్, కృష్ణవేణి భాయి, జీ రిషి, అంజలి, షేక్ ఆసిఫా, విజయలక్ష్మీ, మిరియం పాల్గొని ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ నెల 28న నంద్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అక్కడ కూడా జయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించారు. వారి విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పీ.రామానాయక్, హెచ్.రామానాయక్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కిరణ్‌కుమార్, మహేశ్, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

యోనో యాప్‌ను ఉపయోగించుకోవాలి

గిద్దలూరు, జూలై 27 : స్టేట్‌బ్యాంక్ ప్రవేశపెట్టిన యోనో యాప్‌ను ఉపయోగించుకుని బ్యాంక్‌కు రాకుండానే తమ ఇంటి వద్ద నుంచే లావాదేవీలు సులభంగా చేసుకోవచ్చని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సూరె ప్రకాశరావు అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు. యోనో యాప్ గురించి జాయింట్ అకౌంట్ గురించి వివరించారు. స్థానిక బ్రాంచి మేనేజర్ రామారావు మాట్లాడుతూ పింఛనర్ల కోసం ప్రతి నెలా మొదటి వారంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వయోభారంతో సంతకం చేయలేని వారి సౌకర్యార్థం వారి వేలిముద్రతో లావాదేవీలు అనుమతిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి, కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, సంఘ ప్రతినిధులు ఎస్.కొండయ్య, ఎం.భాస్కర్‌రెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మేడపిలో ఉచిత పశువైద్య శిబిరం


పశువుల మందులు పంపిణీ చేస్తున్న పశువైద్యులు

త్రిపురాంతకం, జూలై 27: రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా సంఘం డైరీ సహకారంతో పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ సంయుక్తంగా మండలంలోని మేడపిలో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులలోని గర్భకోశ వ్యాధులతో పాటు పలు రకాల వ్యాధులకు పరీక్షలు, నిర్వహించి చికిత్సలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పశుసంవర్ధక శాఖ మార్కాపురం డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ యోగానందప్రసాద్, పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రవికుమార్‌లు మాట్లాడుతూ ఎదకు రాని పశువులకు పరీక్షలు చేయించుకుని మేలైన రకాల పశుజాతిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ముద్దచర్మ వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్ చేయించుకోవాలన్నారు. రాయితీపై పశుగ్రాస విత్తనాలు అన్ని ఆర్‌ఎస్‌కేలలో అందుబాటులో ఉన్నాయని ఈఅవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీ ఎస్.శ్రీరాములు, పశువైద్యులు సాంబశివరావు, ఉదయలక్ష్మీ, నాగుల్‌మీరా, సంఘం డైరీ వైద్యుడు ప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ సైనికులకు అందుబాటులో వైద్యసేవలు

గిద్దలూరు టౌన్, జూలై 27 : మాజీ సైనికులకు ఒంగోలులోని సంఘమిత్ర ఆసుపత్రిలో క్యాష్‌లైఫ్ ట్రీట్‌మెంట్ అందించనున్నట్లు ఆసుపత్రి సీవోవో డాక్టర్ హరికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు అత్యవసర సేవలు, ట్రామా, క్రిటికల్ కేర్, కార్డియాలజి, నెఫ్రాలజి, న్యూరాలజి, న్యూరో సర్జరీ యూరాలజీ, పల్మనాలజి, డెర్మటాలజి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, లాప్రోస్కోపిక్ సర్జరీ, ఆర్థోపెడిక్ సర్జరీ, కీళ్ళమార్పిడి, ప్రసూతి, గైనకాలజి, స్పైన్ సర్జరీ, ప్లాస్టిక్, కాస్మోటిక్‌సర్జరీ, ఫిజియోథెరపీ రిహబిలిటేషన్, కొత్తగా రెండు డిపార్ట్‌మెంట్లు గ్యాస్ట్రంటాలజి, ఎండోక్రనాలజి వైద్యసేవలు అందిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని మాజీ సైనికులు వినియోగించుకోవాలని కోరారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత


వీల్‌చైర్‌ను అందిస్తున్న కృష్ణకిశోర్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జూలై 27 : అంగవైకల్యంతో బాధపడుతున్న మహిళకు టీడీపీ నాయకుడు కృష్ణకిశోర్‌రెడ్డి వీల్‌చైర్ అందజేశారు. శనివారం నల్లబండ బజారుకు చెందిన టీడీపీ కార్యకర్త షేక్ బాషా భార్య రబీజాబీ అంగవైకల్యంతో బాధపడుతుండగా కృష్ణకిశోర్‌రెడ్డి ఆమెను పరామర్శించి వీల్‌చైర్‌ను అందచేశారు. దివ్యాంగులకు టీడీపీ అండగా ఉంటుందన్నారు.

ఖాదర్‌వలికి పరామర్శ

పట్టణంలోని నల్లబండ బజారుకు చెందిన పార్లమెంటు అధికార ప్రతినిధి షేక్ మహబూబ్‌బాషా(పెద్దబాషా) తండ్రి ఖాదర్‌వలి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న కృష్ణ కిశోర్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ షెక్షావలి, చింతలపూడి బాలరాజు, గుర్రం డానియేలు, అన్నపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, కమతం శ్రీనివాసులు, లాపు బాలచెన్నయ్య పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలు గుర్తించాలి


విద్యార్థులను అభినందిస్తున్న సబ్‌కలెక్టర్

మార్కాపురం వన్ టౌన్, జూలై 27: విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలు గుర్తించాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. స్థానిక రాక్‌వెల్ పాఠశాలలో స్కూల్ క్యాబినెట్ ఓత్ శర్మనీ నిర్వహించారు. హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ గర్ల్ స్థానాలతో పాటు స్కూల్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికల్లో 1 నుంచి 9 తరగతుల విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలు పొందిన విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వివిధ రంగాలలో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి, సింధూజ, ప్రిన్సిపాల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం ఇక్కట్లు

గిద్దలూరు, జూలై 27 : రాచర్లలోని జగనన్న కాలనీలో ప్రజలు నీటి కష్టాలకు గురవుతున్నారు. రెండు నెలలుగా బోరు మరమత్తులకు గురై భూగర్భజలాలు డుగంటి నీటి సమస్య నెలకొన్నది. దూర ప్రాంతాలకు వెళ్ళి నీటిని తెచ్చుకోవలసి వస్తున్నదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోరును బాగు చేసి, లేక కొత్త ప్రాంతంలో బోరు వేసి నీటి కష్టాలు తీర్చాలని, అంతవరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రాంభూపాల్‌రెడ్డి కృషి అభినందనీయం


ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు

కంభం, జూలై 27 : విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతూ విద్యారంగానికి నిరంతరం సేవలు అందిస్తున్న మార్కాపురం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్‌రెడ్డి అభినందనీయుడని సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ జయ తెలిపారు. సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర విద్యార్థినులకు మార్చి నెలలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మొదటి ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రాంభూపాల్‌రెడ్డి జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జయ మాట్లాడుతూ, దేశ ప్రధాని నుంచి ప్రధానోపాధ్యాయునిగా ప్రశంసలు పొందిన రాంభూపాల్‌రెడ్డి ఏటా జిల్లాలోని బాలికల గురుకుల పాఠశాలల్లో మొదటి, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా జ్ఞాపికలు, ప్రశంసపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని బాలికల గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్, ర్యాంకులు సాధించిన విద్యార్థులు హాజరయ్యారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజల ఇబ్బందులు

కంభం, జూలై 27 : మండలంలో సమయపాలన లేకుండా ముందస్తు సమాచారం ఇవ్వకుండానే గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారు. దీంతో ఆ శాఖ అధికారులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం వినియోగదారులకు సమాచారం ఇవ్వకుండానే ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2.15గంటల వరకు విద్యుత్‌ను నిలిపేశారు. ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కంభం, కందులాపురంలలో పలు ఫ్యాక్టరీలు, మిల్లులు, కోత మిషన్లు, దుకాణాల వారు కరెంటు లేక మూసివేశారు. నిత్యం ఏ సమయంలో విద్యుత్ కోత విధిస్తారో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు.

చెత్త తొలగింపు అడ్డగింత


అధికారులను అడ్డుకుంటున్న కార్మికులు

కొమరోలు, జూలై 27 : కొమరోలు గ్రామంలో చెత్త తొలగింపును శనివారం కార్మికులు అడ్డుకున్నారు. పంచాయతీ కార్మికులు జీతాల కోసం వారం రోజులుగా నిరసన చేపడుతున్న సంగతి తెలిసిందే. దీంతో వీధులు శుభ్రం చేయకపోవడంతో కొమరోలు ప్రధాన కూడలి లోని వినాయకస్వామి గుడి సమీపంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దీంతో ఎక్స్‌కవేటర్‌తో చెత్తను తొలగించేందుకు ఎంపీడీవో నరసింహారావు, ఈఓపీఆర్‌డీ షరీఫ్‌లు అక్కడకు వచ్చారు. విషయం తెలుసుకున్న కార్మికులు, సీపీఎం నాయకురాలు పోసాని అంజమ్మలు ఎక్స్‌కవేటర్‌ను అడ్డుకున్నారు. తమ జీతాలు ఇచ్చేంత వరకు చెత్తతీయకుడదు అని అడ్డుకున్నారు. దీంతో అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి ఎస్సై పోలీసులు వచ్చి కార్మికులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మీ సమస్య ఉంటే జిల్లా ఉన్నతాధాకారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వీరు వెళ్లేందుకు అయ్యే ఖర్చులను మేము ఇస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. దీంతో అధికారులు చెత్తను తరలించారు. ఆ తరువాత కార్మికులు కార్యాలయం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరో వైపు అధికారులను మీరు ఎందుకు జీతాలు ఇవ్వడంలేదని ప్రశ్నించగా పంచాయతీలో ఉన్న నిధులను ఇటీవలె కొంత ఇచ్చామని, నిధులు వచ్చిన తరువాత మిగిలినది ఇస్తామని చెప్తే వినటంలేదని చెప్పారు. సమస్యను కొద్దిరోజుల్లో పరిష్కరిస్తామని, ఎంపీడీవో తెలిపారు.

సర్పంచ్‌పై చర్యలకు డిమాండ్

గ్రామ సర్పంచ్ దండు శశికళ అందుబాటులో ఉండకపోవటంపై, కార్మికుల సమస్యలు పట్టించుకోక పోవడంపై సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకురాలు పోసాని అంజమ్మ కొమరోలు ఈవోపీఆర్‌డీకి శనివారం ఫిర్యాదు చేశారు. పంచాయతీలో కొన్ని రోజుల నుంచి పారిశుధ్య కార్మికుల సమస్యలు పట్టించుకోక పోవడం, ప్రజలకు పారిశుధ్యం, తాగునీటి, వీధిలైట్స్ వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు నిధులు త్వరలోనే ఖర్చుచేయనున్నట్లు ప్రకటించారు.

సర్వసభ్య సమావేశం నుంచి వాకౌట్


మాట్లాడుతున్న గొట్లగట్టు ఎంపీటీసీ సభ్యుడు

కొనకనమిట్ల, జూలై 27 : మండల కేంద్రంలో శనివారం ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభంలోనే రసాభసగా మారింది. సమావేశం ప్రరంభం కాగానే గొట్లగట్టు ఎంపిటీసీ సభ్యులు ఉడు ముల రమనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇటీవల నూతనంగా టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే పెన్షన్‌లు పంపిణీ సమయంలో గ్రామంలోని సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు తెలియజేయకుండా పెన్షన్లు టీడీపీ నాయకులతో పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం ప్రోటోకాల్ పాటించలేదని అధికారులపై మండి పడ్డారు. అంతేకాకుండా గ్రామాలలో సచివాలయ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంపై అంతర్యం ఏమిటని అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు వైసీపీ సభ్యులకు సర్ధిచెబుతున్నా, సభ్యులు వినండా శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకువాలని సభ నుంచి వాకౌట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణమ్మ, జడ్‌పీటీసీ సభ్యులు ఏడుకొండలు, పలువురు అధికారులు, నాయకులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌కవేటర్ ఢీకొని వ్యక్తి మృతి

పుల్లలచెరువు, జూలై 27: రోడ్డు మార్జిన్ నుంచి పక్కకు వెళుతున్న ఎక్స్‌కవేటర్ తొండం తగిలి మోటారు సైకిల్‌పై వెళుతున్న వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం రెడ్డిపాలేనికి చెందిన చేవూరి అనిల్ కుమార్ మరో వ్యక్తి మాచర్ల నుంచి ఎర్రగొండపాలెం వస్తున్నారు. పుల్లలచెరువు మండలం కొమరోలు సమీపంలోని బస్‌స్టాండ్ వద్ద రోడ్డు అంచు నుంచి ఎక్స్‌కవేటర్ పక్కకు వెళుతోంది. ఈ సమయంలో అటుగా వేగంగా వస్తున్న మోటరుసైకిల్ ఎక్స్‌కవేటర్ వెనుకవైపు కొండి తగిలింది. దీంతో మోటరు సైకిల్‌పై ప్రయాణం చేస్తున్న అనిల్ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఆయన్ను ఆయన్ను మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. ఎస్‌ఐ ఫతిమాఫీరోజ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించాలి

ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థుల వినతి



ఏకలవ్య గురుకుల పాఠశాల

పెద్ద దోర్నాల, జూలై 27: స్థానిక ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థులు నీటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నట్టుండి శనివారం బోరు బావిలో భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆదర్శ గురుకుల పాఠశాలలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 443 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రధానంగా బాలికలు అధిక సంఖ్యల్లో ఉండడంతో మరుగుదొడ్లు నిర్వహణ, దుస్తులు శుభ్రంచేసుకునేందుకు ప్రధానంగా తాగునీరు లభించక ఇబ్బందులు పడుతున్నారు. కళాశాలలో సీబీఎస్‌ఈ సిలబస్ విధానంలో కొనసాగే విద్యాలయంలో ఇటీవలే ప్రిన్సిపాల్‌తో సహా అందరూ కొత్తవారు ఉత్తరాది నుండి బదిలీపై వచ్చారు. తెలుగు తెలియక పోవడంతో పాటు స్థానికులతో పరిచ యాలు లేక ఉన్నపళంగా నీటి ఇబ్బందులు ఎదురుకావడంతో ఏమి చేయాలో తెలియక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరి సూచనల మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈని సంప్రదించారు. ట్యాంకర్ల కోసం ప్రభుత్వం అనుమతులు పొందాల్సి ఉందని ఆయన చెప్పారు. అయినా విద్యార్థుల అత్యవసరం కోసం ట్యాంకరుతో రెండు ట్రిప్పులు సరఫరా చేయించారు. కాని అవి సరిపోవని రోజుకు 6 నుంచి 8 ట్రిప్పులు అవసరమవుతాయని కళాశాల యాజమాన్యం చెబుతోంది. గత ఏడాదిలో కూడా రోజుకు 8 ట్రిప్పులు సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన నీటి ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు, అధ్యాపకులు కోరుతున్నారు.

బోరు ఏర్పాటు చేసి తాగునీటిని అందించరూ..!

ఎమ్మెల్యేను కోరిన జవహర్‌నగర్ కాలనీవాసులు


ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తున్న మహిళలు

మార్కాపురం, జూలై 27: మున్సిపాలిటీలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే అరకొర నీటితో ఇబ్బందులు పడుతున్నామని ఒక డీప్‌బోర్ మంజూరు చేసి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పట్టణంలోని శివాజీనగర్ మహిళలు కోరారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆయన్ను కలిసి సమస్యను వివరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మున్సిపాలిటీకి చెందిన ఎలాంటి డీప్‌బోర్ లేదన్నారు. దీంతో అవస్థలు పడాల్సివస్తోందన్నారు. సాగర్ నీటి సరఫరా లేకపోవడం, ట్యాంకర్ల ద్వారా అరకొరగా నీటిని అందిస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని చెప్పారు. వారి సమస్యను విన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి మున్సిపల్ డీఈ సుభానితో ఫోన్‌లో మాట్లాడారు. తీవ్ర ఇబ్బందులు ఉన్నందున ఆ ప్రాంతంలో అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాక జియాలజిస్టులతో సర్వే చేయించి ఆ ప్రాంతంలో ఎక్కడ నీరు పడుతుందో తెలుసుకుని నూతన డీప్‌బోర్‌కు ప్రతిపాదనలు పంపాలన్నారు. అదే విధంగా దూపాడు వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకు లో నీటి పరిస్థితి గురించి తెలుసుకున్నారు. సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో నీటిని సాగర్ ప్రధాన కాలువ నుంచి పంపింగ్ చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డిని కలిసిన వారిలో విజయలక్ష్మి, గాలెమ్మ, మల్లీశ్వరి, సుజాత, ఫాతిమా తదితరులు ఉన్నారు.

నూతన బస్సులకు ప్రతిపాదించండి

మార్కాపురం, జూలై 27: ప్రజలరవాణా అవసరాల దృష్ట్యా నూతన బస్సులకు ప్రతిపాదనలు పంపాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శనివారం ఏపీ ప్రజారవాణాశాఖ డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులును ఆదేశించారు. శనివారం డీఎం నరసింహులు ఎమ్మెల్యేను కలిసి పలు విషయాలపై చర్చించారు. ప్రధానంగా బస్టాండ్ వద్ద సరిపడినంత ప్లాట్‌ఫామ్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు డీఎం తెలిపారు. రోడ్డువైపుల స్థలం ఉన్నా గుంతలు ఏర్పడి ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రీప్లేస్‌మెంట్ ద్వారా ఒక నూతన ఎక్స్‌ప్రెస్ బస్సు అందుబాటులోకి వచ్చిందన్నారు. అదనపు బస్సులు వస్తే ప్రయాణికుల రద్దీ మేరకు ఆయా రూట్లకు కేటాయిస్తామన్నారు. శాఖకు సంబంధించిన కార్మికుల విషయంలో ఓ అధికారి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. కార్మికులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. బస్టాండ్ వద్ద తూర్పువైపు ఉన్న ఖాళీస్థలం విషయం కూడా ఉన్నతాధికారులతో మాట్లాడుతానన్నారు.

అబ్దుల్‌కలాం అడుగుజాడల్లో యువత నడవాలి


కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

గిద్దలూరు టౌన్, జూలై 27 : దేశానికి విశిష్ఠ సేవలు అందించిన భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలని, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకటరామాంజనేయులు అన్నారు. శనివారం అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాన్ని ఉన్నత స్థానంలో నిలపడానికి అబ్దుల్ కలాం విశేష కృషి చేశారన్నారు. మిసైల్‌మేన్‌గా దేశంలో పేరుతెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి మట్టిమల్ల పుల్లయ్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్‌వలిషఫి, బీజేపీ రాచర్ల మండల అధ్యక్షులు మీనిగ రాజగోపాల్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఎం.రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మునగనూరి రామకృష్ణ, వేమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మార్కాపురం వన్‌టౌన్ : దేశంలో మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా అన్నారు. భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురష్కరించుకుని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో శని వారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ.. డాక్టర్ అబ్దుల్ కలాం గొప్ప ఉపాధ్యాయుడు, అద్భుతమైన ప్రేరేపకులు అన్నారు. ప్రజా జీవి తంలో చెరగని ముద్ర వేసుకున్న ఆయన ఆదర్శాలు, విలువుల నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


రోగులకు పండ్లు అందజేస్తున్న బీజేపీ నాయకులు

కంభం : భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న ఏపీజె.అబ్దుల్‌కలాం జీవితం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి సైమన్ విక్టర్ తెలిపారు. అబ్దుల్‌కలామ్ 9వ వర్ధంతిని పురష్కరించుకుని కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమిళనాడులోని రామేశ్వరంలో పేద కుటుంబంలో పుట్టి బాల్యంలో పేపర్‌బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి చదువుపట్ల ఆసక్తితో పేదరికాన్ని అధిగమించి శాస్త్రవేత్తగా రాణించారన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు మురళీకృష్ణ, శిరీషకుమారి, తిరుమలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాలెం చెరువును పరిశీలించిన అధికారులు


చెరువును సర్వే చేస్తున్న అధికారులు

పొదిలి, జూలై 27 : నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలోని చెరువులో గ్రావెల్‌ను అడ్డదిడ్డంగా తవ్వకాలు జరిపారని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం చెరువును ఇరిగేషన్, మైనింగ్ అధికారులు పరిశీలించారు. చెరువులో పరిమితికి మించి గ్రావెల్ తరలించారని, ఇష్టారీతిన గోతులు తవ్వారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు గ్రామానికి చెందిన కోటేశ్వరరావు తెలిపారు. దీంతో మార్కాపురం మైనింగ్ ఏడీ విష్ణువర్ధనరావు, ఇరిగేషన్ డీఈ, ఏఈలు షాదిక్‌భాష, రవికుమార్‌లు చెరువును సందర్శించారు. చెరువు అంతర్భాగంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఎంతలోతు గుంతలు ఉన్నాయనే దానిపై కొలతలు తీశారు. చెరువు లోపల గోతుల కొలతలు తీసి ఎంతవరకు మట్టిని తవ్వారనే నివేదికన ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. అయితే రైల్వే నిర్మాణం కోసం 2019లో దరఖాస్తు చేసుకున్నారని అందుకు అనుమతులు ఇచ్చి ఉన్నారన్నారు. తద్వారా మైనింగ్‌శాఖకు సీనరేజ్ కింద రూ.34కోట్లు వచ్చినట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. గ్రావెల్‌తీసి ఏళ్లు గడుస్తున్నందున ప్రస్తుతం చెరువు పరిస్థితిపై సర్వే చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా పొదిలి చిన్నచెరువులో కూడా ఇష్టారీతిన ఆక్రమణలు, తవ్వకాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఆచెరువును కూడా మరొకసారి కొలతలు తీసి సర్వేచేసి నివేదిక తయారు చేస్తామన్నారు. అనుమతులు తీసుకున్న దానికంటే రెట్టింపు గ్రావెల్‌ను అడ్డదిడ్డంగా తవ్వకాలు చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా గుంతలు ఏర్పడడంతో ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. పశువులు గుంతలను గుర్తించ లేక ఎన్నోమృతి చెందిన సందర్భాలు ఉన్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈపరిస్థితికి కారణమైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రశాంత్‌కు డాక్టరేట్ ప్రదానం


డాక్టరేట్ అందుకుంటున్న ప్రశాంత్

పొదిలి, జూలై 27 : రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని తన అంబులెన్స్‌లో వేగంగా అతి తక్కువ ఖర్చుతో సమయానికి హాస్పిటల్‌కు తీసుకెళ్లి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన గిద్దలూరు ప్రశాంత్ సేవలను గుర్తించి అమెరికాకు చెందిన హోలీస్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. సికింద్రాబాద్‌లో యూనివర్సిటీశాఖ భవనంలో డైరెక్టర్ బిషప్, డాక్టర్ ఆనంద్‌కుమార్ డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత ప్రశాంత్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ జర్నలిస్ట్ వృత్తిలో ఉన్న క్రమంలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదంలో ఉన్నవారికి ఏదో ఒకటి చేయాలనే ఆలోచన నాలో ఉండడం తన అదృష్టమన్నారు. సోషల్‌మీడియాలో పోస్ట్ చూసి అమెరికా యూనివర్సిటీ తనకు డాక్టరేట్ ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రశాంత్‌ను అభినందించారు.

అబ్దుల్ కలాంకు నివాళి



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పువ్వాడి, తదితరులు

పామూరు, జూలై 27: దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, నిరాంబరడ జీవితం గడిపి అందరికి ఆదర్శంగా నిలిచిన అబ్దుల్ కలాం జీవితం భావితరాలకు ఆదర్శం కావాలని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.

కార్యక్రమంలో యారవ శ్రీను, ఎం.హుసేన్‌రావుయాదవ్, బొల్లా నరసింహారావు, అమీర్‌బాబు, డీవీ మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అక్కంపేటలో ప్రారంభమైన కొలుపులు

పామూరు, జూలై 27: మండలంలోని బోడవాడ పంచాయతి అక్కంపేట గ్రామంలో శ్రీ నాగరప్పమ్మ తల్లి కొలుపులు శనివారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే కొలుపుల్లో భాగంగా తొలిరోజు శనివారం సింగరాయకొండ సముద్ర తీరంలో నాగరప్పమ్మ తల్లికి పొంగళ్లను, గంగమ్మకు చీరసారెను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నట్లు సర్పంచ్ దాసరి మాలకొండయ్య, దాసరి రత్తయ్య, దొడ్డా కోటిలింగం, మల్లికార్జున తెలిపారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

పామూరు, జూలై 27: కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో జనని చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు ఏఎంసీ వైస్‌చైర్మన్ దరిశి రాము రూ.25 వేల నగదును ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి శనివారం అందజేశారు. పేదలకు రూ.5 లకే రుచికరమైన భోజనం అందజేస్తున్న జననీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను రాము అభినందించారు. కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ నివారణకు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

పామూరు, జూలై 27: పట్టణంలో లోవోల్టేజీ నివారణ కోసం పలుచోట్ల నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేసినట్లు ఏడీఈ టి.శ్రీకాంత్, ఏఈ షేక్ జిలానిబాషా తెలిపారు. పట్టణంలో విద్యుత్ లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఉగ్ర సూచించారు. ఆయన ఆదేశాల్లో భాగంగా పాత తహసీల్దార్ కార్యాలయం, డీవీ పార్క్, అంకాలమ్మవీధి, తదితర ప్రాంతాల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

కార్యకర్తల క్షేమమే జనసేన లక్ష్యం

పామూరు, జూలై 27: కార్యకర్తల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ తెలిపారు. శనివారం పట్టణంలో జనసేన 4వ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ట్యాక్సీ స్టాండ్‌లో డ్రైవర్లకు జనసేన సిద్ధాంతాలను తెలియపరిచి సభ్యత్వాలు చేర్పించారు. కార్యక్రమంలో షేక్ సందానిబాషా, తదితరులు పాల్గొన్నారు.

రుచికర భోజనాన్ని అందించాలి

సీఎస్‌పురం(పామూరు), జూలై 27: రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు ఉచితంగా విద్యా కిట్లు అందజేస్తుందని ఎంఈవో ఆర్. కొండారెడ్డి తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు శనివారం ఉచితంగా విద్యా కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులతో పలురకాల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

మురుగునీటిలో కుళాయి

తాళ్లూరు, జూలై 27: మండలంలోని లింగాలపాడు గ్రామంలో మంచినీటి ట్యాంక్‌చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. మురుగుకాలువ నీరు ట్యాంక్‌ను ఆనుకుని ప్రవహిస్తుంది. గ్రామస్థులు ట్యాంక్‌వద్ద గల కుళాయి నుంచి నీరు పట్టుకునేందుకు మురుగు నీటిలో బిందెలు పెట్టుకుని పట్టు కోవాల్సి వస్తుంది. దీంతో గ్రామస్థులు కుళాయికి పైపు వేసుకుని నీరు పట్టుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంక్ చుట్టూ దట్టంగా చెట్లు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి మంచినీటి ట్యాంక్‌చుట్టూ ఉన్న మురుగు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తిరుమలకు పాదయాత్ర



తిరుమలకు బయలుదేరిన టీడీపీ శ్రేణులు

పీసీపల్లి, జూలై 27: గుంటూరులో పత్తి వ్యాపారంతో పాటు ముఠా పనులు చేసుకుంటున్న పీసీపల్లి మండలం గుదేవారిపాలెంకు చెందిన పలువురు తిరుమలకు కాలినడకన బయలుదేరారు. కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్రనరసింహారెడ్డి విజయం సాధించడంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాలినడకన తిరుమలకు వస్తామని ఎన్నికలకు ముందు వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నారు. మొక్కు చెల్లించుకునేందుకు గుంటూరు నుంచి కాలినడకన బయలుదేరిన టీడీపీ శ్రేణులు శనివారం శింగరాయకొండకు చేరుకున్నారు. వీరితో పాటు మరోబృందం శనివారం మండలంలోని గుదేవారిపాలెం నుంచి పాలేటిగంగ, అగ్రహారం మీదుగా కాలినడకన శింగరాయకొండకు చేరుకున్నారు. అక్కడ నుంచి అందరూ కలిసి కాలినడకయాత్ర సాగించారు. తిరుమలకు బయలుదేరిన శ్రేణులకు టీడీపీ మండల నాయకులు వీరపనేని పెద్దన్న, పువ్వాడి నాగరాజు, ములకా నాగేశ్వరరావు, నానిబాబు, గుదేవారిపాలెం సర్పంచ్ శాంసన్‌లు అవసరమైన వస్తువులను అందజేశారు.

వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో దారపనేని పూజలు

పామూరు, జూలై 27: రామాపురం గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వస్వామి దేవస్థానంలో శనివారం ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన నిర్వాహకులు పి.సూర్యనారాయణ స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచ్ పార్టీలో చేరిక



గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ ఎంపీటీసీలు

దర్శి, జూలై 27: టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలంలో ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు, ఒక సర్పంచ్ శనివారం టీడీపీలో చేరారు. గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో ముండ్లమూరు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు, ఉమామహేశ్వరపురం అగ్రహారం ఎంపీటీసీ వేముల పద్మ, నూజెండ్లపల్లి ఎంపీటీసీ తేలుకుంట్ల బ్రహ్మం, పసుపుగల్లు ఎంపీటీసీ దాసరి పెద్దఅంజయ్య, పూరిమిట్ల ఎంపీటీసీ చింతలపల్లి వెంకటేశ్వరరావు, పులిపాడు ఎంపీటీసీ డి.తులసీభాయ్, భీమవరం ఎంపీటీసీ కీర్తిపాటి పూర్ణచంద్రరావు, పసుపుగల్లు సర్పంచ్ వరగాని బాలసుందరరావు, పులిపాడు తండా మాజీ సర్పంచ్ రామానాయక్‌లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. డాక్టర్ లక్ష్మి వారికి టీడీపీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 30మంది వైసీసీ కార్యకర్తలు పార్టీలో చేరారు.

ఈసందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు టీడీపీలో చేరటం శుభపరిణామమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలను చూసి రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే విశ్వాసంతో టీడీపీలో చేరినట్లు వైసీపీ ఎంపీటీసీలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులుడాక్టర్ కడియాల లలిత్‌సాగర్, కడియాల రమేష్, ఆపార్టీ ముండ్లమూరు మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్ళూరు మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, వరగాని పౌలు, కె.నా గరాజు, బేతపూడి రామారావు, నిడమానూరి శ్రీనివాసరావు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి భారీ షాక్

ముండ్లమూరులో పలువురు టీడీపీలో చేరిక

ముండ్లమూరు, జూలై 27: ముండ్లమూరు మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆపార్టీకి చెందిన ఆరుగురు ఎంపీటీసీలు శనివారం సాయంత్రం టీడీపీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలితసాగర్‌ల సమక్షంలో పార్టీలో చేరారు. వీరు కాకుండా పసుపుగల్లు సర్పంచ్ వరగాని బాలసుందరరావు, పులిపాడు మాజీ సర్పంచ్ వడితే రామానాయక్, రిటైర్డు ఎంఈవో రామ్‌సింగ్, తమ అనుచరులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఆయన అనుచరులు కంగుతిన్నారు. మండలంలో మొత్తం 16 ఎంపీటీసీలు ఉండగా వైసీపీకి 11 స్థానాలు గెలుచుకొని ఎంపీపీ పదవిని కైవసం చేసుకుంది. టీడీపీ నాలుగు స్థానాల్లో, బీజేపీ ఒక స్థానంలో గెలిచింది. దీంతో మండల అధ్యక్ష పదవితో పాటు రెండు ఉపాధ్యక్ష పదవులు వైసీపీ వశమయ్యాయి. టీడీపీలోకి ఎంపీటీసీలు రావటానికి మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువ నాయకుడు కీలకంగా వ్యవహరించారు.

మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగేనా..

మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపీపీ సుంకర సునీత అధ్యక్షతన జరగనుంది. అయితే, వైసీపీకి చెందిన ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు శనివారం టీడీపీలో చేరారు. దీంతో వైసీపీ బలం ఆరుకు పడిపోగా, టీడీపీ బలం పదికి చేరింది. మండలానికి మంజూరైన నిధుల పంపకాలలో మెజార్టీ సభ్యుల ఆమోదం పొందల్సి ఉంది. దీంతో మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగేనా? అని అటు ఎంపీటీసీ సభ్యులు, ఇటు అధికారుల్లో టెన్షన్ మొదలైంది.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



దొనకొండ: పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

దొనకొండ, జూలై 27: పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా సర్వశిక్షా అభియాన్ ఏఎంవో రమేష్ తెలిపారు. శనివారం దొనకొండ జడ్పీ పాఠశాలలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు ప్రకృతిపై ప్రాధాన్యతను తెలిపేందుకే ప్రభుత్వం మొక్కలునాటే కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు దాతల సహకారంతో సమకూర్చిన మామిడి, జామ, నేరేడు తదితర పండ్ల మొక్కలతో పాటు నీడనిచ్చే మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. కార్యక్రమంలో ఎంఈవోలు సాంబశివరావు, షేక్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరులో.. తాళ్లూరు, జూలై 27: ప్రతి విద్యార్థి తమ వంతుగా మొక్కను నాటి పెంచాల్సిన బాధ్యత తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య అన్నారు. 'శిక్షాసప్తాహ్' కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కు ప్రాధాన్యత నిస్తూ వెలుగువారిపాలెం ఎంపీపీ (ఏఏ) పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో మొక్కలు పెరిగితే చల్లని వాతావరణంతో పరిసరాలు అహ్లాదకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పోలంరెడ్డి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

దర్శి, జూలై 27: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్. కిరణ్‌కుమారి పేర్కొన్నారు. శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా జనార్దన్‌రెడ్డి, కృష్ణారావు, ఎస్.తిరుపతిరావు, రెడ్డినాయక్, రంగయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పామూరులో.. పామూరు, జూలై 27: వాతావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన తెలిపారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు పలురకాల మొక్కలను నాటారు. ఈసందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్‌కలాం చిత్రటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వామ్మో..వానరాలు!

- గుంపులుగా ఇళ్లల్లోకి చేరి హల్‌చల్
- కోతుల బెడదతో ప్రజలు బెంబేలు
- దాడిచేస్తున్నాయని ఆందోళన



పీసీపల్లిలో ఇళ్లపై ఉన్న కోతులు

పీసీపల్లి, జూలై 27: మండలంలో కోతుల బెడదతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వానరాలు చేసే స్వైరవిహారానికి ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు బయపడుతున్నారు. ఏవైపు నుంచి వస్తాయో, ఎలా వస్తాయో, ఎవరిపైన దాడి చేస్తాయోనని ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదు కానీ పీసీపల్లి, కమ్మవారిపల్లి, బుడ్డారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో సుమారు 400కు పైగా కోతులు సంచరిస్తున్నాయి. ఇళ్లల్లోకి చొరబడి ఆహార పదార్థాలను, వంట పాత్రలను ధ్వంసం చేస్తున్నాయి.వాటిని తరిమికొట్టేందుకు వెళ్లిన ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. కోతుల దాడిలో గతంలో పలువురు గాయపడిన సంఘటనలు జరిగాయి. మూకుమ్మడిగా ఇళ్లల్లోకి వచ్చి ఇంట్లోని వస్తువులను చెల్లాచెదురు చేస్తున్నాయి. కొన్ని వస్తువులను ఎత్తుకెళ్లిపోతున్నాయి. కళ్ల ముందే విలువైన వస్తువులను ఎత్తుకెళ్తున్నా, వాటిని పాడుచేస్తున్నా ఏమీ చేయలేక ప్రజలు చూస్తూ ఉండిపోతున్నారు. ఇళ్లపైకి ఎక్కి పెంకులు, రేకులు ధ్వంసం చేస్తున్నాయి.పంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కోతుల బెడద నుంచి కాపాడాలి

- వేమూరి తిరుపతయ్య, కమ్మవారిపల్లి



కోతుల బెడద రోజురోజుకూ పెరిగిపోతుంది.నిత్యం బయాందోళనకు గురవుతున్నాం. ఇళ్లల్లోకి ప్రవేశించి విలువైన వస్తువులను ధ్వంసం చేస్తు న్నాయి.అధికారులు స్పందించి కోతులను తరిమివేయాలి.

తరిమేందుకు వెళ్లేవారిపై దాడులు చేస్తున్నాయి

- కె.అప్పిరెడ్డి, బుడ్డారెడ్డిపల్లి



ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదు.వందల కోతులు గ్రామంలోకి వ చ్చేస్తున్నాయి. ఇళ్లల్లోకి ప్రవేశించి అందిన వస్తువులను ఎత్తుకెళ్లిపోతు న్నాయి. వస్తువులను కాపాడుకుందామని కోతులను తరిమేందుకు ప్రయ త్నిస్తే తమపై దాడులు చేస్తున్నాయి.కోతులను పట్టుకుని అడివిలో వదిలి పెట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

మైలుచర్ల అభివృద్ధికి కృషి: ఆర్డీవో



మైలుచర్ల గ్రామాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో జాన్‌ఇర్విన్

సీఎస్‌పురం(పామూరు), జూలై 27: సీఎస్‌పురం మండలం మైలుచర్ల గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. శనివారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా పురాతన కాలంలో రాతికట్ట డంతో నిర్మించిన బావిని పరిశీలించారు. అద్భుత నైపుణ్యంతో కట్టిన ఈ బావిని పర్యాటకంగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు నివేదిక తయారుచేసి ఉన్నాతాధికారులకు అందజేస్తామని చెప్పారు. గ్రామంలో పాఠశాల కోసం కలెక్టర్‌కు నివేదిక అందజేసి ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. స్పెషల్ కేటగిరి కింద రేషన్‌షాపు, త్రిఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయిలు ఏర్పాటుచేస్తామన్నారు.

కార్యక్రమంలో తహసీల్దార్ నాగుల్‌మీరా, రాష్ట్ర మానవహక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గౌస్‌బాషా, చాంద్‌బాషా, వీఆర్వోలు పాల్గొన్నారు.



దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు

కనిగిరి, జూలై 27: పట్టణంలోని వివిధ పురుగుమందుల దుకాణాల్లో వ్యవసాయ శాఖాధికారులు బాలాజీనాయక్, గిద్దలూరు అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో పట్టణంలోని రామాలయం వీధిలోని దుకాణంలో విత్తనాల నిల్వలు, వ్యత్యాసాలు, స్టాకు రిజిస్టరులో నిల్వలకు, భౌతిక నిల్వలకు వ్యత్యాసాలు ఉన్నాయి. కొనుగోలు రశీదులను కూడా రైతులకు ఇవ్వకుండా ఉన్నట్లు గుర్తించారు. సజ్జలు, కందులు, మినుములు, వరి విత్తనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఏవో జ్యోష్ణాదేవి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలు సక్రమంగా నిర్వహించాలి

ముండ్లమూరు, జూలై 27: మండలంలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభలు సక్రమంగా నిర్వహించాలని విజిలెన్స్ అధికారి ఝాన్సీరాణి అన్నారు. శనివారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కేటాయించిన సిబ్బంది గ్రామాలకు వెళ్ళి సజావుగా విచారణ చేపట్టి గ్రామ సభలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. అక్రమాలు జరిగితే వాస్తవాలను రికార్డుల్లో పొందుపరచాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో జనార్దన్, ఏపీవోలు నాగరాజు, కొండయ్య, ఎస్ఆర్‌పీ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ప్రసాద్‌రెడ్డి

తాళ్లూరు, జూలై 27: కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డిని బొద్దికూరపాడుకు చెందిన ఏపీ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ప్రసాద్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

కనిగిరి, జూలై 27: భరతజాతి గర్వించదగ్గ మహామనిషి అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలని జేవీవీ నాయకుడు గయాజ్ అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతిగా ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో తాతపూడి బ్రాక్, యస్థానిబాషా, బడేబాయి, ఉంగరాలబాషా, బ్రాక్, కొండయ్య, న్యాయవాది చప్పరం వాసు పాల్గొన్నారు.


నారాయణస్వామి ఆరాధనకు బందోబస్తు

సీఎస్‌పురం(పామూరు), జూలై 27: సీఎస్‌పురం మండలం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం జరిగే ఆరాధన మహోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు సీఐ ఎం.రామానాయక్ తెలిపారు. దేవస్థాన ప్రాంగణం, ఆర్చి సెంటర్‌లో పోలీస్ బందోబస్తు గురించి శనివారం ఆలయ సిబ్బందితో చర్చించారు.



వైసీపీ హయాంలో ఇసుకను బంగారంగా మార్చి బొక్కేశారు. ఇసుక పాలసీల పేరుతో నిర్మాణదారులకు చుక్కలు చూపారు. భవన నిర్మాణ కూలీలకు పనులు లేకుండా చేశారు. పాలకులేమో రూ.కోట్లు కొట్టేశారు. ఇసుక అక్రమాలకు చెక్ చెప్తూ.. అందరికీ అందుబాటులోకి తెస్తూ.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేలా.. కూలీల ఉపాధికి ఢోకా లేకుండా.. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వ పాలసీ ప్రకారం ఎక్కడా కూడా ఇసుక సరఫరా జరగడం లేదని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియజేస్తున్నాయి. గతంలో ఏవిధంగా అయితే వసూలు చేశారో ఆ ప్రకారంగానే ప్రస్తుతం కూడా ఇసుకను అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ ఉచిత ఇసుకతో బ్రోకర్లు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ, నియంత్రణ లేకపోవడంతో ఉచిత ఇసుక లబ్ధి నిర్మాణదారులకు అందడంలేదని తెలుస్తోంది. స్టాక్ యార్డుల్లో కూడా బ్రోకర్ల హవానే కొనసాగుతోంది. దీంతో ఉచిత ఇసుక కోసం వెళ్లిన సామాన్యులకు సక్రమంగా అందడంలేదని సమాచారం. అధికా రులు కూడా బ్రోకర్లకు సహకరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. ఈ క్రమంలో నిర్మాణదారులు ఇసుక రూపంలో దోపిడీకి గురవడం పరిపాటిగా మారింది. అధికారులు కలగ చేసుకొని ఉచిత ఇసుక విధానం సక్రమంగా జరిగేటట్లు చూడాలని పలువురు కోరుతున్నారు.

బ్రోకర్లకే.. ఉచితం




పిట్టలవానిపాలెం మండలంలో ట్రాక్టర్లలో తరలిపోతున్న ఇసుక

ప్రభుత్వం మారినా ఆగని దందా

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వైసీపీ ఇసుక పాలసీని రద్దు చేస్తూ చంద్రబాబు ఉచిత ఇసుకను ప్రవేశపెట్టారు. అయినా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట పడలేదు. ఐదేళ్లు ఇష్టారీతిన అక్రమాలకు పాల్పడిన ఇసుకాసురులు కొత్త ప్రభుత్వంలోనూ ఇసుక దందా కొనసాగి స్తున్నారు. దీంతో ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వస్తు న్నాయి. బినామీ పేర్లతో ఉచిత ఇసుకను బ్లాక్ చేసి గతంలోలానే విక్రయి స్తున్నారు. ఇదిలా ఉంటే చాలా చోట్ల ఇంకా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో గత ప్రభుత్వంలో ఇసుక మాఫియాను నడిపించిన నేతలే నేటికీ అదే రీతిలో దందా నడిపించడం గమనార్హం.

- వినియోగదారులకు అందని ఉచిత ఇసుక
- డంపింగ్ యార్డుల వద్ద బ్రోకర్లదే హడావుడి
- అధికారుల నిర్లక్ష్యం.. ప్రభుత్వ పాలసీ అభాసుపాలు
- యథావిధిగానే దోపిడీకి గురవుతున్న నిర్మాణ దారులు
- పలు ప్రాంతాల్లో వైసీపీ నేతల అనుచరుల దందా
- స్టాక్ యార్డుల వద్ద వారికి సహకరిస్తున్న అధికారులు

బాపట్ల, అచ్చంపేట, తుళ్లూరు, అమరావతి, కొల్లిపర/ బాపట్ల (ఆంధ్రజ్యోతి), జూలై 27: ఇసుకను ఉచితంగా అందిస్తున్నాం. నిర్దేశించిన ప్రకారమే లోడింగ్, రవాణా చార్జీలు వసూలు చేయాలి. గత ప్రభుత్వంలో జరిగినట్లు అక్రమాలు జరగడానికి వీల్లేదు. వినియోగదారులు దోపిడీకి గురి కాకూడదు. ప్రజాప్రతినిధులు, వారి బంధువులు, అనుచరులు ఇసుక విషయంలో జోక్యం వద్దు.. ప్రభుత్వానికి అప్రతిష్ఠ రాకూడదు. సామాన్యులకు ఉచిత ఇసుక అందాలి. నిర్మాణదారులకు లబ్ధి చేకూరాలి. కూలీలకు పుష్కలంగా పనులు ఉండాలి.. అని ముఖ్యమంత్రి చంద్ర బాబు చెప్తున్నారు. అయితే ఎక్కడా కూడా చంద్రబాబు చెప్పినట్లు జరగడంలేదు. ఉచిత ఇసుకలో అక్రమాలు జరగకుండా ప్రభుత్వం నిబంధనలు విధించింది. అయితే ఆ ప్రకారం డంపింగ్ యార్డుల వద్ద ఇసుక లోడింగ్ కానీ, రవాణా కానీ జరగడంలేదు. డంపింగ్ యార్డుల వద్ద ఇసు క బ్రోకర్లదే రాజ్యమన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక పాలసీ అభాసు పాలవుతుంది. కొందరు బ్రోకర్లు నిర్దేశించిన ప్రకారమే లోడింగ్, రవాణా జరుగుతుంది.


అమరావతి: వైకుంఠపురం రీచ్‌లో ఇసుక లోడింగ్ చేస్తున్న దృశ్యం

వందలాది లారీల ద్వారా కొందరు జేబులు నింపుకుంటున్నారు.

బుసక ముసుగులో ఇసుక

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో బుసక ముసుగులో ఇసుకను పెద్దఎత్తున తరలిస్తున్నారు. తాను అధికారపార్టీ నాయకుడ్ని అడ్డుకునే వారెవరంటూ ఓ నేత చెలరేగిపోతున్నాడు. కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలించారు. ప్రభుత్వం మారినా వైసీపీ ద్వితీయశ్రేణి నేతల కనుసన్నల్లో వెస్ట్ బాపట్ల మహాత్మా


వెస్ట్‌బాపట్ల పరిధిలోని మహాత్మాజీపురంలో నిల్వచేసిన ఇసుక దిబ్బలు

జీపురం శివారుల్లో రాత్రిపూట ఇసుక తరలి పోతోంది. దరివాద కొత్తపాలెం వైసీపీ నాయకులు కూడా ఇసుక దందాలో ఇంకా కీలకంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. బాపట్ల, చీరాల మండలాల సరిహద్దుల్లోని అడవి గ్రామ పంచాయతీ పరిధి ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ వద్ద బుసక పేరిట తవ్వి లే అవుట్లలో మెరకలకు ఉపయోగిస్తున్నారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో పొలాలను సైతం తవ్వి తరలిస్తున్నారు. కొన్నిచోట్ల కాల్వకట్టలను సైతం తవ్వేస్తున్నారు. బాపట్లకి చెందిన ఓ వైసీపీ నేత బినామీల ద్వారా ఉచిత ఇసుకను అక్రమంగా తెప్పించుకుని అధిక ధరకు విక్రయిస్తుండగా ఇటీవల అధికారులు దాడులు చేశారు. ఇసుక దందాలో బాపట్ల రూరల్ పరిధిలోని ఓ వైసీపీ నేతే ఇప్పుడు కూడా కీలకంగా ఉంటున్నాడు. ఇతడికి అధికారపార్టీలోని ద్వితీయశ్రేణి నేతల్లో కొందరు సహకరిస్తున్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం, గణపవరం పరిసరప్రాంతాల్లో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. నల్లమోతువారిపాలెంలో జాతీయ రహదారి పక్కనే రెండు ఎకరాల భూమిని 8 అడుగుల ఎత్తున ఇసుకతో మెరక చేసి చుట్టూ ప్రహరీ కట్టి రియల్ఎస్టేట్ వ్యాపారానికి సిద్ధమయ్యారు. హైవేపై రాకపోకలు సాగించే అధికారులకు ఇది కనిపించకపోవడం విచిత్రం. పిట్టలవానిపాలెం మండలం చందోలు, రెడ్డిపాలెం, జీఎస్‌పాలెం, అల్లూరు పరిసరప్రాంతాల్లో ఇసుక అక్రమ విక్రయాలు జరుగుతున్నాయి. ఇసుకతోపాటు నల్లమట్టిని కూడా తరలిస్తున్నారు. చీరాల మండలం దేవినూతల గ్రామం నుంచి ఇసుకను తరలిస్తూ ఓ దళారి యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నాడు. బాపట్ల పరిసరప్రాంతాల్లో స్థలాల మెరక చేయాలంటే కాంట్రాక్ట్ తీసుకుని జేబులు నింపుకుంటున్నాడు. గత వైసీపీ పాలనలో ఇష్టానుసారంగా ఇసుక విక్రయాలు జరిపిన ఇతడే ప్రస్తుతం ఉన్న పాలకులను ప్రసన్నం చేసుకుని ఇసుక వ్యాపారం జోరుగా సాగిస్తున్నాడు.

- అచ్చంపేట మండలం కోనూరులో యార్డులో దూర ప్రాంతాల నుంచి వచ్చిన లారీలకు సకాలంలో లోడింగ్ జరగడం లేదు. ఆలస్యంగా వచ్చిన లారీలకు బ్రోకర్లు ముందుగా స్లిప్పులు రాయించి లోడు చేయిస్తున్నారు. ఈ విషయంలో రెండు రోజుల క్రితం గొడవలు కూడా చోటు చేసుకున్నాయి. ఓ పార్టీకి చెందిన నాయకులు బెదిరించి ఇసుక తీసుకెళ్తున్నారని తెలిసింది.
- తుళ్లూరు మండలం లింగాయపాలెం స్టాక్ పాయింట్‌లో స్థానికత పేరుతో ఓ వైసీపీ నేత అనుచరుల హవా సాగుతుంది. అడ్డదారులలో వచ్చి వాహనాలను ముందు సీరియల్‌లో పెట్టి లోడింగ్ స్లిప్‌లు ఇవ్వాలని దౌర్జన్యం చేస్తున్నారు. గతంలో ఇసుక దందాలు చేసిన ఉద్దండ్రాయునిపాలెంలో వైసీపీ మాజీ ప్రజాప్రతినిధి అనుచరులు ఇప్పుడు కూడా వాహనాల్లో వచ్చి బెదిరించి టోకెన్లు తీసుకుని ఇసుకను తరలించుకుపోతున్నారు.
- కొల్లిపర ఇసుక స్టాక్ పాయింట్‌లో గందరగోళం కొన సాగుతోంది. నాయకులు తమకు ఇష్టం వచ్చిన వారికి టోకెన్లు ఇస్తున్నట్లు ఇసుక కోసం వచ్చిన వాహనదారులు శుక్రవారం తనిఖీలకు వచ్చిన జేసీ భార్గవ్ తేజ ఎదుటే వాపోయారు. ఉచిత ఇసుక విధానం బాగున్నా స్టాక్ పాయింట్లలో నాయకులు, బినామీల కారణంగా సక్రమంగా అమలు కావడం లేదన్నారు.
- అమరావతి మండలం వైకుంఠపురం రీచ్‌లో నేతల బంధువులు, వారి అనుచరులు ఇసుక లోడింగ్‌కు వాహనాలు రాకముందే వేర్వేరు ఆధార్ నెంబర్లతో బుక్ చేసుకుంటున్నారు. అదనంగా రూ.వెయ్యి ఇచ్చిన వారికి ఇసుకను విక్రయిస్తున్నారు. ఇలా కొనుగోలు చేసి గుంటూరుకు తీసుకెళ్లిన ఇసుకను రూ.16 వేల వరకు విక్రయిస్తున్నారు. 20 టన్నుల ఇసుక గుంటూరుకు 12 వేలకు చేర్చాల్సి ఉండగా వాహన యజమానులు అధికంగా వసూలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వచ్చిన వాహనాలు సరియైన సమయంలో లోడింగ్ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ హయాంలో ఇసుక మాఫియాలో పాలుపంచుకున్న వారు ప్రస్తుతం పార్టీ మారి రీచ్‌ల్లో తిష్ఠ వేసి ఇసుక దందా కొనసాగిస్తున్నారు.


కొల్లిపర ఇసుక స్టాక్ పాయింట్‌లో శుక్రవారం లోడింగ్ చేసే విధానాన్ని పరిశీలిస్తున్న జేసీ భార్గవ్‌తేజ


అచ్చంపేట: కోనూరులో ఇసుక డంపింగ్ యార్డులో లారీలకు లోడు చేస్తున్న దృశ్యం

టెక్స్‌టైల్ పార్కా.. చేనేత పార్కా..?


ముళ్లచెట్లతో మూసుకుపోయిన చేనేత పార్కు స్థలం

- చీరాలలో దేనిని ఏర్పాటు చేస్తారో?
- 2005లో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- టెక్స్‌టైల్‌తో మరో సిరిసిల్లేనంటున్న చేనేతలు
- చేనేత పార్కుకు రూ.9 కోట్లతో ప్రతిపాదనలు
- చేనేత దినోత్సవం నాటికి కార్యాచరణకు రూపువచ్చేనా..

చీరాల, జూలై 27: చేనేతల ఖిల్లా చీరాల. రెండున్నర దశాబ్దాల క్రితం చీరాల నియోజకవర్గంలో సుమారు 25 వేల మగ్గాలు ఉండేవి. ఈపురుపాలెం నుంచి పందిళ్లపల్లి వరకు చేనేత మగ్గాల లయబద్ధ చప్పుళ్లు శ్రావ్యంగా వినిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 8,700 కు పడిపోయింది. అంటే చేనేత రంగం ఎంత సంక్షోభంలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో సుమారు రెండు దశాబ్దాలుగా ఇక్కడ నేతన్నలను ఆదుకునే విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చీరాల చేనేతల సంక్షేమం తెరపైకి వచ్చింది. అయితే ఎప్పటి నుంచో ఊరిస్తూ వస్తోన్న చేనేత పార్కు.. లేదా టెక్స్‌టైల్ పార్కు ఏది చీరాలలో ఏర్పాటు అవుతుందా అన్న చర్చ జరుగుతుంది. గత కొంతకాలంగా నాయకులు పదే, పదే టెక్స్‌టైల్ పార్కు తెస్తామని ప్రకటిస్తున్నారు. అయితే 2005లో అప్పటి రాష్ట్ర మంత్రి కొణిజేటి రోశయ్య టెక్స్‌టైల్ పార్కుకు వేటపాలెం మండలం నాయినిపల్లి పరిధిలో శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత చేనేత రంగానికి చెందిన కొందరు టెక్స్‌టైల్ పార్కుతో సాధారణ చేనేత కార్మికులకు నష్టం చేకూరుతుందని చెప్పడంతో దానిని చేనేత పార్కు(హ్యాండ్లూమ్ పార్కు)గా మార్చారు. అయితే పాలకులు పదే, పదే చెప్తున్న టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం జరిగితే చీరాల కూడా మరో సిరిసిల్లగా మారుతుందన్న చేనేత వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హ్యాండ్లూమ్ పార్కుతోనే అందరికి ప్రయోజనం చేకూరుతుందంటున్నారు.

వ్యత్యాసం ఇదీ..

టెక్స్‌టైల్ మార్కు అంటే పవర్‌లూమ్స్, మరమగ్గాలు వస్తాయి. చేతి వృత్తి నామమాత్రంగానే ఉంటుంది. దీంతో సగటు చేనేత కార్మికులకు పని దొరకటం గగనం అవుతుంది. అదే హ్యాండ్లూమ్ పార్కు అయితే చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతాయి. ఇప్పటికే చేనేత కార్మికులు తాము నేసిన వస్త్రాలను విక్రయించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. పవర్‌లూమ్ వస్త్రాలు చేనేత వస్త్రాలుగా చెలామణి కావడం ఇందుకు కారణం. ఇక టెక్స్‌టైల్ పార్కు ఏర్పడితే పవర్‌లూమ్‌లతో తయారీ అధికారికంగా జరుగుతుంది. సిరిసిల్లలో పవర్‌లూమ్స్ తాకిడి సగటు చేనేత కార్మికుల భృతికి భగ్నం కలిగింది. ఆకలి కేకలతో ఆత్మహత్యలు పరంపర కొనసాగింది.

ఆత్మహత్య.. ఆందోళనలు

2005లో చీరాల మండలం పరిధిలో అవ్వారు సుబ్బారావు, మహాలక్ష్మమ్మ అనే దంప తులు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పలువురు చేనేత కార్మిక ప్రతినిధులు పోరాటాలు, అభ్యంతాల క్రమంలో టెక్స్‌టైల్ పార్కును, హ్యాండ్లూమ్ పార్కుగా మార్చారు. అయితే ప్రస్తుతం టెక్స్‌టైల్ పార్కు పేరును పాలకులు పదే, పదే ఉచ్చరించడంతో నేతన్నలు సందిగ్ధంలో పడుతున్నారు. వీరు పొరపాటున టెక్స్‌టైల్ పార్కు అని చెప్తున్నారా..? లేక నిజంగా టెక్స్‌టైల్ పార్కునే నిర్మాణం చేస్తారా అని చర్చించుకుంటున్నారు. హ్యాండ్లూమ్ పార్కుకు సంబంధించి ఎంఎస్ఎంఈ(మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజస్) క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద రూ.9 కోట్లు అంచనాతో డీపీఆర్ తయారుచేసిన అధికారులు ప్రభుత్వానికి పంపారు. పార్కు నిర్మాణానికి గతంలో 50 ఎకరాలు కేటాయించగా ప్రస్తుతం 26.81 ఎకరాలు మాత్రమే మిగిలి ఉంది. పార్కు అంచనా విలువ రూ.769.63 లక్షలు కాగా అందులో కేంద్రం వాటా రూ.618.96 లక్షలు, రాష్ట్రం వాటా రూ.150.67 లక్షలు. ఈ నేపథ్యంలో తొలి విడత రూ.172.75 లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో సదరు పార్కులో ప్లాట్లు కేటాయింపునకు సంబంధించి అడ్వాన్సుగా లబ్ధిదారుల సుమారు 150 మంది రూ.10 వేలు చొప్పున ధరావత్తు చెల్లించారు. ఆ తర్వాత కాలయాపన జరుగుతుండటంతో ఆ సొమ్మును కొందరు వెనక్కు తీసుకోగా ఇంకా కొందరి మొత్తాలు డిపార్ట్‌మెంట్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే నిధుల దుర్వినియోగంతో అప్పటి ఏడీ సత్యన్నారాయణరాజును ఉద్యోగం నుంచి తొలగించారు.


టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి అప్పటి మంత్రి రోశయ్య చేతుల మీదుగా వేసిన శిలాఫలకం

తీరంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు


సముద్ర తీరంలో గజ ఈతగాళ్ళకు సూచనలు చేస్తున్న డీఎస్పీ మురళీ కృష్ణ

బాపట్ల, జూలై 27: జిల్లాలోని సూర్యలంక సముద్రతీరంతో పాటు ఓడరేవు, రామాపురం బీచ్‌ల వద్ద పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి సూర్యలంక సముద్రతీరంలో తీసుకుంటున్న చర్యలను శనివారం డీఎస్పీ సి.హెచ్ మురళీకృష్ణ పరిశీలించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తీరంలోని బీచ్‌లకు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగినవిధంగా భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యాటకులు ప్రమాదాలకు గురైతే రక్షించడానికి గజ ఈతగాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. సముద్రంలో నిర్దిష్ట లోతు వరకు మాత్రమే పర్యాటకులను అనుమతించాలన్నారు. ఆ ప్రాంతంలో ఎరుపు రంగు జెండాలను ఏర్పాటు చేసి వాటిని దాటకుండా చూడాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది, మెరైన్ సిబ్బంది తీరంలో అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. మద్యం తాగి సముద్రంలోకి దిగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆకతాయిలు పర్యాటకులను ఇబ్బంది పెడితే వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు ఔట్‌పోస్ట్, వాచ్‌టవర్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీహరి, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

వసూళ్ల దందాపై ఆరా

- జిల్లా కేంద్రంలో చక్కర్లు కొడుతున్న సదరు అధికారి

అద్దంకి, జూలై 27: విచ్చలవిడిగా వసూళ్ల దందాపై పోలీస్ అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వసూళ్ల దందాపై శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో సదరు అధికారి షాక్‌కు గురైనట్లు తెలిసింది. హుటాహుటినా జిల్లా కేంద్రానికి చేరి ఉన్నతాధికారుల చర్యల నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. సదరు అధికారి వసూళ్ల దందాపై జిల్లా పోలీస్ అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. సమగ్ర సమచారాన్ని తెప్పించుకునే పనిలో అధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో గ్రానైట్ అక్రమ రవాణాదారులు మాత్రం ఉలిక్కిపడి ఇప్పటికే లక్షల రూపాయలు పోలీ స్ అధికారికి ముట్టజెప్పి ఉన్నామని, బదిలీ అయితే ముట్టజెప్పిన లక్షలు గోవిందా అయినట్లేనని ఆందోళనలో ఉన్నారు.



డీజీపీతో ఎస్పీ తుషార్ డూడీ

ఆంధ్రప్రదేశ్ డీజీపీ సి.హెచ్ ద్వారకా తిరుమలరావును జిల్లా ఎస్పీ తుషార్ డూడీ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్‌లో కలిసి పూల మొక్క అందజేశారు.
- బాపట్ల

నల్లమడ ఆధునీకరించి గుంటూరు చానల్ పొడిగించేందుకు కృషి

- రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

బాపట్ల, జూలై 27: కోస్తా జిల్లాల ప్రధాన సమస్యగా ఉన్న నల్లమడ డ్రెయిన్ ఆధునీకరణతోపాటు గుంటూరు చానల్ పొడిగించేందుకు కృషి చేస్తానని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. వ్యక్తిగత పనుల నిమిత్తం తన స్వగ్రామమైన బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి శనివారం వచ్చిన ఆయన తిరుగు ప్రయాణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా నల్లమడ ఉందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఆధునీకరణకు కేటాయింపులు చేసినప్పటికి ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి వాటిని నిలుపుదల చేశారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అంతా అస్తవ్యస్తమైపోయిందన్నారు. పంటపొలాలకు నీరందని పరిస్థితి ఏర్పడిందన్నారు. వీటన్నిటిపై సమగ్ర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గుంటూరు ఛానల్ పొడిగించటంతోపాటు మెట్టపొలాలకు ఎత్తిపోతల పథకాలు కూడా ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై కూడా దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వానికి కొంత ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయన్నారు.నిధులన్ని సమీకరించుకుంటూ ఒకవైపు అప్పులు తీర్చుకుంటూ మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిఉందన్నారు. ఎన్డీయే సహకారంతో నిధు లు సమీకరించి రైతాంగ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.


అక్రమ కట్టడం కూల్చివేస్తున్న అధికారులు

అక్రమ కట్టడం కూల్చివేత

- వైసీపీ హయాంలో కాంప్లెక్స్ నిర్మించిన ఆ పార్టీ నేత
- నోటీసుకు స్పందించక పోవడంతో రంగంలోకి అధికారులు

మార్కాపురం వన్‌టౌన్, జూలై 27: వైసీపీ హయాంలో ఆ పార్టీ నేత అధికారాన్ని అడ్డుపెట్టుకొని నిర్మించిన ఓ అక్రమ కట్టడంపై అధికారులు కొరడా ఝులిపించారు. మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురు అన్న క్యాంటీన్ పక్కన ఓ వైసీపీ నాయకుడు గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా దుకాణాల సముదాయాన్ని నిర్మించాడు. ఇవి అక్రమ నిర్మాణాలు తేల్చిన మున్సిపల్ అధికారులు శనివారం కూల్చివేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గ వైసీపీ ముఖ్యనేత అనుచరుడైన దేవేళ్ల సుబ్బారావు అనే వ్యక్తి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అన్నా క్యాంటీన్ ఎదురు ఉన్న ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టాడు. సర్వే నెంబర్ 494-బీ4లోని ఆ స్థలంలో క్రిస్టియన్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలోని ఆంగ్లేయుల కాలం నుంచి ఒక బావి ఉండేది. ఆంగ్లేయ అధికారులు ఈ బావి ద్వారా నీటిని తోడి ఎదురుగా ఉన్న ఏబీఎం కాంపౌండ్‌లోని దొరనివాసం వెనుక పొలాలకు నీరు పెట్టి పంటలు పండించేవారు.

ఆంగ్లేయులు దేశం విడిచి వెళ్లిపోయిన తర్వాత ఈ అతిపెద్ద బావి కాలక్రమేనా వినియోగం లేకుండా పోయింది. ఆ తర్వాత ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారు. దీంతో ఈ వైపు ఉన్న స్థలాలకు విపరీతమైన డిమాండ్ వచ్చింది. ఈ బావిపై కన్నేసిన వైసీపీ ముఖ్య నాయకుడి అనుచరుడు బావిని పూడ్చి వేశాడు. మున్సిపల్ ఆధీనంలో ఉన్న ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టాడు. దీనికి తోడు తప్పుడు పత్రాలు సృష్టించి నిర్మాణం చేపడుతుండగా అప్పట్లో సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు అడ్డుపడ్డారు. ధర్నాలు చేసి ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు చేసినా అధికారాన్ని అడ్డుపెట్టుకొని యథేచ్ఛగా అక్రమ నిర్మాణాన్ని కొనసాగించాడు. విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన వాణిజ్య సముదాయానికి విద్యుత్ మీటర్లు అమర్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టణంలోని ఆక్రమణలపై దృష్టి సారించింది. ఆక్రమణదారుడికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందించ లేదు. దీంతో అధికారులు కట్టడాలను కూల్చివేశారు. పట్టణంలో అక్రమంగా ప్రభుత్వ భూములలో ఉన్న కట్టడాలు తొలగిస్తామన్నారు. ఇటువంటి అనుమతులు లేని భవనాలను తొలగిస్తామని కమిషనర్ కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ షేక్ సుభానీ, ఏఈ ఆదినారాయణ, పట్టణ ప్రణాళిక అధికారి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ప్రతాప్‌రెడ్డి?

ఒంగోలు(క్రైం), జూలై 27: ఒంగోలుకు చెందిన వైసీపీ యువనేత అనుచరుడు ఎట్టకేలకు పోలీసులకు దొరికాడు. ఇటీవల ఒంగోలులో స్పా సెంటర్లపై పోలీసులు చేసిన రైడింగ్‌లో మహిళతో మసాజ్ చేయించుకుంటూ వైసీపీ నాయకుడు యం.ప్రతాప్‌రెడ్డి పట్టుబడ్డాడు. అయితే పోలీసు స్టేషన్‌కు తరలించేలోపే ఓ హెడ్ కానిస్టేబుల్‌పై దౌర్జన్యం చేసి పరారయ్యాడు. దీంతో అప్పటి నుంచి ప్రత్యేక బృందం ప్రతాప్‌రెడ్డి కోసం గాలిస్తున్నారు. శనివారం ప్రతాప్‌రెడ్డిని తాలూకా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా ఓ పోలీసు అధికారే అతనిని రైడింగ్ సమయంలో తప్పించినట్లు ప్రచారం నడుస్తోంది.

గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

చీరాలటౌన్, జూలై 27: ప్రకాశం జిల్లా కందుకూరు మండల కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ తేళ్ల కిషోర్ (52) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అతని భార్య సుకన్య, ఇద్దరు బాలురు సంతానం. అయితే యథావిధిగా శుక్రవారం విధులు ముగించుకుని స్వగ్రామమైన చీరాల మండలం విజయనగర్ కాలనీ ఇంట్లో పడుకున్నారు. తెల్లవారుజామున ఊపిరి అందక అవస్థ పడుతుండడంతో కుటుంబ సభ్యులు చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆ సమయంలో హాస్పిటల్ వైద్యులు పరీక్షలు చేసి చికిత్స ప్రారంభించేలోపు కిషోర్ తుదిశ్వాస విడిచారు. ఈక్రమంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని కొద్దిసేపు మృతుని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసమయంలో కొద్దిసేపు హాస్పిటల్ వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది. ఉన్నతధికారుల చొరవతో అక్కడనుంచి వెళ్లిపోయారు.

కుంకలమర్రు సర్పంచ్, కార్యదర్శిపై విచారణ

కుంకలమర్రు (పర్చూరు), జూలై 27 : నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ నిధులు డ్రా చేశారని కారంచేడు మండలంలోని కుంకలమర్రు గ్రామ సర్పంచ్, కార్యదర్శిలపై గ్రామస్థులు చేసిన ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. గ్రామ కార్యదర్శి కె.అంజయ్యతోపాటు, సర్పంచ్ కూడా అవకతవకలకు పాల్పడ్డారని గ్రామస్థులు ఫిర్యాదును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ద్వారా కలెక్టర్‌కు అందజేశారు. స్పందించిన కలెక్టర్ వెంకటమురళి జిల్లా పంచాయతీ అధికారిని విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చీరాల డివిజనల్ పంచాయతీ అధికారిని విచారణ అధికారిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 5వ తేదీలోపు విచారణను పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

పర్చూరు, జూలై 27: కారంచేడు మండలం తిమిడితిపాడు - స్వర్ణ రహదారిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామానికి చెందిన ఈదర శ్రీనివాసరెడ్డి (56) మృతి చెందారు. చీరాల నుంచి తిమిడితిపాడు మీదుగా స్వగ్రామం వంకాయలపాడు ద్విచక్రవాహనం వెళ్తుండగా గేదె అడ్డు రావడంతో ఢీకొట్టి పడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. అతనిని చీరాల ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శ్రీనివాసరెడ్డి ఇంకొల్లు మండలం కొణికి ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. అతనికి భార్య ఉన్నారు.

తిరుమలకు పాదయాత్ర

పీసీపల్లి, జూలై 27: గుంటూరులో పత్తి వ్యాపారంతో పాటు ముఠా పనులు చేసుకుంటున్న పీసీపల్లి మండలం గుదేవారిపాలెంకు చెందిన పలువురు తిరుమలకు కాలినడకన బయలుదేరారు. కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్రనరసింహారెడ్డి విజయం సాధించడంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాలినడకన తిరుమలకు వస్తామని ఎన్నికలకు ముందు వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నారు. మొక్కు చెల్లించుకునేందుకు గుంటూరు నుంచి కాలినడకన బయలుదేరిన టీడీపీ శ్రేణులు శనివారం శింగరాయకొండకు చేరుకున్నారు. వీరితో పాటు మరోబృందం శనివారం మండలంలోని గుదేవారిపాలెం నుంచి పాలేటిగంగ, అగ్రహారం మీదుగా కాలినడకన శింగరాయకొండకు చేరుకున్నారు. అక్కడ నుంచి అందరూ కలిసి కాలినడకయాత్ర సాగించారు. తిరుమలకు బయలుదేరిన శ్రేణులకు టీడీపీ మండల నాయకులు వీరపనేని పెద్దన్న, పువ్వాడి నాగరాజు, ములకా నాగేశ్వరరావు, నానిబాబు, గుదేవారిపాలెం సర్పంచ్ శాంసన్‌లు అవసరమైన వస్తువులను అందజేశారు.

నాన్నకు ప్రేమతో..!



- బాధ్యతగా భవిష్యత్ చూపారు.. ఐఏఎస్ లక్ష్యం నిర్ణయించారు
- ఆపై అన్నీతానై నడిపించారు
- ప్రజలకు సేవచేయడం ఇష్టం
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

నాన్న సూచించే భవిష్యత్తు మార్గాలు ఎవరికైనా కీలకమే. భవిష్యత్తు మార్గాలను చూపటమే కాక తదనుగుణంగా పిల్లలను ప్రోత్సహించటం నాన్న బాధ్యత. వాటిని అందిపుచ్చుకొని పెద్దల ఆశయాలను నెరవేరుస్తూ తమ జీవితాన్ని బంగారుబాటగా రూపొందించుకోవటం బిడ్డ కర్తవ్యం. అటు తండ్రి ఇటు పిల్లలు సమష్టిగా ముందడుగు వేసి విజయం సాధించిన ఘటనలు అరుదుగా కనిపిస్తాయి. అలాంటి అరుదైన ఉదంతానికి మన కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆమె తండ్రి అబ్దుల్లా పాత్రలు దర్పణం పడుతున్నాయి. పిల్లల లక్ష్యసాధన విషయంలో తండ్రి సరైన పాత్ర పోషిస్తే వారు అతని మాటకు, భావాలకు అనుగుణంగా ముందుకుసాగి ఘనమైన విజయాన్ని తమ జీవితాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటారనేందుకు తమీమే ఒక చక్కని ఉదాహరణ..

3వ తరగతిలోనే ఐఏఎస్ కల

తమీమ్ అన్సారియా 3వతరగతి చదివే రోజుల్లోనే ఐఏఎస్ కావాలని బీజం పడింది. అప్పటికీ ఆ చిన్నారికి ఐఏఎస్ అంటే ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ అని కూడా తెలియదు. కానీ చిల్డ్రన్స్‌డే సందర్భంగా మీరు పెద్దయితే ఏమవుతారో తెలుసుకుని రండి అని ముందుగానే స్కూల్ టీచర్ తెలిపారు. పాఠశాలకు బయలుదేరే సమయంలో అన్సారియా తన తండ్రిని డాడీ ఏం చెప్పాలని అడిగారు. ఆయన సమాధానం విని ఆమె ఎగురుకుంటూ స్కూల్‌కి వెళ్లి తాను ఐఏఎస్ అవుతానంటూ చెప్పేసింది. ఆ తర్వాత తండ్రీకూతుళ్లలో ఆ హోదాపై మమకారం పెరిగింది. అన్సారియా ఇంజనీరింగ్ పూర్తిచేసిన సమయానికి తండ్రి ఐఏఎస్ అధికారుల పనితీరు, సమాజంలో ప్రజాసేవలో వారికుండే అవకాశాలు తెలిపి సివిల్స్ పట్ల ఆమెలో ఆసక్తిని పెంచారు. అందుకే 2010లో తాను ఇంజనీరింగ్ చేసిన అన్నా యూనివర్సిటీలో చేస్తున్న ఉద్యోగాన్ని, 2011లో తమిళనాడు సచివాలయంలో చేపట్టిన పోస్టును ఆమె వదిలేశారు. తండ్రి ఆశను నెరవేర్చాలనే ఏకైక లక్ష్యంతో 2013లో సివిల్స్ ప్రిపేర్ అయ్యారు. 2015లో లక్ష్యాన్ని సాధించారు. దీంతో అబ్దుల్లా ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అన్సారియా తాను ఐఏఎస్ అధికారి అయ్యేందుకు తండ్రి ఇచ్చిన స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని మననం చేసుకున్నారు.

జీవిత భాగస్వామిని వారే ఎంపిక చేశారు

ఉన్నత విద్యాభ్యాసం చేసినా ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్నా వ్యక్తిగత జీవిత విషయాల్లో కూడా పెద్దల మాటకే ప్రాధాన్యత ఇచ్చారు. వివాహమనే కీలక నిర్ణయంలో కూడా తల్లిదండ్రుల ఆలోచనకు అనుగుణంగా నడిచారు. తండ్రి సూచించిన హర్యానాకు చెందిన మరో ఐఏఎస్ అధికారి డాక్టర్ మంజిల్ జిలానీ సామస్‌ను వివాహం చేసుకున్నారు. వైద్య విద్య పూర్తిచేసిన ఆయన తర్వాత ఐఏఎస్ అధికారి అయ్యారు. సామస్ కుటుంబసభ్యులు తమిళనాడులోని వేలూరులో వైద్యవృత్తిలో ఉన్నారు. వారి ద్వారా సామస్‌తో వివాహన్ని తండ్రి నిశ్చయం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కేడర్ అధికారులుగా ఉన్న ఇద్దరు 2020లో ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ అయ్యారు. ఆ తర్వాత ఇక్కడే అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లాకు కలెక్టర్‌గా వచ్చారు.

పట్టుదలతో తెలుగుభాష నేర్చుకున్నారు

ఏ రాష్ట్రంలో పనిచేస్తుంటే అక్కడి ప్రజలు మాట్లాడే భాషను నేర్చుకోవటం అనేది విధివిధానాల్లో ఒక భాగం. దానిని చక్కగా అనుసరించి అనర్గళంగా తెలుగు మాట్లాడ టం, చదవటం అన్సారియా వం టబట్టించుకున్నారు. ప్రస్తుతం తె లుగు లేఖలను ఆమె సులువుగా చదవగలుగుతున్నారు. అంతకన్నా సు లువుగా మాటను అర్థం చేసుకోవటమే కాక మాట్లాడటంలో రాణించారు. తెలుగును అంత సులువుగా నేర్చుకునేందుకు అన్సారియా పెద్ద ప్రయ త్నమే చేశారు. తెలుగు సినిమాలు చూడటం, సంగీతాన్ని వినటం ద్వారా ఆమె భాష విషయంలో విజయం సాధించారు.

నిర్దిష్ట లక్ష్యంతో ముందడుగు

తండ్రి చెప్పినట్లు ఐఏఎస్ సాధించటమే కాక ఒక అధికారిగా ప్రజలకు ఎలాంటి సేవ చేయాలనే విషయంలో నిర్దిష్టమైన విధానాన్ని ఎంచుకున్నారు. పదిమందికి సేవ చేసి సంతృప్తి చెందాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నట్లు అన్సారియా చెప్పారు. జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన కొద్దిరోజుల్లోనే అనేక విషయాల్లో సంతృప్తికరమైన నిర్ణయాలు తీసుకోగలిగానని ఆనందంగా చెబుతున్నారు. కాగా భర్త చనిపోయి ప్రభుత్వపరంగా అందాల్సిన సహకారం అందక ఏళ్లతరబడి ఇబ్బందుల్లో ఉన్న ఒక మహిళ ఇటీవల కలెక్టర్‌ను కలిశారు. సంబంధిత అధికారులందరినీ అప్రమత్తం చేసి ఆమె సమస్యకు వారంరోజుల్లోనే పరిష్కారం చూపారు. ఒక విద్యా సంస్థ నుంచి మరోచోటకు మారి తన సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బందిపడుతున్న ఒక విద్యార్థి కూడా అన్సారియాను కలిశాడు. అప్పటికప్పుడు ఆ విద్యా సంస్థ యాజమాన్యంతో మాట్లాడి సదరు విద్యార్థి సమస్య పరిష్కరించారు. అందుకే కాబోలు తన వద్దకు వచ్చిన ప్రతి మనిషి సమస్య ప్రభుత్వ పరిధిలో ఉంటే రోజుల్లోనే పరిష్కరించాలని ఆమె నిర్ణయించుకున్నారు.

చివరి వరకు ఇలాగే ఉంటా..

మా తండ్రి చిరువ్యాపారి. కష్టపడి మమల్ని చదివించి ఉన్నంతలో ఎలా సంతృప్తిగా జీవించాలో నేర్పించారు. ఇప్పుడు నేను నా భర్త కూడా ప్రభుత్వ ఉద్యోగులమే. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా ఉంటే మరింత జీతం రావచ్చు. కానీ ఆనందం ఉండదు. ఐఏఎస్ అధికారిగా సమాజానికి సేవ చేస్తూ ఆదాయం కన్నా అధికమైన ఆత్మసంతృప్తి పొందగలుగుతున్నా. నాకు నా భర్తకు వచ్చే జీతం మాకు సరిపోతుంది. సమాజానికి సేవచేయటం ద్వారా మరింత సంతృప్తి చెందటమే మా లక్ష్యం. అందుకే చివరి వరకు ఇలాగే కొనసాగుతా.. అంటూ కలెక్టర్ అన్సారియా ఆంధ్రజ్యోతి ప్రతినిధితో తన భావాన్ని వ్యక్తం చేశారు.

పుట్టింది పెరిగింది చెన్నైలోనే..

కలెక్టర్ తమీమ్ అన్సారియా పట్టింది, పెరిగింది, విద్యాభ్యాసం చేసింది అంతా తమిళనాడు రాజధాని అయిన చైన్నైలోనే. ప్రఖ్యాతిగాంచిన అన్నామలై యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చేసి అక్కడే ఉద్యోగం చేశారు. ఆ తర్వాత మరింత జీతంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చినా వదులుకున్నారు. 2011లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాసి గ్రేడ్-3 ఉద్యోగం సాధించారు. తమిళనాడు సచివాలయంలో ఉద్యోగంలో చేరారు. సొంతూరులో మంచి ఉద్యోగం వచ్చినా తండ్రి చెప్పిన ఐఏఎస్ కాలేదనే వెలితి ఆమెను వెంటాడింది. దీంతో 2013లో సివిల్స్ వైపు దృష్టిసారించారు. 2015లో ఐఏఎస్‌కు ఎంపికై ఉత్తరప్రదేశ్‌లో ఉద్యోగం పొందారు. ఆ తర్వాత 2013 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సమూల్‌తో వివాహమైంది. ఉత్తరప్రదేశ్‌లో పనిచేస్తున్న ఇద్దరు 2020లో ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు బదిలీ అయ్యారు. విశాఖ అదనపు కమిషనర్‌గా, ఆ తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన అన్సారియా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. అక్కడే ఆమె భర్త కలెక్టర్‌గా ఉన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత అన్సారియాకు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వం ఆమె భర్త చేరువలో ఉండే విధంగా మార్క్‌ఫెడ్ ఎండీ, శ్యాప్ సీఈవో అధికారిగా నియమించింది.

తక్షణమే బిల్లులు చెల్లించాలి

- గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇసుకనూ సరఫరా చేయాలి
- అధికారులకు మంత్రి స్వామి ఆదేశం
- సచివాలయ వ్యవస్థపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

తూర్పునాయుడుపాలెం (టంగుటూరు) జూలై 27: గృహ నిర్మాణాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆశాఖ అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సిమెంటును కూడా తక్షణమే సరఫరా చేయాలన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెంలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో శనివారం గృహ నిర్మాణ శాఖ, గ్రామ సచివాలయాల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రూ.50 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి 2014-2019 కాలంలో నిర్మించుకున్న ఇళ్లకు కూడా వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా నిలిపివేసిందన్నారు. వాటిని త్వరిగతిన చెల్లించేలా చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.

గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష సందర్భంగా మంత్రి స్వామి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ.. తమపై అజమాయిషీ చేసేది మాతృశాఖలు కాగా, జీతాలు ఇచ్చేది పంచాయతీ కార్యదర్శులని వివరించారు. తమను పూర్తిస్థాయిలో మాతృశాఖలకు అనుసంధానం చేసి జూనియర్ అసిస్టెంట్ పేస్కేలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్ల వ్యవస్థపై త్వరలో కమిటీ వేసి అధ్యయనం చేస్తామన్నారు. ఆ కమిటీ నివేదిక అనంతరం విధివిధానాలు రూపొందిస్తామన్నారు. వచ్చే నెల పింఛన్ల పంపిణీ ఉదయం 6గంటలకే ప్రారంభించి 10గంటలలోపు పూర్తి చేయాలని మంత్రి గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు.


గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి డాక్టర్ స్వామి

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచ్ పార్టీలో చేరిక

దర్శి, జూలై 27: టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలంలో ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు, ఒక సర్పంచ్ శనివారం టీడీపీలో చేరారు. గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో ముండ్లమూరు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు, ఉమామహేశ్వరపురం అగ్రహారం ఎంపీటీసీ వేముల పద్మ, నూజెండ్లపల్లి ఎంపీటీసీ తేలుకుంట్ల బ్రహ్మం, పసుపుగల్లు ఎంపీటీసీ దాసరి పెద్దఅంజయ్య, పూరిమిట్ల ఎంపీటీసీ చింతలపల్లి వెంకటేశ్వరరావు, పులిపాడు ఎంపీటీసీ డి.తులసీబాయ్, భీమవరం ఎంపీటీసీ కీర్తిపాటి పూర్ణచంద్రరావు, పసుపుగల్లు సర్పంచ్ వరగాని బాలసుందరరావు, పులిపాడు తండా మాజీ సర్పంచ్ రామానాయక్‌లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. డాక్టర్ లక్ష్మి వారికి టీడీపీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 30మంది వైసీసీ కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈసందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు టీడీపీలో చేరటం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యం లోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే విశ్వాసంతో టీడీపీలో చేరినట్లు వైసీపీ ఎంపీటీసీలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులుడాక్టర్ కడియాల లలిత్ సాగర్, కడియాల రమేష్, ఆపార్టీ ముండ్లమూరు మండల అ ధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, తాళ్ళూరు మండల అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబుల్‌రెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాస రావు, వరగాని పోలు, కె.నాగరాజు, బేతపూడి రామారావు, నిడమానూరి శ్రీనివాసరావు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ ఎంపీటీసీలు

వైసీపీకి భారీ షాక్

ముండ్లమూరు, జూలై 27: ముండ్లమూరు మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆపార్టీకి చెందిన ఆరుగురు ఎంపీటీసీలు శనివారం సాయంత్రం టీడీపీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలితసాగర్‌ల సమక్షంలో పార్టీలో చేరారు. వీరు కాకుండా పసుపుగల్లు సర్పంచ్ వరగాని బాలసుందరరావు, పులిపాడు మాజీ సర్పంచ్ వడితే రామానాయక్, రిటైర్డు ఎంఈవో రామ్‌సింగ్, తమ అనుచరులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఆయన అనుచరులు కంగుతిన్నారు. మండలంలో మొత్తం 16 ఎంపీటీసీలు ఉండగా వైసీపీకి 11 స్థానాలు గెలుచుకొని ఎంపీపీ పదవిని కైవసం చేసుకుంది. టీడీపీ నాలుగు స్థానాల్లో, బీజేపీ ఒక స్థానంలో గెలిచింది. దీంతో మండల అధ్యక్ష పదవితో పాటు రెండు ఉపాధ్యక్ష పదవులు వైసీపీ వశమయ్యాయి. టీడీపీలోకి ఎంపీటీసీలు రావటానికి మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువ నాయకుడు కీలకంగా వ్యవహరించారు.

దెబ్బతిన్న రోడ్డు

- స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి
- వెంటనే బాగుచేయాలని అధికారులకు ఆదేశం

పర్చూరు, జూలై 27: పర్చూరు మండల పరిధిలోని బోడవాడ - రమణాయపాలెం ప్రధాన రహదారి సైడ్ బర్మ్ సరిగ్గా లేకపోవడంతో రోడ్డు కోతకు గురై పూర్తిగా దెబ్బతిన్నది. చిన్నపాటి వర్షాలకు సైతం రోడ్డు అంచులు కుంగిపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనదారులు రోడ్డు మార్జిన్ వైపు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. సమస్యను స్థానికులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకుపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి వెంటనే మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతామని పంచాయతీరాజ్ శాఖ ఈఈ ఎమ్మెల్యేకి తెలిపారు.


బోడవాడ - రమణాయపాలెం మధ్య దెబ్బతిన్న రోడ్డు

బాలినేనిని కోర్టుకెక్కిస్తా!

- అతని అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు
- టీడీపీ నేత పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి హెచ్చరిక

ఒంగోలు (కార్పొరేషన్), జూలై 27: వైసీపీ ప్రభుత్వం హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అవినీతికి పాల్పడటంతోపాటు అక్రమాలు చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై సీబీఐకి ఫిర్యాదు చేయడంతోపాటు, కోర్టుకెక్కిస్తానని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అరాచక పాలనలో తామేమీ తక్కువకాదంటూ బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి, వియ్యంకుడు కుండా భాస్కర్‌రెడ్డి చేసిన అరాచకాలపై తాను న్యాయపోరాటం చేస్తానన్నారు. వారిని కోర్టు మెట్లు ఎక్కేలా చేస్తానని పేర్కొన్నారు. దీనిపై తాను స్వయంగా సీబీఐకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల ఒంగోలు వచ్చిన ఆయన కనీసం వైసీపీ కార్యకర్తలను కూడా కలవకుండా హడావుడిగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి నోటికొచ్చినట్లు టీడీపీ నేతలపై విమర్శలు చేసి వెళ్లిపోయారన్నారు. బాలినేని అవినీతికి పాల్పడకపోతే తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. చీమకుర్తి ప్రాంతంలో సర్వే నెం 55/3లో గ్రానైట్ వ్యాపారి శిద్దా హనుమంతరావు నుంచి 12 ఎకరాలు బలవంతంగా లీజుకు రాపించుకుని అక్రమాలకు పాల్పడలేదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా సర్వే నెం. 55/3లో 39 ఎకరాల స్థలాన్ని బాలినేని బినామీలకే ఇప్పించి గత ఐదు సంవత్సరాలలో రూ.15 కోట్లు అవినీతి సొమ్మును కాజేశారని ఆరోపించారు. గ్రానైట్ క్వారీలలో అక్రమంగా మైనింగ్ చేపించి, ఈసీ, ఎన్‌ఓసీలు కూడా లేకుండా, కనీసం మైనింగ్ పర్మిట్లు కూడా లేకుండా అక్రమంగా రాళ్ళను పోర్టుకు చేర్చిన ఘనుడు బాలినేని అన్నారు. ఎంతో సౌమ్యులైన ఆర్యవైశ్యులపై బాలినేని అనుచిత వాఖ్యలు చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బాలినేని దర్జాగా తిరిగే టయోటా వెల్‌ఫేర్ కారు కమలాపురం రఘురెడ్డి ద్వారా అంజనేయులు అనే ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ దగ్గర కప్పంగా స్వీకరించలేదా? అంటూ నిలదీశారు. తాను తీసుకోబోయే చట్టపరమైన చర్యలకు బాలినేని సిద్ధంగా ఉండాలని పెద్దిరెడ్డి హెచ్చరించారు.

గుండ్లకమ్మ నదిలో ఇసుక మాఫియా





గుండ్లకమ్మ నదిలో బ్రిడ్జి సమీపంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లుగా ఉన్న ఆనవాళ్లు

- ఇష్టారాజ్యంగా రాత్రి సమయాల్లో ఇసుక తరలింపు
- ఆ ప్రక్రియలో విభేదాలు .. ఘర్షణ
- మంత్రి గొట్టిపాటి ఆగ్రహం

అద్దంకి, జూలై 27 : గుండ్లకమ్మ నదిలో ఇసుక అక్రమ తవ్వకం.. తరలంపు యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వం మారినా ఇసుక మాఫియా ఆగడాలు మాత్రం ఆగలేదన్న విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇసుక అక్రమ రవాణా చేసే వ్యక్తులకు తోడు మరి కొంతమంది అదనంగా చేరి దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. అధికారులు సైతం మీనమేషాలు లెక్కిస్తుండడంతో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందన్న విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా గుండ్లకమ్మ నదిలో బ్రిడ్జికి ఇరువైపులా, మంచినీటి పథకాల ఊటబావుల ప్రాంతాలలో ఇసుక తవ్వకాలు జరగకుండా మున్సిపల్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటీవల అద్దంకిలో జరిగిన సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒకింత ఘాటుగా చెప్పారు. అయితే ఆ స్థాయిలో అధికారులు దృష్టి పెట్టకపోవడంతో ఇసుకాసురులు యథేచ్ఛగా తమ దందా సాగిస్తున్నారు. పగలు అంతా నిశ్శబ్దంగా ఉండి, చీకటి పడితే మాత్రం రెచ్చిపోతున్నారు. రాత్రి సమయాలలో ఎక్కడ పడితే అక్కడ ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. తిమ్మాయపాలెం సమీపంలోని ఇసుక డంప్‌లో నాణ్యమైన ఇసుక లేకపోవడంతో గుండ్లకమ్మ నదిలో ఇసుక పైనే నిర్మాణదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఇసుకాసురులు రాత్రి సమయంలో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక ధర తగ్గినా అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడకపోవడంతో భవిష్యత్‌లో ప్రమాదాలు పొంచి ఉంటాయనే ఆందోళన నెలకొంది. ఇప్పటికే బ్రిడ్జికి ఇరువైపులా పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరిగి పెద్ద గోయ్యిలు ఏర్పడ్డాయి. భారీ వర్షాలు పడి వరద వస్తే కోతకు గురై బ్రిడ్జి ఉనికికే ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉంటుందని పలువురు వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరి ఉన్న బ్రిడ్జికి ముప్పు వాటిల్లితే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న ఆందోళన ప్రజలలో ఉంది. ఇక ఊటబావుల ప్రాంతంలో కూడా ఇసుక తవ్వకాలు జరుగుతుండడంతో ఊట నీరు లభ్యత తగ్గిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇసుక మాఫియా మధ్య ఘర్షణ

ఇసుక తరలింపును గతంలో ఉన్న కొంత మంది రవాణాదారులతో పాటు కొత్తగా కొంత మంది రంగంలోకి వచ్చి రాత్రి సమయాలలో తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇసుక తరలింపుపై తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తిమ్మాయపాలెంకు చెందిన ఇసుక రవాణాదారులు, అద్దంకి పట్టణంలోని కొంత మంది ఇసుక రవాణాదారుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆయుధాలతో దాడి కూడా చేసుకున్నట్లు తెలుస్తుంది. ఆధిపత్య పోరు నేపథ్యంలోనే ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ విషయం మంత్రి రవికుమార్ దృష్టికి కూడా చేరడంతో అధికారులు, నాయకులకు చీవాట్లు కూడా పెట్టినట్లు తెలుస్తుంది. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించకుండా బ్రిడ్జి, ఊటబావుల ప్రాంతంలో ఇసుక రవాణా జరగకుండా చేయాలని అధికారులకు తెలిపినట్లు తెలుస్తుంది. ఆరంభంలోనే అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు తలెత్తె అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



వార్డులో సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్

తాగునీటి సమస్య పరిష్కారంపై దృష్టి

అద్దంకి, జూలై 27 : తాగునీటి సమస్య పరిష్కారంపై వెంటనే దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. అద్దంకి పట్టణంలోని 17వ వార్డులో శనివారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడారు. తాగునీటి సమస్య, మురుగు కాలువలు, సైడ్ డ్రైన్ల సమస్యలను స్థానికులు వివరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, టీడీపీ నేతలు షేక్ సైదావలి, సలీమ్, నవాజ్ షరీఫ్, మదీనా ఉన్నారు.

రామయ్యకు సన్మానం



రామయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ అన్సారియా

అద్దంకిటౌన్, జూలై 27 : కార్గిల్ విజయ్ దివస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా ప్రకాశం జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయంలో కలెక్టర్ సమక్షంలో పలువురు ఉద్యోగులను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అద్దంకి చెందిన దామా వెంకట రామయ్యను కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రజనీకుమారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పందనా సేవా సమితి అధ్యక్షుడు కూకట్ల సుబ్బారావుతో పాటు పలువురు రామయ్యకు అభినందనలు తెలియజేశారు.

టోల్‌ప్లాజా ఉద్యోగులకు బెదిరింపులు

మార్టూరు, జూలై 27 : మండలంలోని బొల్లాపల్లి టోల్‌ప్లాజాలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు తమ వేతనాలను పెంచాలని, కంపెనీ పరిధిలోకి తమను తీసుకోవాలని, బోనస్ ఇవ్వాలని, క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై గత ఐదు రోజులుగా నిరసన తెలిపారు. ఆందోళన కార్యక్రమాలు విరమించాలని మేనేజర్ శ్రీమన్నారాయణ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని సీఐటీయూ నాయకులు శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికైనా టోల్‌ప్లాజా మేనేజ్‌మెంట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



శ్రీనివాసరావు దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

బల్లికురవ. జూలై 27 : బల్లికురవ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న యద్దనపూడి శ్రీనివాసరావు ఈనెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తుండడంతో శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఎంఈవో రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అంటే సమాజాన్ని బాగు చేసేది అన్నారు. శ్రీనివాసరావు ఎంతోమందిని తీర్చిదిద్ది వారి మనస్సులలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతురావు, పలు పాఠశాలల హెచ్‌ఎంలు, పలు ఉపాధ్యాయ యూనియన్ల బాధ్యులు శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



తల్లీబిడ్డతో మొక్క నాటిస్తున్న డీఈవో

పంగులూరు, జూలై 27 : పర్యావరణ పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని డీఈవో గల్లా వెంకటేశ్వర్లు కోరారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా తల్లీబిడ్డలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం పంగులూరు, కొండమంజులూరు ఉన్నత పాఠశాలల్లో డీఈవో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులు చూడాలని డీఈవో సూచించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కె.నాగభూషణం, జి.వీరాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు కొప్పోలు రమాదేవి, ఇమ్మడిశెట్టి అణిత, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్టూరు : మొక్కలను పెంచేందుకు అదరూ కృషి చేయాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు మద్దుమాల కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని చిమ్మిరిబండ హైస్కూల్లో శనివారం రోటరీక్లబ్, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాదాల సాంబ శివరావు, షేక్ కాజాహుస్సేన్, తాళ్లూరి సాంబ శివరావు, ఉపాధ్యాయులు కిషోర్ పాల్గొన్నారు.

చీరాలటౌన్ : పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధను చూపాలని చీరాల మండలం ఎమ్‌ఈవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుధారాణి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో అధికారులు మండల కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నా టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ కాలుష్య తీవ్రతతో ప్రజలు అనారోగాలబారిన పడుతున్నట్లు వివరించారు. దీంతో భవిష్యత్ తరాలు ఘోరమైన ఫలితాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఈవోలు డీ గంగాధరరావు, బీ సుధాకరరావు అన్నారు. జాతీయ విద్య విధానం(ఎన్‌ఈపీ)-2020 వార్షికోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని తిమ్మాయపాలెం, బొమ్మనంపాడు గ్రామాల్లో మండల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పర్యవరణ పరిరక్షణ సంకల్ప యాత్ర కృత్యాలు, పోషణ దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఎకో క్లబ్‌ల ఏర్పాటు అమ్మతో కలిసి మొక్కలు నాటి అమ్మకి అంకితం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఐఈఈఆర్‌డీ సేవా సంస్థ అధ్యక్షుడు కిరణ్‌చంద్, హెచ్‌ఎంలు గంగాధరరావు, శ్రీనివాసమూర్తి, పురుషోత్తమ్మ, శ్రీనివాసరావు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు మొక్కలను దత్తతకు తీసుకుని పెంచి పోషించి వాటిని తల్లులకు అంకితం ఇవ్వాలని సమగ్ర శిక్ష బాపట్ల ఫైనాన్స్ అకౌంట్స్ ఆఫీసర్ షేక్ సైదావలి అన్నారు. అద్దంకిలోని కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్యామ్నాయ పాఠశాలల కోఆర్డినేటర్ సత్యసాగర్, ఎంఈవో సుధాకరరావు, ప్రిన్సిపాల్ దుర్గ గాయత్రి, సీఆర్పీ రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాజీ జవాన్ల భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి

మాజీ జవాన్‌ల భూములు పరిశీలన

తోటవారిపాలెం(చీరాలటౌన్), జూలై 27 : చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెంలో మాజీ జవానులకు కేటాయించిన భూములను చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి శనివారం పరిశీలించారు. గ్రామానికి చెందిన మాజీ జవానులు సలగల నారాయణ, దాసరి ఆదాం, జీవరత్నం, మార్పు ఇర్మియా, రమేష్‌బాబు, సలగల శ్రీను, ఆలీసమ్మ, సుబ్బారావు, చిట్టిబాబు, సంగీతరావులకు గతంలోనే ఒక్కొక్కరికీ 50 సెంట్ల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈక్రమంలోనే వారికి తాత్కాలిక పట్టాను కూడా అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి వారికి శాశ్వత పట్టాను అందించేందుకు చేపట్టిన ప్రక్రియలో భాగంగా స్థానికేతర ఇబ్బందులపై ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి స్వయంగా విచారణ చేపట్టారు. భూములను పరిశీలించి కొంతమంది రైతులను విచారణ చేశారు. విచారణ పెండింగ్‌లో ఉన్న రైతులను కార్యాలయానికి పిలిపించి వివరణ తీసుకోవాలని అధికారులకు ఆర్డీవో సూచించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, విలేజ్ సర్వేయర్‌లు. జవానులు, రైతులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ నాగమ్మ

పంగులూరు, జూలై 27 : వైసీపీ హయాంలో ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలను లబ్ధిదారులు డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఎంపీడీవో మ్యాత్యూబాబు అన్నారు. పంగులూరు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ తేళ్ల నాగమ్మ అధ్యక్షతన జరిగింది. హౌసింగ్ ఏఈ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పీఎంఏవైలో మంజూరైన గృహాలలో ప్రభుత్వం కేటాయించిన స్థలాలు 89, సొంత స్థలాలు 250 ఇళ్ల నిర్మాణం జరిగిందని, డిసెంబర్‌తో పథకం పూర్తవుతున్నందున లబ్ధిదారులు వెంటనే నిర్మాణాల ను వేగవంతం చేయాలన్నారు. సీసీఆర్సీ కార్డులు పొందేందుకు కౌలు రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, 30 శాతం సబ్సిడీపై మినప విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. తెల్ల పశువులలో ముద్ద చర్మవ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. గోకులం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు షెడ్ల నిర్మాణానికి 90 శాతం, గొర్రెలు, మేకలు, పౌల్ట్రీ షెడ్లకు 70 శాతం సబ్సిడీపై ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ మంత్రి గొట్టిపాటి సహకారంతో అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామని ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎంఈవో వీరాంజనేయులు, పీఆర్ ఏఈ రామకుమార్, విద్యుత్ ఏఈ అంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, ఏపీఎం జ్యోతి ప్రసాద్, డీటీ ఆదినారాయణ, కార్యదర్శి సునీత వివరాలను అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీల, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో నీటి పరీక్షలు



పరీక్షలు చేస్తున్న ప్రతినిధులు

పంగులూరు, జూలై 27 : మండలంలోని నూజెళ్లపల్లి, చందలూరు గ్రామాలలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో శనివారం రక్షిత మంచినీటి పథకాలు, పాఠశాలలు, నివాస గృహ సముదాయాలలో నీటిశుద్ధి పరీక్షలు నిర్వహించారు. ప్రజలు వినియోగిస్తున్న తాగునీరు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించారు. వర్షాల కారణంగా సీజనల్‌గా సంక్రమించే డయేరియా వ్యాధిగురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.సుధీర్, సెంట్రటీమ్ మెంబర్ కె.సుజాత, మురళి, కార్యదర్శి వందనం, హెచ్ఎం వీరాంజనేయులు పాల్గొన్నారు.

వీఆర్ఏకు నివాళి

సంతమాగులూరు, జూలై 27 : మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన వీఆర్ఏ అంగలకుదిటి కోటేశ్వరరావు (56) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతా రామారావు, డిప్యూటీ తహసీల్దారు రాఘవరావు, వీఆర్ఏ శ్యామ్, కరీం, పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్ర రావు, వీఆర్ఏలు కాల్వ దేవదానం, షేక్‌ఆదాం షఫీ, ఇజ్రాయేలు, రాఘవరావు తదితరులు పాల్గొని కోటేశ్వరరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కోటేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న అధికారులు

కలాం చిరస్మరణీయుడు

ఎమ్మెల్యే కొండయ్య



టీడీపీ కార్యాలయంలో కలాం చిత్రపట్టం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూలై 27 : మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఖ్యాతిగడించిన ఏపీజే అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. టీడీపీ కార్యాలయంలో శనివారం కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ యువత కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చిత్తశుద్ధి అంకిత భావం, సేవాతత్పరతకు ఆయన నిలువెత్తు ప్రతిరూపమని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు జీ చంద్రమౌళి, కొత వరపు జనార్ధనరావు పాల్గొన్నారు.

మండల పరిధిలోని ఈపురుపాలెం పంచాయతీ సావరపాలెంలో శనివారం రాత్రి నిర్వహించిన పోలేమర్మ కొలుపులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

కలాంకు నివాళి

అద్దంకిటౌన్ : అద్దంకిలోని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి కలాం వర్ధంతి సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు ఆయన చిత్రపటాని పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు చప్పిడి వీరయ్య, మురళిసుధాకరరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళికృష్ణ , డాక్టర్ యు. దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, పసుపులేటి ఆంజనేయులు పాల్గొన్నారు.

మార్టూరు : అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని వలపర్ల హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమ్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సయ్యద్ కరిముల్లా, కొండపల్లి వెంకయ్య, గడ్డం మస్తాన్‌వలి, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్‌ఎం, ఉపవిద్యాశాఖాధికారి నిర్మలాదేవి ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ తవ్వా ఆదినారాయణ, మాజీ ఛైర్మన్ వెలగా రామాంజనేయులు, ఉపాధ్యాయులు కేశినేని వెంకటేశ్వర్లు, కె ప్రమీల, రవిదేవరాజు పాల్గొన్నారు.




కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రోటరీ సభ్యులు.. వలపర్లలో కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



కంటి రోగులతో మాట్లాడుతున్న వైద్యులు

180 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ

పంగులూరు, జూలై 27 : రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. గత నెల 27, 29, 30 తేదీలలో శుక్లముల శస్త్ర చికిత్స చేయించుకున్న 180 మందికి పెదకాకాని శంకర్ కంటి వైద్యశాల నేత్ర వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను ఉచితంగా అందజేసినట్లు క్లబ్ క్యాంప్ ఛైర్మన్ వీరరాఘవయ్య రోటరీ సేవలను వివరించారు. కార్యక్రమంలో శంకర్ కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ యోగేష్ కుమార్, డాక్టర్ ముప్వా జాగృతి, డాక్టర్ ఇకగ్లూకోమాలు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు షేక్ కాలేషావలి, రోటరీ ప్రతినిధులు బాచిన వెంకట రామారావు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, విశ్రాంత సైంటిస్ట్ రాయిణి రామారావు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్లు

విద్యార్థులకు వృద్ధ రైతు సాయం

పర్చూరు, జూలై 27 : పేదరికం విద్యకు దూరం కాకూడదన్న సంకల్పంతో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేస్తున్న నిరుపేద వృద్ధ రైతు దాతృత్వం వెలకట్టలేనిదని ప్రధానోపాధ్యాయులు కేడీవీ ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పర్చూరు ఎంపీపీయూపీ పాఠశాలలోని విద్యార్థులకు నూతలపాడు గ్రామానికి చెందిన చిమటా వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో సమకూర్చిన నోట్‌పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతూ తనకున్న కొద్దిపాటి భూమితో వ్యవసాయం చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ విద్యార్థుల అభ్యున్నతికి రెండు దశాబ్దాలుగా సాయం చేస్తున్నారని కొనియాడారు. అనంతరం దాత వెంకటేశ్వర్లును సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.హేమలత, బి.నాగలక్ష్మి, బొజ్జా సురేష్, హనుమంతురావు, పీపీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- ఎంపీపీ ఆనందకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఆనందకుమారి

పర్చూరు, జూలై 27: అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎంపీపీ మేకా ఆనందకుమారి అన్నారు. శనివారం మండల విద్యావనరుల సమావేశం హాల్‌లో సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో భాగంగా నూతన ప్రభుత్వ ఏర్పాటు, హ్యాట్రిక విజేత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సమావేశంలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. దేవరపల్లి ప్రధాన రహదారి కూడలిలో సిమెంట్ రోడ్డులపై మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు కాపు రవిచంద్ర అన్నారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎక్కడ మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని సిబ్బందిని ఎంపీడీవో ఆదేశించారు. గ్రామాల్లో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి అనేక ఏళ్లు గడిచిందని, వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని కోరారు. సీడీపీవో మాట్లాడుతూ 4 నుంచి ఐదు ఏళ్ల వయస్సు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరుస్తున్నారని దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు లేక వెలవెల బోతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పి.వి.వెంకట్రామయ్య, ఇన్‌చార్జి తహశీల్దార్ శ్రీనివాసరావు, ఏఈ రమేష్ నాయక్, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాలకొండ ఆదాయం రూ.7,83,556


వలేటివారిపాలెం, జూలై 27 : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ.7,83,556 ఆదాయం లభించినట్లు ఆ ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 2,31,500, అన్నదానం ద్వారా రూ.2,15,264, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.1,89,885, విరాళాల ద్వారా రూ. 38,282, తలనీలాలు రూ.40,375, రూముఅద్దెలు రూ.27,910, కుంకుమార్చన రూ. 21,880, అష్టోత్తరం టికెట్ల రూ.7,300, వివాహాలు రూ.1000, వాహనపూజలు రూ.4,300, స్థలపురాణం పుస్తకాలు విక్రయం రూ.760, కవర్లు రూ.5,100 లభించినట్లు ఆయన పేర్కొన్నారు.

సిఫారసులు లేవు..

నామినేటెడ్ పదవుల కేటాయింపులో టీడీపీ అధిష్ఠానం నిర్ణయం

పనితీరే ప్రామాణికం

తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నామినేటెడ్ పోస్టుల భర్తీకి పెద్ద ఎత్తున కసరత్తు మొదలు పెట్టింది. ఈసారి ఎంపీ, ఎమ్మెల్యేల సిఫారసులకు తావివ్వకుండా కేవలం అర్హత, స్థాయి ఆధారంగా పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించుకుంది. ఆశావహుల జాబితాను వడపోయడం కోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని కూడా ఏర్పాటు చేసి, ఆరా తీస్తోంది. మరోవైపు ఈ నెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తారన్న బలమైన సంకేతాలు అందడంతో జిల్లా నుంచి వందల సంఖ్యలో నాయకులు రాజధాని అమరావతికి క్యూ కడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీవెన్స్ వెళ్లి పార్టీ కోసం తాము కష్టపడిన తీరును వివరిస్తూ అభ్యర్థిస్తున్నారు.



- అర్హత కొలమానానికి ప్రత్యేక బృందం
- గతానికి భిన్నంగా భారీగా పెరిగిన ఆశావహులు
- సీఎం గ్రీవెన్స్‌కు పెరుగుతున్న క్యూ
- జనసేన, బీజేపీలకు దామాషా మేరకు పోస్టులు
- ఆ పార్టీల అగ్రనేతల సూచనల మేరకు కేటాయింపులు

నెల్లూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేల సిఫారసుల మేరకు నామినేట్ పోస్టుల భర్తీ చేయడం ఆనవాయితీ. అయితే తెలుగుదేశం అధిష్ఠానం ఈసారి ఆ పద్ధతిలో మార్పు తెచ్చింది. సిటింగ్ ఎమ్మెల్యేలు లేదా నియోజకవర్గ ఇన్‌చార్జుల సిఫారసులను పరిగణలోకి తీసుకుంటే నిజంగా పార్టీ కోసం కష్టపడిన వారికి అన్యాయం జరిగే అవకాశం ఉందని భావించింది. దీనికి పరిష్కారంగా ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు సిఫారసు చేసిన అభ్యర్థులతో పాటు నిజంగా పార్టీకి పనిచేసిన నాయకుల పేర్లను కూడా పరిగణలోకి తీసు కొని జాబితాను వడపోస్తున్నారు. నామినేటెడ్ పదవికి ఎవరు అర్హులు? ఆ నాయకుడి రాజకీయ చరిత్ర, పార్టీ కార్యక్రమాల్లో ఎలా పనిచేశారు? పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, ఏ స్థాయి పదవికి అర్హుడు తదితర అంశాలను పరిశీలించడానికి ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ బృంద సభ్యులు వివిధ మార్గాల ద్వారా ఆశావహుల సమాచారం తెప్పించుకొంటున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి అన్యాయం జరగకుండా చూడటంతోపాటు నేర ప్రవృత్తి, సమాజంలో చెడ్డ పేరు కలిగిన వారికి అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఈ వడబోత కార్యక్రమం జరుగుతున్నట్టు సమాచారం.



● దామాషా ప్రకారం పదవులు

నామినేటెడ్ పదవుల్లో కూటమిలోని జనసేన, బీజేపీలకు చెందిన నాయకులకు పొత్తుల దామాషా ప్రకారం పదవులు కేటాయించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతి జిల్లా పరిధిలో మొత్తం నామినేటెడ్ పదవుల్లో జనసేన, బీజేపీ నాయకులకు కొన్ని కేటాయించనున్నారు. ఎవరికి కేటాయించాలి, ఏ పదవులు కేటాయించాలి అనే విషయాన్ని ఆయా పార్టీల అగ్రనేతలు టీడీపీ అధిష్ఠానం ముందుకు తీసుకొస్తున్నారు. దీనిపై మూడు పార్టీల నాయకులు చర్చించుకొని సర్దుబాటు చేసుకుంటారు.



● రోజుల వ్యవధిలో భర్తీ!?

రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ, జనసేన, బీజేపీ ద్వితీయ శ్రేణి నాయకులు అమరావతికి క్యూకడుతున్న తీరు నామినేటెడ్ పోస్టుల భర్తీకి మరెంతో దూరం లేదనే విషయాన్ని తెలియజేస్తోంది. ఈ నెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారం నుంచి దశల వారీగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తారని సమాచారం. ఈ క్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాల వద్ద ఆశావహుల హడావుడి ఊపందుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో పడాలని తాపత్రయపడుతున్నారు. ముఖ్యమంత్రి దర్శనం కోసం ఆయన నివాసం ముందు వాలిపోతున్నారు. గత ఐదు రోజులుగా నెల్లూరు జిల్లా నుంచి ముఖ్యమంత్రి గ్రీవెన్స్‌కు వందల సంఖ్యలో నాయకులు తరలి వెళుతున్నారు. పార్టీ కోసం, గెలుపు కోసం తాముపడిన కష్టాన్ని గుర్తు చేస్తూ న్యాయం చేయమని అభ్యర్థిస్తున్నారు. బుధ, గురువారాల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి దాదాపు 300 మందికిపైగా సీఎం గ్రీవెన్స్‌కు వెళ్లారంటే నామినేటెడ్ పోస్టులకు డిమాండ్ ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు.



ఆగస్టులో నైపుణ్య సర్వే

- ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై పరిశీలన
- సర్వేకు శ్రీకారం చుట్టనున్న డీఆర్‌డీఏ

నెల్లూరు (హరనాథపురం), జూలై 27 : నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో జిల్లావ్యాప్తంగా స్కిల్ (నైపుణ్య) సర్వే జరగనుంది. ఈ నెల 29న కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో సర్వే ఎప్పుడు చేపడతారో తేదీని ప్రకటించనున్నారు. తొలుత జిల్లాలో భారీ పరిశ్రమలు ఎన్ని ఉన్నాయి. మధ్య, చిన్నతరహా, ఎంఎస్ఎంఈ పరిశ్రములు ఎన్ని? వాటిలో ఏ ఏ స్థాయి ఉద్యోగులు అవసరం తదితర అంశాలపై సర్వే నిర్వహిస్తారు. మలి విడతలో ఆయా ఉద్యోగాలకు సంబంధించి ఆయా కంపెనీలతోపాటు యువతకు శిక్షణ ఇప్పించడానికి మౌలిక వసతులపై సర్వే చేస్తారు. సర్వే పూర్తయిన తరువాత శిక్షణ వారికి ఆయా పరిశ్రమలలో ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. సర్వేలో భాగంగా జిల్లాలో ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారు. వారి విద్యార్హత.. తదితర అంశాలపై నివేదిక రూపొందించనున్నారు. కాగా, జిల్లాలో డీఆర్‌డీఏ-జాబ్స్ విభాగం ద్వారా కంప్యూటర్ కోర్సులు, హోటల్ మేనేజ్‌మెంట్, టూరిజం మేనేజ్‌మెంటు, రిటైల్ రంగం, ఆటోమొబైల్, టైలరింగ్ తదితర రంగాలలో సుమారు 15వేల మందికి శిక్షణ ఇప్పించారు. వీరిలో సుమారు 12 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. డీఆర్‌డీఏ పీడీ సాంబశివరెడ్డి మాట్లాడుతూ స్కిల్ సర్వే ద్వారా జిల్లాలో నిరుద్యోగ యువతను గుర్తించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించే వీలు కలుగుతుందని చెప్పుకొచ్చారు.



ఈసారి టౌన్‌ప్లానింగ్‌లో..

- ఫోర్జరీ కేసులో పోలీసుల విచారణ
- అధికారులు, సిబ్బందిపై ప్రశ్నల వర్షం

నెల్లూరు (క్రైం), జూలై 27 : నెల్లూరు కార్పొరేషన్‌లో కమిషనర్ సంతకాల ఫోర్జరీ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఇప్పటికే కేసు నమోదు చేసి ఆరుగురు నిందితుల కోసం మూడు బృందాలు గాలిస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసులో కార్పొరేషన్‌లో పలువురు అధికారులు, సిబ్బంది హస్తం ఉందని భావించిన పోలీసు అధికారులు ఆ కోణంలో విచారణ వేగవంతం చేశారు. ఇటీవల కార్యాలయంలోని పలు విభాగాల్లో నగర డీఎస్పీ డి శ్రీనివాసులరెడ్డి విచారించి విషయం తెలిసిందే. అయితే శనివారం ఉదయం నుంచి డీఎస్పీతోపాటు పలువురు పోలీసు అధికారులు కార్పొరేషన్ కార్యాలయంలోని ప్లానింగ్ విభాగంలో విస్తృతంగా తనిఖీలు చేశారు. పలు అంశాలపై అధికారులు, సిబ్బందిని విచారించారు. ఈ పరిణామాలు చూస్తుంటే ఈ కేసులో మేయర్ భర్త జయవర్ధన్, మరో ఐదుగురితోపాటు కార్పొరేషన్‌లో పలువురు అధికారులు, సిబ్బందిపై కూడా కేసులు నమోదు చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

వచ్చే నెల పదిన జడ్పీ సమావేశం


- పలు శాఖలపై విస్తృత చర్చ

నెల్లూరు (జడ్పీ), జూలై 27: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆగస్టు 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు సీఈవో కన్నమ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని జడ్పీ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం ప్రారంభమైందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమాలతోపాటు, జలవనరుల శాఖపై కూడా సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సభ్యులంతా హాజరు కావాలని ఆయన కోరారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జోన్-3 సిబ్బంది

ఉత్సాహంగా ఆర్టీసీ జోన్ క్రీడలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), జూలై 27: నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం ఆర్టీసీ జోన్-3 పరిధిలోని ఐదు జిల్లాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది స్పోర్ట్స్‌మీట్-24 పోటాపోటీగా జరిగింది. అథ్లెటిక్స్ విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఉద్యోగులు వయసును మరిచి తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. ముందుగా ఉదయం ఈ పోటీలను ఈడీ కె ఆదామ్ సాహెబ్ ప్రారంభించి, ప్రసంగించారు. జోన్ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఆగస్టులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, అక్కడ ప్రతిభ చూపిన వారు సెప్టెంబరులో జరిగే జాతీయ స్థాయి ఆర్టీసీ స్పోర్ట్స్‌మీట్‌లో పాల్గొంటారని తెలిపారు.


శ్రీశైలం డ్యాం

- శ్రీశైలంలో 866 అడుగులు దాటిన నీటిమట్టం
- 2లక్షల క్యూసెక్కులకుపైగా వస్తున్న వరద
- 'సోమశిల'కు తరలింపునకు ఇదే అవకాశం
- జిల్లా ప్రజాప్రతినిధులు స్పందించాలి
- అవకాశాన్ని అందిపుచ్చుకుంటే మంచి ఫలితం
- ఆశగా ఎదురుచూస్తున్న జిల్లా రైతాంగం


సోమశిల జలాశయం

ఇదే అదును..
కృష్ణమ్మను ఆహ్వానిద్దాం!

కృష్ణా, గోదావరి క్యాచ్‌మెంట్లలో కురుస్తున్న భారీ వర్షాలు జిల్లాను పులకరింపజేస్తున్నాయి. పెన్నా క్యాచ్‌మెంట్‌లో వర్షాలు కురవకపోయినా.. సోమశిల, కండలేరు జలాశయాలు డెడ్‌స్టోరేజీలో ఉన్నా శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతుండటంతో రైతుల్లో ఆనందం కనిపిస్తోంది. ఈ ఆనందం కొనసాగాలంటే జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలంతా కలిసికట్టుగా స్పందించాలి. శ్రీశైలం నుంచి కృష్ణా జలాలను సోమశిల, కండలేరులకు తరలించేందుకు ఇదే మంచి అవకాశం. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటే గతేడాది మాదిరిగా కాకుండా ఈ ఏడాది పూర్తి ఆయకట్టు సాగు చేయవచ్చు.

నెల్లూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : సోమశిల పూర్తి సామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.62 టీఎంసీలు నీరు ఉంది. అలానే కండలేరు సామర్థ్యం 68 టీఎంసీలు కాగా 6.21 టీఎంసీల నీరు ఉంది. వీటితోపాటు చెరువులు కూడా దాదాపుగా నిండుకున్నాయి. మరో రెండు నెలల్లో కీలక రబీ సీజన్ ప్రారంభం కానుంది. అయితే దుక్కులు దున్నుకునేందుకు కూడా ప్రాజెక్టుల్లో నీరు లేదు. సాధారణంగా జిల్లాలో అక్టోబరు, నవంబరు నెలల్లో వర్షాలు కురుస్తాయి. కానీ గతేడాది తలెత్తిన వర్షాభావం ఈ ఏడాది కూడా పునరావృతమైతే భూములన్నీ బీడుగా మారుతాయి. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది సోమశిలకు వరద రాకపోతే సాగు ప్రశ్నార్థకమవుతుందని రైతాంగం భయపడుతోంది. అయితే శ్రీశైలం డ్యాంకు భారీగా వరద వస్తుండటం రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. శ్రీశైలం పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా శుక్రవారం సాయంత్రానికి 126 టీఎంసీలకు నిల్వ చేరుకుంది. ఇన్‌ఫ్లో 2.58 లక్షల క్యూసెక్కులు కొనసాగుతోంది. అంటే రోజుకు 23 టీఎంసీల వరకు శ్రీశైలంలో చేరుతోంది. ప్రస్తుత నీటిమట్టం 866 అడుగులు దాటింది. అయితే 854 అడుగులు మట్టం దాటితే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు నీరు విడుదల చేసేందుకు వీలు కలుగుతుంది. ప్రస్తుతం భారీ ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో శ్రీశైలం నుంచి సోమశిలకు నీటిని తెచ్చుకునేందుకు అవకాశం ఏర్పడింది.

● ప్రజాప్రతినిధులు స్పందించాలి

పట్టిసీమ నుంచి గోదావరి జలాలను ఇప్పటికే కృష్ణా డెల్టాకు తరలిస్తున్నారు. శ్రీశైలం నుంచి కృష్ణా డెల్టా వాటా నీటిని సోమశిలకు మళ్లించగలిగితే జిల్లా రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇందుకు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలంతా కలిసికట్టుగా పని చేయాల్సి ఉంటుంది. జిల్లా పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించి శ్రీశైలం నుంచి నీటిని తీసుకురావాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది. 2018లో కూడా ప్రస్తుత పరిస్థితులే నెలకొన్నాయి. నాడు 48 టీఎంసీలను శ్రీశైలం నుంచి సోమశిలకు తీసుకురావడంతో ఆ ఏడాది పూర్తి ఆయకట్టులో సాగు సాధ్యపడింది. అదే మాదిరిగా ఇప్పుడు కూడా కృష్ణా జలాలను తీసుకొచ్చి జిల్లాను ఆదుకోవాలని ఎమ్మెల్యేలను రైతులు కోరుతున్నారు.

ఏపీపీఎస్సీ డిపార్టుమెంట్
పరీక్షలు నేటి నుంచి

- ఆగస్టు 2వ తేదీ వరకు నిర్వహణ
- హాజరు కానున్న 1923 మంది అభ్యర్థులు

నెల్లూరు (హరనాథపురం), జూలై 27 : ఏపీపీఎస్సీ డిపార్టుమెంట్ పరీక్షలు ఆదివారం నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు జరగనున్నాయి. నగరానికి సమీపంలోని పొట్టేపాళెం వద్దనున్న డిజిటల్ జోన్‌లో ప్రతి రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆబ్జెక్టివ్, కన్వెన్షనల్ పద్ధతిలో జరిగే పరీక్షలకు 1,923 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు.

● అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : డీఆర్వో


అధికారులతో సమీక్షిస్తున్న డీఆర్వో

ఏపీపీఎస్సీ డిపార్టుమెంట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఆర్‌ఓ లవన్న చెప్పారు. ఈ పరీక్షల ఏర్పాట్లపై శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలు ఆయన అధికారులతో సమీక్షించారు. ఇంటర్నెట్, కంప్యూటర్ సాంకేతిక సమస్యలు లేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాలకు అనుమతించవద్దని అన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్టుతోపాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ఈ సమీక్షలో ఏపీపీఎస్సీ అధికారులు కృష్ణవేణి, అంజన, చీఫ్ సూపరింటెండెంటు వెంకటేశ్వర్లు, లయజనింగ్ అధికారి గయాజ్ అహ్మద్, విద్యుత్ శాఖ ఈఈ బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫండ్ ఫ్లీజ్..!

- ఎన్‌హెచ్‌ఎం కింద రూ.25 కోట్లు రావాలి
- రోజులు గడుస్తున్నా మంజూరు చేయని కేంద్రం
- ఆసుపత్రుల నిర్వహణకు అవస్థలు

నెల్లూరు (వైద్యం), జూలై 27 : ఏటా విడుదలయ్యే జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) నిధులు రోజులు గడుస్తున్నా విడుదల కాకపోవడంతో వైద్యాధికారులు కళ్లలో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో ఈ నిధులు విడుదల అవుతాయి. ఈ నిధులు విడుదలైతే అత్యవసర మందులతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించుకునే అవకాశం ఉంటుంది. ఆరోగ్య మిషన్ కింద జిల్లాకు రూ.25 కోట్లు విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఈ పథకం కింద విడుదల చేయాల్సి ఉంటుంది. వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం తన వాటా విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సకాలంలో విడుదల చేసేది కాదు. అయితే, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావటం చంద్రబాబు ముఖ్యమంత్రి కావటంతో నిధులు త్వరగా వస్తాయని వైద్యాధికారులు భావించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి 50 రోజులు గడిచినా విడుదల చేయక పోవటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున పారిశుధ్యం లోపించి, వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఎన్‌హెచ్‌ఎం కింద విడుదలయ్యే నిధులలో పంచాయతీలకు రూ.20వేలు చొప్పున కేటాయిస్తారు. ఇప్పుడు ఆ నిధులు రాకపోవటంతో పంచాయతీలలో పారిశుధ్యం మెరుగు పనులకు ఆటంకం ఏర్పడుతోంది.



● ఆసుపత్రులకు నిధుల కేటాయింపు

జిల్లాలో 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ)లు ఉండగా, ఒక్కో పీహెచ్‌సీకి రూ.1.75 లక్షలు చొప్పున కేటాయిస్తారు. మే నెల నాటికి ఈ నిధులు కేటాయించాల్సి ఉంది. రెండు నెలలు గడుస్తున్నా నిధులు కోసం అధికారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. అలాగే 24 గంటల ఆసుపత్రులు జిల్వావ్యాప్తంగా ఉండగా ఒక్కో ఆసుపత్రికి రూ.1.75 లక్షలు, 10 సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా ఒక్కో కేంద్రానికి రూ.5 లక్షల వరకు ఇవ్వాలి. కావలి, కందుకూరు ఏరియా ఆసుపత్రులకు రూ.5 లక్షలు, ఆత్మకూరు జిల్లా ఆసుపత్రికి రూ. 10 లక్షలు చొప్పున విడుదల కావాల్సి ఉంది. ఈ నిధులు ఎప్పుడు విడుదలవుతాయోనని వైద్యాధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

● జీతాలు, ఖర్చులకూ ఇబ్బందులే

ప్రభుత్వ ఆసుపత్రులలో వందల సంఖ్యలో ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరంతా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే. వీరి జీతభత్యాలు జాతీయ ఆరోగ్య మిషన్ నుంచి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే నిధులు విడుదల చేయకపోవటంతో వారి జీతభత్యాల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా మారింది. అలాగే, వైద్యాధికారులు వాహన అలవెన్స్ ఇతర ఖర్చులకు కూడా ఎన్‌హెచ్‌ఎం నిధులే ఇవ్వాలి. పీహెచ్‌సీలకు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రాకపోవటంతో వైద్యసేవలు కుంటుపడుతున్నాయి. దీనిపై డీఎంహెచ్‌వో పెంచలయ్య మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం నిధులు విడుదల కాకపోవడం వాస్తవమేనని అన్నారు. నిధులు వచ్చాక వెంటనే ఆసుపత్రులు కేటాయిస్తామని చెప్పారు.

ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం


కావలిటౌన్: అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, తదితరులు

కావలిటౌన్, జూలై 27: మిసైల్ మ్యాన్ కలాం ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని శనివారం పట్టణంలో పలువురు కలాంకు నివాళులర్పించారు. జెండాచెట్టు వద్ద ట్రంకురోడులోని కలాం విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి పాల్గొని కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, అర్షియాబేగం, రహీం, రఫీ, హజరత్ పాల్గొన్నారు.

డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో

మదూరుపాడులోని డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం విగ్రహానికి డీబీఎస్ కార్యదర్శి దామిశెట్టి సురేష్‌బాబు, సుదీర్‌నాయుడు, ప్రిన్సిపాల్ టీవీ రావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో

పెన్షనర్స్ భవన్‌లో కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు ఆకుల రమణయ్య, సహాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి సాయిరాంసింగ్, వరప్రసాద్, జమున తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: నేటి యువతరం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని మండల సీఐటీయు కార్యదర్శి చల్లా నరహరి, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుదీన్ అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేటలో భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి, రిజర్వేషన్ కౌంటర్ కోసం అందరు కలసి శాంతియుతంగా పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, టీడీపీ నాయకులు పసుపులేటి చెంచయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎత్తిరాజు, అహ్మద్‌బాషా, మానవ హక్కుల పోరాట సమితీ జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, మాజీ సైనికుడు విజయప్రతాప్‌రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

గ్రామదేవత అంకమ్మకు ఎమ్మెల్యే ఇంటూరి పూజలు


ఎమ్మెల్యే నాగేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న మహదేవపురం గ్రామస్థులు

కందుకూరు, జూలై 27: మండలంలోని మహదేవపురం గ్రామదేవత అంకమ్మకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు శనివారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహదేవపురంలో అంకమ్మ జాతరను పురస్కరించుకుని గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్‌లతో కలిసివెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓరుగంటి రమణయ్య, గుళ్లా శ్రీనివాసరావు, గుళ్లా సుధాకర్, లాల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్ తనిఖీ

కావలిటౌన్, జూలై 27: పట్టణ వెంగళరావు నగర్‌లోని పొట్టిశ్రీరాములు మున్సిపల్ హైస్కూల్‌ను శనివారం డిప్యూటీ డీఈఓ రఘురామయ్య తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టీలను తనిఖీ చేశారు. శిక్షా సప్తహా కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో మొక్కలు నాటారు. నాడు- నేడు పనులు పరిశీలించి ప్రధానోపాధ్యాయుడు హయ్యూల్‌హయ్యూమ్‌కు తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

కావలి, జూలై 27: కావలి పట్టణ ట్రంకురోడ్డు - మందాటి చెరువు కట్ట మధ్యలో ఉన్న స్థలంలో ఆక్రమణలను శనివారం కావలి మున్సిపల్ అధికారులు తొలగించారు. అక్కడ గతంలో పార్కు నిర్మాణం చేపట్టి మధ్యలో వదిలివేసిన ప్రాంతంలో కొందరు ఆక్రమణలకు శ్రీకారం చుట్టారు. దీంతో మున్సిపల్ అధికారులు స్పందించి వాటిని తొలగించి మున్సిపల్ ట్రాక్టర్‌లో తీసుకెళ్లారు.

వెంగళరావునగర్‌లో వివాదం

కావలి పట్టణ వెంగళరావునగర్‌లో ఉదయగిరి రోడ్డు వెంబడి ఉన్న కాలువలో పూడికతీతకు అధికారులు సిద్ధమై అక్కడకు ఎక్స్‌కవేటర్ తీసుకెళ్లారు. అయితే ఆ డ్రైనేజీపై బంకులు ఏర్పాటుచేసి ఉండటంతో వాటిని తొలగించనిదే పూడికతీత సాధ్యంకాదని చెప్పటంతో బంకులు తొలగించేందుకు సాహసించలేదు. అయితే ఆ బంకుల ముందు రోడుపై వర్షపునీరు వెళ్లే విధంగా ఏటవాలుగా మట్టి తీసి ఆ మట్టిని బంకుల ముందు కట్టగా వేశారు. దీంతో బంకుల యజమానులు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వద్దకు వెళ్లటంతో మరలా ఆ బంకుల వద్ద తవ్విన మట్టిని చదునుచేసి వెళ్లారు. దీనివలన మున్సిపాల్టీ అనవసర ఖర్చులు భరించాల్సి వచ్చింది.

ఆక్రమణదారులకు నోటీసులు

లింగసముద్రం, జూలై 27: లింగసముద్రం పంచాయతీలో ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆ శాఖ స్థలాలను ఆక్రమించిన వారికి, అందులో అక్రమంగా కట్టడాలు నిర్మించిన వారికి నోటీసులు అందజేస్తామని పంచాయతీ కార్యదర్శి ఎం మాధవరావు శనివారం చెప్పారు. ఈ స్థలాలను ఆక్రమించి చాలామంది దుకాణాలు, హోటళ్లు, ఇంకా పలు కట్టడాలు అక్రమంగా నిర్మించారని ఆయన చెప్పారు. దీంతో రోడ్డు కుంచించుకొని పోయి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి, వారి నుండి వివరణ తీసుకున్న అనంతరం ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు.

ఆధార్ కేంద్రం పరిశీలన


ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

లింగసముద్రం, జూలై 27: మండలంలోని ఎర్రారెడిపాలెంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్‌కార్డు లేని వారు, సవరణలు అవసరమైన వారు ఈ కేంద్రానికి వచ్చి ఆధార్ సేవలు పొందవచ్చన్నారు. వచ్చే సోమవారం నుంచి లింగసముద్రంలోని సచివాలయం -1లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు చెప్పారు.

● **కలిగిరి :** పుట్టిన శిశువు నుండి ముదుసలి వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు తెలిపారు. మండలంలోని క్రాకుటూరు గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఆధార్ నమోదు శిబిరాన్ని శనివారం ఆయన పరిశీలించారు. మండల పరిధిలో ఆధార్‌లేని వారిని గుర్తించి ఈ శిబిరాల్లో ఆధార్ తీయించడం జరుగుతుందన్నారు. ఎంపీడీఓ వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

కావలి, జూలై 27: కావలి పట్టణ పాతూరు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 80 మంది ఎన్‌సీసీ విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

బిట్రగుంట రైల్వే అభివృద్ధే ధ్యేయం


ఎన్‌ఎఫ్ఐఆర్ చీఫ్ శ్రీనివాసులును సన్మానించిన రైల్వే విశ్రాంత ఉద్యోగులు

బిట్రగుంట, జూలై 27: బిట్రగుంట రైల్వే అభివృద్ధితో పాటు స్థానిక రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం అని ఎన్ఎఫ్ఐఆర్ చీఫ్ సెక్రటరీ ఉదయగిరి శ్రీనివాసులు అన్నారు. బిట్రగుంట రైల్వే కార్మికులు, రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఆగస్టు నెలలో ఎన్ఎఫ్ఐఆర్ (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేస్) అధ్యక్షుడు మర్రి రాఘవయ్య సమావేశం జరుగనున్న సందర్భంగా స్థల ఎంపికకై శనివారం బోగోలు మండలానికి ఆయన విచ్చేశారు. తిప్ప జాతీయ రహదారి వద్ద విశ్రాంత ఉద్యోగులు నూకసాని శ్రీనివాసులు యాదవ్, గణపతి విజయరాజు, ఓఎస్ గోవిందరాజులు ఆయన్ను కలుసుకుని స్వాగతం పలికారు. ప్రస్తుతం రైల్వేబిట్రగుంట దుస్థితిని, తరలిపోయిన కార్యాలయాలు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. రైల్వే తెలుగు మీడియం పాఠశాల ఆవరణతో పాటు రెండు కల్యాణ మండపాల ప్రదేశాలను పరిశీలించారు. మొదట ఇబ్రహీంపేటలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నై ఐసీఎఫ్ సిబ్బంది, రైల్వే విశ్రాంత ఉద్యోగులు బంకా రాజన్న, పరిమి సీతారామయ్య సీహెచ్.నరహరి తదితరులు ఉన్నారు.

ప్రజల ఆస్తుల పరిరక్షణకే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు

కావలి, జూలై 27: ప్రజల ఆస్తులను దోచుకోవటానికి గత వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని, దీంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రజల ఆస్థుల పరిరక్షణకు అసెంబ్లీలో బిల్లు పెట్టి ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దుచేశారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలో జరుగుతున్న అన్న క్యాంటీన్ భవన మరమ్మతు పనులను, 100 అడుగుల జాతీయ జెండా ఐకానిక్ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆస్థులను కాపాడటానికి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దుచేయటం జరిగిందని. ఇకపై అందరూ నిశ్చింతగా ఉండవచ్చన్నారు. వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా అన్న క్యాంటీన్‌లు మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. మరలా వాటిని ఆగస్టు 15న తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావలిలో అన్న క్యాంటీన్‌కు ఎదురుగా సొంత నిధులతో కావలికి ఐకానిక్‌గా 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కావలి ఖ్యాతి నలుదిశలా వ్యాప్తిచెందే విధంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిని కూడా ఆగష్టు 15న ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ డీఈ సాయిరాం, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ క్రిషోర్‌బాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్,టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

కందుకూరు, జూలై 27: నెల్లూరు నగరంలోని కేఎన్‌ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి గురుమహేంద్ర గోడకూలి మృతిచెందటానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా శ్రీహర్ష ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో నాడు-నేడు పనులను అత్యంత నాసిరకంగా చేయటం వల్లే గోడకూలి విద్యార్థి మృతిచెందినందున దీనిని ప్రభుత్వ హత్యగానే పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. నాసిరకం పనులు చేసిన నిర్వాహకులు, పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీఈఓలను బాధ్యులను చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. నాడు - నేడు పనులపై ప్రభుత్వం విచారణ జరిపించాలని, మృతిచెందిన విద్యార్థి గురుమహేంద్ర కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి:ఎంవీఐ


మాట్లాడుతున్న ఎంవీఐ ఎస్కేఎండీ రఫీ

కందుకూరు, జూలై 27: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు విధిగా పాటించటం ద్వారా ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎంవీఐ ఎస్కేఎండీ రఫీ కోరారు. పట్టణంలోని శ్రీవివేకా డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపరవాణా కమిషనర్ బి చందర్ ఆదేశాలతో శనివారం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో క్షతగాత్రులను ఎలా రక్షించాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంవీఐ ఎస్ మల్లిఖార్జునరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాలకొండలో నాయీబ్రాహ్మణుల కమిటీ ఏర్పాటు

వలేటివారిపాలెం, జూలై 27: మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఎన్నో ఏళ్ల నుండి స్వామికి సేవలు అందిస్తున్న నాయీబ్రాహ్మణులు శనివారం కమిటీని ఏర్పాటుచేసుకున్నారు. కమిటీలో గౌరవ అధ్యక్షులుగా చుండి అక్కయ్య, చింతలపూడి శ్రీనివాసులు, ప్రెసిడెంట్‌గా మాచవరపు వెంకటరత్నం, వైస్ ప్రెసిడెంట్‌గా చుండి హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా పాలేటిపాటి మునిస్వామి, కార్యదర్శిగా కొనిజేటి ఏడుకొండలు, ట్రెజరర్‌గా రావులకొల్లు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బోధనా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి


శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఈఓ సుబ్బారెడ్డి

కందుకూరు, జూలై 27: బోధనా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవటంతో పాటు నిరంతర పరిశీలన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని, బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించటానికే టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు ఎంఈఓ కె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సపోర్టింగ్ ఆంధ్ర స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ఎల్టీ) ప్రాజెక్టు నిర్వహణలో భాగంగా రాష్ట్ర విద్య, పరిశోధనా మండలి, సమగ్ర శిక్ష సంయుక్తంగా హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, సీఆర్‌ఎంటీలకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 9 రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకున్న వారందరికీ ఎంఈఓ సుబ్బారెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎం నరసింహమూర్తి, శ్రీనివాసులు, మాస్టర్ ట్రైనీలు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

ఉపాధి సొమ్ము రూ.76 లక్షల రికవరీ

కలువాయి, జూలై 27 : మండలంలో ఉపాధిహామీ పథకంకు సంబంధించిన రూ.76లక్షల నిధులు రికవరీకి రాసినట్లు తెలిసింది. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన రూ.11కోట్ల పనులపై 16వ విడత సోషల్ ఆడిట్ నిర్వహించారు. మండలంలోని 20 పంచాయతీలో రూ.2.89కోట్లు అవకతవకలు జరిగినట్లు సోషల్ ఆడిట్ సిబ్బంది గుర్తించి అధికారులకు తెలియజేశారు. దీనిపై విచారించిన అధికారులు సుమారు రూ.76లక్షలు బాధ్యుల నుంచి రికవరీకి రాసినట్లు సమాచారం. అయితే నిధులు రికవరీకి సంబంధించిన వివరాలు తమకు అధికారికంగా ఇవ్వలేదని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. కనీసం మండల పరిషత్తు అధికారులకు కూడా సమాచారం ఇవ్వకపోడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

కలువాయి, జూలై 27 : పంచాయతీలోని మజరా గ్రామం సీతారాంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మ తనిఖీ చేశారు. రాపూరు సీడీపీవో సునంద ఆదేశాల మేరకు కేంద్రాన్ని తనిఖీ చేసినట్లుగా ఆమె తెలిపారు.

ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకా వేయించాలి


కందుకూరు: రికార్డులు పరిశీలిస్తున్న డీఐఓ ఉమామహేశ్వరి

కందుకూరు, జూలై 27: ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఓఆర్ ఉమామహేశ్వరి వైద్యసిబ్బందిని ఆదేశించారు. స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి బిడ్డకు టీకా వేయాలన్నారు. అంతకుముందు క్లబ్‌రోడ్డులో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆమె సందర్శించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో యుపిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టరు బ్యూలాగ్రేస్, హెచ్‌ఈఓ అశోక్, పీహెచ్‌ఎన్ఐ పద్మావతి పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: గర్భిణులు, పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారిణి ఉమామహేశ్వరి తెలిపారు. మండలంలోని బడేవారిపాలెం ఆరోగ్య ఉప కేంద్రంను డాక్టర్ ఉమామహేశ్వరి శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శివరామయ్య, హెచ్‌ఈఓ ప్రసాద్‌రావు, సూపర్‌వైజర్లు బాలరాజు, పద్మావతి, ఏఎన్‌ఎమ్ లావణ్య, ఎంఎల్‌హెచ్‌పి అనూష, తదితరులు పాల్గొన్నారు.

పెంచలస్వామి ఆరాధన మహోత్సవం


పూజలు చేస్తున్న భక్తులు

ఆత్మకూరు, జూలై 27: మండలంలోని దేపూరు గ్రామ సమీపంలోని హనుమాన్ జంక్షన్ వద్ద శనివారం హనుమాన్‌భక్త శ్రీ పెంచలస్వామి 34వ ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెంచలస్వామికి, సాయిబాబా, అంజనేయస్వామి, వెంకయ్యస్వామి, రామలక్ష్మణులకు పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలలో నిర్వాహకులు భాస్కర్ నాయుడు, పెంచలనాయుడు, గ్రామ సర్పంచ్ రావిళ్ల వెంకటేశ్వర్లు, దొడ్ల సుమన్, కొల్లా ఆదిశేషయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కొల్లి ఆదిశేషయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

దాడిపై విచారణ

అనంతసాగరం, జూలై 27: మండలంలోని ముస్తాపురం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న లిటిల్ ఎంజెల్స్ పాఠశాలలో చదివే విద్యార్థిని తండ్రి బుజ్జిరెడ్డిపై కరస్పాండెంట్ మల్లికార్జున దాడి చేసిన ఘటనపై మండల విద్యాశాఖాధికారులు జానకీరాం, ప్రభాకర్‌రెడ్డి శనివారం విచారణ చేపట్టారు. ఉప్పలపాడు, కమ్మవారిపల్లి గ్రామాలకు వెళ్లి కరస్పాండెంట్ ప్రవర్తనపై ఆరా తీశారు. సమగ్ర నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి అందజేస్తామని వారు తెలిపారు.

పాఠశాల వద్ద ఏబీవీపీ ఆందోళన

విద్యార్థిని తండ్రిపై కరస్పాండెంట్ దాడి చేసిన ఘటనపై ఏబీవీపీ నాయకులు స్పందించారు. పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు అక్కడకు చేరుకొని ఆందోళన విరమించే ప్రయత్నం చేశారు. జిల్లా కన్వీనర్ రాహుల్ మాట్లాడుతూ విద్యార్థిని తండ్రి తన కుమార్తె గణితంలో వెనుకంజలో ఉందని చెప్పినందుకు అమానుషంగా దాడి చేయడంపై ఎంఈవోలను ప్రశ్నించారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఆత్మకూరు, జూలై 27 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తెరిగి మొక్కలు నాటి సంరక్షించుకోవాల్సి ఉందని ఉప విద్యాశాఖాధికారి కే. గోపాల్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం శిక్షా సప్తాహ్‌లో భాగంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో 70 మొక్కలు నాటించారు. ఆయన మాట్లాడుతూ విచక్షణా రహితంగా చెట్లు నరకడంతో ఆక్సిజన్ కొరత ఏర్పడి మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థి ఔదార్యం స్ఫూర్తిదాయకం

కందుకూరు, జూలై 27: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తిచేసి కళాశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని ఔదార్యం స్ఫూర్తిదాయకం అని కళాశాల ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బసిరెడ్డి పాలెంకు చెందిన కుడుముల అఖిల కళాశాలలో ఎంపీసీ విభాగంలో 966 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందని, శనివారం అఖిల తండ్రి రమేష్‌రెడ్డి 10వేల రూపాయలు తమకు అందజేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగించాలని కోరారని తెలిపారు. విద్యార్థులు కార్పోరేట్ కళాశాలల్లో చేరి వేలకువేలు వృథా చేసుకోకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ఆయన కోరారు.

ముప్వా కొండయ్యకు పరామర్శ


ముప్వా కొండయ్యను పరామర్శిస్తున్న సీపీఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య

కందుకూరు, జూలై 27: సీపీఎం సీనియర్ నాయకుడు, ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టరు ముప్వా కొండయ్యను సీపీఐ జాతీయ నాయకులు, ఆల్‌ఇండియా కిసాన్‌సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య శనివారం పరామర్శించారు. వృద్ధాప్య రీత్యా అనారోగ్యంతో కొంతకాలంగా ఇంటివద్దే విశ్రాంతి తీసుకుంటున్న ముప్వా కొండయ్యను వెంకయ్య పరామర్శించి యోగక్షేమాలు విచారించారు. ఆయన వెంట స్థానిక సీపీఐ నాయకులు పోకూరి మాలకొండయ్య, బూసి సురేష్‌బాబు, హరిబాబు తదితరులున్నారు.

మాదాల మృతి తీరని లోటు

వరికుంటపాడు, జూలై 27: నియోజకవర్గ టీడీపీ నాయకులు, నర్రవాడ ఎంపీటీసీ మాదాల రామచంద్ర మృతి టీడీపీకు ఎంతో తీరని లోటని యూడీఎఫ్ కన్వీనర్, సీనియర్ జర్నలిస్టు వీ రామచంద్రమూర్తి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడిగా, రైతుసేవా అధ్యక్షునిగా సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని పలువురు కొనియాడారు. ఆయన మృతిపై తమ శాఖ తరుపున ప్రగాఢ సంతాపం తెలిపారు.

నేటి నుంచి గంగమ్మ జాతర

సంగం, జూలై 27: స్థానిక తూర్పువీధిలో వెలసి ఉన్న అభయ గంగమ్మ ఆలయంలో ఆదివారం నుంచి జాతర మహోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం మైలు తుడుపుతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఆ తరువాత పుట్టబంగారం పూజ, పూలంగి సేవ, అన్నదానం, సోమవారం గ్రామోత్సవం, మంగళవారం కలిశాల ఉత్సవాలు, గ్రామ పొంగళ్లతో ఉత్సవాలు ముగుస్తాయి.

అధినేతల చిత్రపటాల బహూకరణ


సీఎం,డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలను అందజేస్తున్న నాయకులు

సీతారామపురం, జులై 27 : టీడీపీ మండల సీనియర్ నాయకులు ముత్తంశెట్టి చెన్నకేశవులు, కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు అప్పని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బండ్ల హరికృష్ణల ఆధ్వర్యంలో మండల పరిధిలోని బసినేనిపల్లి సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చిత్ర పటాలను బహూకరించారు. కార్యక్రమంలో పడమటి రొంపిదొడ్ల కమిటీ ఛైర్మన్ అప్పని బాల వెంకటసుబ్బయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడిపాటి విజయకుమార్, బద్వేలి రమణారెడ్డి, అంబవరపు రమణారెడ్డి, మిలిటరీ రమణరెడ్డి, ఏసీ నగర్ గోవిందు, నాగయ్య, ఖాజావలి, అప్పని అశోక్, పీఆర్ ఏఈ బాలినేని ప్రవీణ్ కుమార్, సచివాలయ సిబ్బంది కార్యదర్శి రాజేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు

కావలి రూరల్, జూలై 27: పారిశుధ్యం మెరుగుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎమ్పీడీవో శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కావలి మండలం రుద్రకోట పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య పనులను శనివారం ఎమ్పీడీవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మురుగు నీరు నిల్వలేకుండా వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత


నాగమణి

అల్లూరు, జూలై 27: తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గోగులపల్లికి చెందిన వెంకటేశ్వర్లు, వెంకమ్మలు రాయికోత పనిచేస్తూ హైదరాబాద్ సమీపంలో ఉంటున్నారు. ఈక్రమంలో 10సంవత్సరాలు వయస్సు కలిగిన నాగమణి తన తల్లిదండ్రుల వద్దనుండి వేరేప్రాంతంలోని బంధువుల వద్దకు వెళుతూ తప్పిపోయి సమీపంలోని శంషాబాద్‌లో సంచరిస్తుండగా ఎయిర్‌పోర్ట్ పోలీసులు బాలికను విచారించి అల్లూరు పోలీసులకు సమాచారమందించారు. దీంతో ఎస్ఐ తల్లిదండ్రులకు సమాచారమివ్వగా వారు తమ బంధువులను బాలిక వద్దకు పంపారు. శంషాబాద్ పోలీసులు బాలికను వారి బంధువులకు అప్పజెప్పారు. ఈమేరకు తమకు సమాచారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు.

నగర పంచాయతీ గుంటభూమి ఆక్రమణ

అల్లూరు, జూలై 27: అల్లూరు నగర పంచాయతీకి చెందిన చేపల గుంటను కొంతమంది స్థానికులు ఆక్రమించిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. గుంటను గతంలో పలువురు చదునుచేసి కొంతమేర ఆక్రమించారు. మరలా అదేవిధంగా మరికొందరు ఆ గుంత భూమిలో చెట్లు, పుట్టలు తొలగించి మట్టి తోలి చదును చేశారు. సమాచారం అందుకున్న నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మోటారు స్టార్టర్ విషయంలో గొడవ

ఏఎస్‌పేట, జూలై 27: పొలంలోని మోటర్ స్టార్టర్ విషయంలో గొడవపడి దాడి చేసుకున్న ఘటన ఏఎస్‌పేట మండలం అబ్బాసాహెబ్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడి వివరాల మేరకు గ్రామానికి చెందిన నందా లక్ష్మయ్య, అతని అన్న నందా రవికు ఒకేచోట పొలం ఉండడంతో వారిద్దరూ ఉమ్మడిగా బోరును వేసుకుని పొలానికి వాడుకుంటున్నారు. అన్న మృతి చెందడంతో వదిన అనురాధ పొలాన్ని గ్రామానికి చెందిన పొలిశెట్టి మాల్యాద్రికి కౌలుకి ఇచ్చింది. అతను కౌలుకు తీసుకున్న పొలంతో పాటు పక్కనే ఉన్న తన సొంత పొలానికి కూడా ఈ బోరు వాడుకుంటున్నాడు. దీంతో లక్ష్మయ్య కౌలు పొలానికి మాత్రమే బోరును వాడుకోవాలని మాల్యాద్రికి తెలిపాడు. కాని అతను వినకుండా తన సొంత పొలానికి నీటిని వాడుతుండడంతో లక్ష్మయ్య మోటర్‌కు ఉన్న స్టాటర్‌ను తీసేశాడు. దీంతో ఆగ్రహించిన మాల్యాద్రి, అతని కుటుంబ సభ్యులు లక్ష్మయ్యతో గొడవకు దిగారు. అంతేకాకుండా కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారు. దీంతో లక్ష్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

టీడీఎస్ అలస్యానికి బాధ్యులెవరు..?

ఉదయగిరి రూరల్, జూలై 27: ఉపాధ్యాయుల ఇన్‌కంట్యాక్స్ చెల్లింపులకు సంబంధించిన టీడీఎస్ ఇంతవరకు పూర్తి చేయకపోవడంపై బాధ్యులెవరంటూ ఉదయగిరి, సీతారామపురం యూటీఎఫ్ మండల శాఖ శనివారం ఓ ప్రకటనలో పేర్కొంది. డీడీవోలు టీడీఎస్ పూర్తి చేసిన తర్వాతే ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా ఈ-ఫైలింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. మే నాటికే పూర్తి కావాల్సిన టీడీఎస్ జూలై ముగుస్తున్నా కాకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారన్నారు. జూలై 31వ తేదీ నాటికి ఈ-ఫైలింగ్ చేయకపోతే ప్రతి ఉపాధ్యాయుడు రూ.5 వేలు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. యూటీఎఫ్ తరఫున రెండు నెలల నుంచి సదరు విషయంపై అడుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉపాధ్యాయులు చెల్లించాల్సిన అపరాధ రుసుంకు డీడీవో బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉదయగిరి రూరల్, జూలై 27: స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను గెస్ట్‌ఫ్యాకల్టీగా పని చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో జువాలజీ, కంప్యూటర్ సైన్స్, కామర్స్ సబ్జెక్టుల ఫ్యాకల్టీలు ఖాళీగా ఉన్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పోస్టుగ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు ఉండి నీట్, ఏపీఎస్‌ఈటీ, పీహెచ్‌డీ అర్హత ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 31న కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9490897509 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

ఫ్లెక్సీలను తొలగించండి.. మహాప్రభో..!

వింజమూరు, జూలై 27 : పట్టణంలో వెలిసిన ఫ్లెక్సీలను తీసివేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఫ్లెక్సీలతో పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా గాలి వీచినప్పుడు అవి ఊగుతుండడంతో ఎక్కడ ప్రజల మీద పడతాయోనని భయాందోళనకు గురికావాల్సి వస్తుందన్నారు. మెయిన్ సెంటర్, స్కూళ్ల వద్ద ఏర్పాటు చేసి ఉన్న ఫ్లెక్సీలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. పంచాయతీ వారు ఫ్లెక్సీలను తొలగించాలని పలువురు కోరుతున్నారు .

30న మండల సర్వసభ్య సమావేశం

వరికుంటపాడు, జూలై 27: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 30న మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటకృష్ణకుమారి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశంలో పారిశుధ్యం, మరుగుదొడ్లు, వైద్యం, ఉపాధిహామి పథకం పనులు, తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు.